REGISTERED No. 1118.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. 313420 Telephone No. 2544.

సంపుటము ౨౧ Vol. 21

చెన్నపట్టణము 1935-వ సం॥ మార్చినెల 29-వ తేది శుక్రవారము
(భావనామసంవత్సరము ఫాల్గునమాస బహుళ దసమి)
MADRAS FRIDAY 29th MARCH 1935

సంచిక ౩౦౬ No. 306

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాసుగూరివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆఱుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆఱుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే

వారపత్రిక
సంవత్సరపు చందా 4 0 0
వారపత్రిక సంవత్సరమునకన్నను చందాకు సంబంధించి

సంవత్సరాదిసంచికలు
దినపత్రిక చందాదారులకు 1 0 0
వారపత్రిక 1 0 0
చందాదారులు కానివారికి 2 0 0
సంచికల సంపుటము తపాల ఖర్చులు ప్రతి 1-కి 0 6 0

భారతి
సచిత్రమాసపత్రిక
సంవత్సరపు చందా 6 0 0
అర్ధసంవత్సరపు చందా 3 0 0
విడిపత్రిక 0 8 0

మోహినీతైలము
5 తు॥ నూనె గల సీసా 1-కి 0-12-0
స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.
ఇది మనఃపరిశ్రమము చేయువిద్యార్థులు స్లీడర్లు ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహలావణ్యములకు ప్రాపకులను మనోహరముగ పెంచి కాపాడును. ఈ తైలమునందు గల రమణీయమగు సువాసన చెప్పనలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగువారలకు కూడ పరిమళము వ్యాపించును. తలలో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయించి పేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసియున్నాము. వేయేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.
అమృతాంజనం డిపో
బొంబాయి—మదరాసు

ఇదివఱలో
విలియం అండ్ కంపెనివారి
"రాజారాణి" గుర్తు గల తామరమందును, కొలది నెలలనుండి ఈ దిగువరీతిని మార్చబడి
"త్రివర్ణము గల "సూర్యోదయము" అమృతాంజనం డిపో"
అని యుండగలవు. కావున నెల్లరును ఈవిషయము ముఖ్యముగా గమనింప గోరెదము.
గుర్తులు మార్చుదలచే మందునందు లోపము లుండవని హెచ్చరిక చేయుచున్నాము.
అమృతాంజనం డిపో
బొంబాయి — మదరాసు.

తేలుమందు
చెల్ల సీసా 1-కి రు 0-8-0
తేలుకాటువలన అపాయము లేకుండగాని విశేషబాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశింపదు. బాధ నరములవెంట పెద్దనరముదగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును చుండుపొరుగునటులుం చేసిన, బాధ తగ్గును; ఈ ద్రావకము నాకేకులం పరిశీలించిరి. ఇది విషపు ఘాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయ మనును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియిండ్లు నుండదగినది.
అమృతాంజనము డిపో,
మదరాసు, బొంబాయి

ఔషధములు

ఆర్షరసాయనశాల,
ముక్త్యాల (కృష్ణా.)
ఆయుర్వేదౌషధములకు నిలయము. (2-2)
ఏ మందుకావలసినను మాకు వ్రాయుడు.

రోజాపుష్పలేహ్యము
మిలబద్ధమును హరించి జాలవిరేచనమును కలించుటలో అమోఘ మయినది. రుచికరమైనది, డబ్బీ 1 కి రు. 0—10—0. పోస్టేజ్ వేఱు.
పి.సి.ఏ. అండు కో., ఆయుర్వేదపుమూజం.
(3-2) పెరిదేవి—నెల్లూరుజిల్లా. 4

మంచి అవకాశము
డాక్టరు, ఆచంట లక్ష్మీపతి బి.ఎ. ఎం.బి. అండ్ సి.ఎం., భిషగ్రత్నగారు ప్రతిబుధవారము వాడును బెజవాడ రాజమహేంద్రవరములకు వచ్చి రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.
బెజవాడ గవర్నరు పేట ఉ. 7-10 ఘంటలు
రాజమహేంద్రవరము మెయిను రోడ్డు, సా. 4. మొదలు 7 ఘంటలవరకు.
వివరములకు ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసి. లిమిటెడ్, 43, హేవిస్ రోడ్డు, మౌంటు రోడ్డు, మద్రాసు, అని వ్రాయవలెను.
టెలిగ్రాము అడ్రసు:— ఆయుర్వేద, మద్రాసు.

నవరంబంగారు నగలకు
శ్రీ లక్ష్మీ జ్యూయెలరీ కంపెనీ,
ఎన్నేటి లక్ష్మీనారాయణ చౌదరి
(7-2) ప్రొప్రైటరు, బెజవాడ 3

కేరళ తైలము
KPS
కేరళ పామాకేలిసిదము

గుప్తమంత్రము
రు 100/-ల బహుమతి (96-35)
లక్షలకొలది ధనము ఖర్చుపెట్టినను నెరవేరని పనులు యీ మంత్రము యేడుపర్యాయములు జపించినచో తప్పక జరుగును. దానికై ప్రత్యేకముగా కష్టపడ నవసరములేదు. ఇది వశీకరణ మంత్రము. జీవితములో ఎక్కువ సౌఖ్యము, ఐశ్వర్యము కలుగుటకును, వ్యాజ్యములలో గెలుపొందుటకును, వ్యాపారములో లాభముకల్గుటకును యీ మంత్రము తోడ్పడును. గుణములేదని రుజువుచేయువారికి రు 100/-లు బహుమతి యివ్వబడును. ఖరీదు పోస్టేజితో రు 2-7-0 లు.
SIDDHA MANTRA ASHRAM,
P. O. Katrisarai, Gaya.)





మీ పసిబిడ్డల కాపాడుటకు
జండు బాలశూలార్క
ఉపయోగించుడు.
ఇది కడుపుశూల, వాంతులు, ఆమ్లపిత్తము కడుపుబ్బరము మొదలైన వ్యాధులకు అమూల్యమైన ఔషధము.
మదరాసురాజధాని ఏజెంట్లు:— దామోదర్ అండు కో,
78 చైనాబజారురోడ్, మదరాసు.
(63-35)
జండువారి ఔషధములు యెల్లచోట్లను వారి ఏజంట్లవద్ద దొరుకును.

'జనరల్ అస్యూరెన్సు' అజ్మీరు.
31-12-33 తో అంతమయ్యే మూడేండ్ల అంచనా లెక్కల ఫలితములను తెలియజేయుచున్నవి.
అధికముగానున్న మొత్తము రు 6,75,000.
ఇండియాలో పురాతనమైన గొప్ప కంపెనీవారిచే ప్రకటింపబడిన బోనసుతో సహనమైనది.
యావజ్జీవితము నకు పాలిసీలు 1 కి 25%. యెండోమెంటుకు పాలిసీలు 1 కి 20%.

అమలులోనున్న భీమాలు	రు 2,50,00,000	పెట్టుబడి మొత్తము	రు 70,00,000
సాలీనా ఆదాయము	రు 16,00,000	చెల్లించిన క్లెయిములు	రు 31,00,000

దినదినాభివృద్ధి గాంచుచున్న యీ నమ్మకమైన కంపెనీలో యిన్సూరుచేయుడు.
పి. డి. భార్గవ, యఫ్. యస్. యస్. (లండన్) జనరల్ మేనేజరు. అజ్మీరు.
లేక డాక్టర్ ఆర్. పి. చీఫ్ సూపరింటెండెంటు, జి. పి. ఓ. యెదురుగా, 20, సెకండ్ లైన్‌వీధి, మద్రాసు. లేక యం. మాధవరావుగారు, బి. ఏ, సూపరింటెండెంటు, కాళీఅమ్మకోవెలవీధి, బ్రూస్‌పేట, బళ్లారి. లేక యస్. వెంకటరామన్, బి. ఏ. ఎల్. టి. చీఫ్ ఏజంటు, 33 నార్తు చిత్రావీధి, మధుర.
(167-35)

ఆయుర్వేద గ్రంథములు (తగ్గింపు ధరలు)—సుశ్రుతకల్పస్థానము (ఆగదతంత్రము) 0-14-0, శారీరశాస్త్రప్రవేశము 0-8-0, సర్వార్థసంగ్రహము 1-0-0, అష్టాంగహృదయనిదానస్థానము 1-0-0, రసేంద్రసార సంగ్రహము 0-8-0. ఆయుర్వేదవిద్యార్థులకు పఠనీయములు. వివరములకు వ్రాయుడు:—
ఈశ్వరఫార్మసీ, పాలకొల్లు. 8 (22-2)

డాక్టర్ ప్రవాదస్వస్థపుమాత్రలు
బెజవాడ
వాడ 5—2
పసిపిల్లలకు సమస్తవ్యాధులకును నిజముగ అమృతములో సమానమైనట్టియు ఇదివరలో అనేకల పసిపిల్లలకు వాడబడి అమోఘములయిన గుణములను యిచ్చినట్టియు, "బాలసుధ," "రిజిస్టర్డు" అందరును వాడుట మంచిది. ఘమారు ఒకనెలకు సరిపోవు 50 మాత్రల సీసా 1 కి రు. 1-0-0 (2)

జి. కన్నయ్య కంపెని,
ఇనుపపెట్టెల వ్యాపారం,
నం. 137, బ్రాడ్వే, మణ్ణడికి సమీపం, మద్రాసు.
మా పెట్టెలన్నియు మేలైన ఇనుప లేకవచేయబడి నిప్పుకు భయము లేక యుండుటకు ఫయర్ ప్రూఫ్ పెట్టెలున్ను, వివాహకాలములకు ఉపయోగమగు ఇనుపబీరో, లోనిఅర లేకుమాను పలకలు ఇనిడ్చి కావలసినవారి ఇష్టప్రకారం తయారుచేసి సరఫరమైన ధరకు ఇవ్వబడును. మేము గవర్నెంటు బ్యాంకీలకున్ను, కోఆపరేటివ్ డిపార్టుమెంటు ఆఫీసులకున్ను, రైల్వే డిపార్టుమెంట్ ఆఫీసులకున్ను, నాటుకోట నగరపు ధనవంతులకున్ను, ఇతర ధనవంతులకున్ను ఇంక అనేక ఆఫీసులకున్ను సప్లయిచేయుచున్నారము. (169-35)

అమ్మకమునకు సిద్ధముగానున్నవి.
ఆంధ్రపత్రికా పంచాంగం
క్యాలెండరు
(1935-యువ సం॥రం)
ఈ పంచాంగ క్యాలెండరు ప్రతివారికి ముఖ్యముగ కావలసిన తిథి, వార, నక్షత్రత్యాజములు తెలుపుటయేగాక సూర్యోదయ సూర్యాస్తమయకాలములు, రాహుగుళికకాలములు వగయిరాలన్నియు విపులముగా తెలుపగలిగియున్నది. దీనివలన పంచాంగము వేరుగను క్యాలెండరు వేరుగ చూడవలసిన యగత్యములేక రెండును ఒకదానియందే గలవు.
వెల 1 కి 0—2—0
,, 12 కి 1—4—0 (రైల్వేపార్సిల్ ద్వారా)
,, 100 కి 10—0—0 (గూడ్సుద్వారా)
మరా:—మా పత్రిక ఏజంట్ల అందరివద్దను దొరకును.
ఆంధ్రపత్రిక కార్యాలయము,
మద్రాసు.

కావలెను
B. C. I. BANK Ltd.
VIZAGAPATAM.
APPLICATIONS ARE INVITED for District Managers in the districts of GANJAM, KRISTNA, GUNTUR, NELLORE and the CEDED DISTRICTS etc. and HYDERABAD (Deccan) and 2 Cashiers on Rs. 110/- and 80/- p.m. respectively with increments, ESTABLISHMENT charges and PENSION BENEFITS. Applications should reach the undersigned with As. 2/- stamps and credentials before 7-4-35.
THE INSPECTOR OF BRANCHES,
(On Camp) Fort, SALEM.

జ్యోతిషము
లకోటా ప్రశ్నలు:- సిద్ధ కవరు లోని 5 ప్రశ్నలకు ఫలితములు తెలియజేయుటకు రు. 1-8 రి. పంపిన ఫలితం పంపబడును. (12-2)
నేమాని సోమేశ్వరశర్మ,
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, బాకబాడ.

నయింటిపిక్
బంగారు ఆభరణములు.
హైకోర్టు జడ్జీలు, ప్రభుత్వ మంత్రులు, కాంగ్రెసు ప్రసిడెంట్లు, కౌన్సిలుసభ్యులు మొదలగు పెద్దవారిచే ప్రశంసింపబడి, ఈ కంపెనీ గవర్నమెంటులో రిజిస్టరు చేయబడినది.
పూర్తి కేటలాగు ఉచితము.
S.O.B.C.
13.
(187-35)
ది సైంటిఫిక్
గోల్డుబాంగిల్సు కంపెనీ,
లిమిటెడ్.
బ్రాంచి:—104 చైనాబజారురోడ్డు.
హెడ్ఆఫీసు 43, బైరాగిమఠం వీధి.
మద్రాసు.
యీ క్రిందివారివద్ద దొరకును.
పాండురంగమెటలు జూయలరీమార్టు
శివాలయంవీధి, బెజవాడ
శ్రీ శివరాం అండుకో, గుడివాడ.

ఆంధ్రదేశవార్తలు

ఆదవాని

పండితుల జీతములు

(స్వకీయ విలేఖరి)

ఆదవాని మార్చి 26:—

28-3-35 శనివారము నాడు ఆదవాని మ్యూనిసిపల్ భవనమునందు, శ్రీయుత పొణ్డాస్వామి బి. హెచ్. మోజస్ యం.ఎ.బి.ఇ.డి విడి. గారి అధ్యక్షతక్రింద నొక పండితుల సభ సమావేశమాయెను. అందు పండితుల జీతనిమిత్తము మార్చి గవర్నమెంటు ఆర్డరు నెం. 4519 యల్. అండ్. యం. తేది 20-10-34 గల జి. వోను, మార్చవలెనని ఏకగ్రీవముగా తీర్మానింపబడినది.

హరికథా కాలక్షేపము

రాజంపేట నివాసురాలైన శ్రీమతి వజ్రాక్షి బాయి అను వేశ్యాంగన, 25 వతేది సోమవారం సాయంకాలము కోర్టువారినుండియు వత్సలాపరిణయమును హరికథారూపమున నాంధ్రభాషను అనువదించి శ్రోతల జానందాబ్ధి నోలలాడించెను.

కాకినాడ పురపాలక సంఘము

ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరునియోజనము

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, మార్చి 17:—

నిన్న సాయంకాలము కాకినాడ పురపాలక సభయందుసమావేశమై 54 విషయములఆలోచింపబడి పరిష్కరింపబడెను.

గత సభలో మ్యూనిసిపల్ కమిషనరు కాన్సిలువారికి తెలియకుండ మద్రాసు ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరునకు ఎలెక్ట్రికల్ ఇంజినీరు పోస్టునకు వచ్చిన దరఖాస్తులను పంపించివేయుటయు, కాన్సిలువారు సదరు దరఖాస్తులను తిరుగ తెప్పించివేయుమని తీర్మానించుటయు చదువరులకు తెలిసియేయున్నది. ఇప్పుడు సదరు దరఖాస్తులు కమిషనరు తెప్పించి కాన్సిలువారియెదుట పెట్టగా మద్రాసు గవర్నమెంటువారి సమ్మతినిమిత్తము 43 దరఖాస్తులలో 8 దరఖాస్తులను ఎత్తి ఒకపానెలుగా నిర్ణయించి పంప తీర్మానించిరి. ఆపానెలులో ఈదిగువవారు కలరు:—

(1) కె. ఎస్. రావుగారు హిందుపురము (2) కె. వి. సుబ్బరావుగారు, మద్రాసు. (3) కె. వి. శ్రీకంఠశాస్త్రిగారు (4) బి. రామమూర్తిగారు, విశాఖపట్టణము. (5) డి. ఎస్. ప్రకాశరావుగారు, బందరు. (6) పీం. వి. కె. దురానీగారు. నెల్లూరు, (7) ఎ. జె. రాజుగారు కాకినాడ. (8) సి. లక్ష్మీపతిగారు, మద్రాసు.

సదరు ఉద్యోగికి రూ 200లు-10 రూ 300 జీతమును మోటారుసైకిలు అల్లవెన్సు రూ 20 లు యిచ్చుటకు యింతకు పూర్వమే తీర్మానింపబడెను.

నూర్యనారాయణపురానికి రిపురమునకు నీటి సరఫాయిలు వేయుటకు రూ 3261 లు చిల్లరకు ఆంధ్రఇంజినీరింగు కంపెనీవారి టెండరు అంగీకరింపబడెను.

స్థానిక సంస్థల సిబ్బందిల ప్రమోషనులు ఆప్రీష్లు వానిని గురించి రీజనల్ ఇన్‌స్పెక్టర్లు యిచ్చుచున్న జనవరి 25 వ తేదీగలఆర్డరు, స్పెషల్ ప్రమోషను పేరున సీనియర్ల హక్కులు పరిహారము లేకుండ సరిగా చూడబడక పోవచ్చునని సదరు గవర్నమెంటు ఆర్డరును కాన్సిలువారు నిరసించిరి.

సార్వభౌముల రజతోత్సవమును గురించి కాకినాడలో పురపాలక సంఘోపాధ్యక్షులు పౌరమహాసభ గావించి రజతోత్సవమును తగురీతిని జరపించుటకు ఒక కమిటీని ఏర్పాటుచేయవలెనని తీర్మానింపబడెను. సదరు ఉత్సవములకు రూ 200 లు కౌన్సిలువారు మంజూరు చేసిరి.

మ్యూనిసిపల్ కౌన్సిల్కింద నున్న వైద్య సిబ్బందిల జీతములు, బత్తాలు, గ్రేడ్లు, పెన్షిగ్నేషనులు మొదలగు వానిని గురించి 11-2-35 తేదీ నె 315 రు జి. ఓ. ప్రకారము ప్రస్తుత ఆర్థికస్థితిని బట్టి ఆజీతముల ప్రకారము యివ్వలేమని కౌన్సిలువారు తీర్మానించిరి.

మ్యూనిసిపల్ కౌన్సిలు సభ్యుడు ఎల్. ఇ. విల్లక్ గారు తమ జిల్లకును (కడప్పాకు వెళ్ళిపోవుచున్నందున కౌన్సిలునుండి రిటైరు అగుటకు నోటీసు యిచ్చిరి.

వెంట్రప్రగడ పంచాయతీ ప్రెసిడెంటు ఎన్నిక

వెంట్రప్రగడ, మార్చి 27:—

పంచాయతీ బోర్డు అధ్యక్షులు నూతన సమావేశము మార్చి 27వ తేది 11 గంటలకు డ్రిస్టెడింగు ఆఫీసరుగారగు రాష్ట్రగ్రంథపాలకుల అధ్యక్షతక్రింద జరిగినది. సదరు సమావేశములో పంచాయతీ బోర్డుకు ప్రసిడెంటుగా శ్రీయుత కూచిపూడి వీరరాఘవయ్య గారిని, ఏకగ్రీవముగా యెన్నుకొనబడ మైనది. సదరు తేదీనకు 12 గంటలకు అయినసమావేశములో శ్రీయుత పాలదుగు వీరభద్రయ్యగారు వైసుప్రసిడెంటుగా ఏకగ్రీవముగా యెన్నుకొనబడిరి. (జ. వి.)

తెనాలి

(స్వకీయవిలేఖరి)

పురపాలక సంఘసభ

షేర్వానీగారి మరణమునకు విచారము

తెనాలి మార్చి 26:—

నిన్న 4-30 గంటలకు జనాబ్ అబ్దుల్ వహాబ్ సాహెబు (జైనైర్మన్) గారి అధ్యక్షతన తెనాలి మునిసిపల్ కౌన్సిలు సమావేశము జరిగినది.

సభ్యులహోదాలపట్టికపై పంతకములు చేసిన నిమ్మట, మహమ్మద్ ఖాన్ సాహెబుగారు, "సభ్యుత కాంగ్రెసు నాయకుడును, నిరంతర దేశాభిమానియగు, బారిస్టరుడునగు కీ॥ శే॥ టి॥ ఎ॥ కె॥ షేర్వానిగారి నిర్యాణముపట్ల యీ సభనారు తమవిచారమును వెలిపుచ్చుచు వారి కుటుంబమునకు ప్రగాఢసానుభూతి తెలియజేయుచు, నేటిసమావేశమును ముగించుచున్నారు-అని ప్రవేశపెట్టిన తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

అంగలకుదురు కేసులో మరియొక అరెస్టు

అంగలకుదురు కొట్లాట కేసులో యివరలో 9 మందిని అరెస్టుచేసినబడుటకిరి, మరల మొన్నటి దినము, కనగాల చిట్టెయ్యగారి రనేవారినికూడా అరెస్టుచేసినారు. యీ సందర్భములో మరిముగ్గురను కూడా అరెస్టు చేసెదరని తెలియుచున్నది.

సాంఘిక బహిష్కరణము

కాంగ్రెసువాదులను, హరిజన సేవాతత్పరులనను శ్రీ శొల్లాదంపతులకు, మొన్న జరిగిన వారి ప్రథమకూతురి వివాహ సందర్భమున పాల్గొనక చాదాపు స్వసంఘీయు లెల్లరును బహిష్కరించియుండిరి. 10 మంది యువకులుమాత్రము ధైర్యముతో పాల్గొనిరి. కాని, మిత్రులును, కాంగ్రెసువాదులును విశేషముగా పాల్గొని యుండుటచే వివాహము అత్యంతవైభవముగానే జరిగినది.

గాంధీచౌకుదొంగతనము — అరెస్టులు

గాంధీచౌకులో, యీ॥ వీరబ్రహ్మచారిగారి కొట్లో జరిగిన దొంగతనము, కొద్దిగా బయటపడినది. ఆసందర్భమున అయిదుగురను అరెస్టు చేసిరి. ముద్దాయిలలో ముగ్గురను జామీనుపై విడుదల చేసినారు.

వింజమూరు ఫిర్కా రైతు మహాసభ

అధ్యక్షులగు బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రబోధము

రైతుసంఘముల విరివిగ స్థాపింపవలెను

వింజమూరు ఫిర్కా రైతు మహాసభ ఈనెల 24-వ తేదీ సాయంత్రం 3 గంటలకు వింజమూరులో జరిగినది.

సిద్ధాంతి వెంకట సుబ్బయ్యగారు సభను ప్రారంభించుచు భారతదేశమునకు రైతు పునాదివంటివాడనియు రైతుసైనికే అందరు ఆధారపడియున్నారనియు రైతులు చేలపరిశ్రమల నభివృద్ధి పర్చినచే గాని దేశము బాగుపడదనియు ప్రస్తుత విదేశజలపోటీలవల పడిపోయిన పరిశ్రమలను మనము సరియైన మార్గములోనికి దెచ్చుట అత్యవసరమనియు, ధరలు పడిపోయి కష్టము లనుభవించు ఈ దినములలో గవర్నమెంటువారు రిసెటిల్‌మెంటు చేయు జాచుట అన్యాయమనియు నుడివిరి. అంతట అధ్యక్షులు బెజవాడ గోపాలరెడ్డిగారికి వింజమూరు ఫిర్కా రైతు సంఘము పక్షమున స్వాగతపత్ర మర్పింపబడెను. అంతట అధ్యక్షులు లేచి తమ ఉపన్యాసమును ప్రారంభించుచు రస్యాయందు రైతు లేవిధముగా తమ పరిపాలనమ సాగించుచున్నదియా, మనము గూడ రైతు సంఘముల నెలకొల్పి తీవ్రప్రయత్నముల సాగించినచో రాగల రాజ్యాంగ విధానమంతయు రైతులపైనే యాధారపడి యుండునని యియు బ్రిటిషువారు మన కర్పింపదలంచుచున్న శ్వేతపత్రము ఎవరికిన్నీ తృప్తికరము గాదనియు ఆ రాజ్యాంగ విధానమువల్ల రైతులకు నష్టమే గాని లాభ మిసుమంతేనియు లేదనియు, రైతులకు మేలొనర్చు ప్రతినిధులనే మనము శాసనసభలకు పంపవలయుననియు నుడివిరి.

అంతటకొన్ని తీర్మానములు చర్చింపబడినవి. తీర్మానములపై బొమ్మశేషు రెడ్డి, అన్నాబత్తుల శ్రీరామమూర్తిగారులు ఉపన్యసించిరి. ఆటుపిమ్మట ఫిర్కా రైతు ఉపసంఘపు లెన్నికలు జరిగి. తొందరు ప్రతినిధులు ఎన్నుకొనబడిరి. సభ జయప్రదముగా వందనములతో ముగిసినది. (జ. వి.)

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘము

తూ. కృ. జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులిటుల వ్రాయుచున్నారు:—

కాంగ్రెసు పనులను నెరవేర్చుటకుగాను ఈ దినవారము ప్రచారపనులగ నియమింపబడిరి. కాంగ్రెసు అభిమానులెల్లరు వారికి తగిన సహాయము మొర్చి జూన్ 1వ తేదీలోగా మన జిల్లాలో కనీసము ఆరువేలైనను కాంగ్రెసు సభ్యులుగ చేరునట్లు చూడ ప్రార్థితులు.

వంకా సుందరాచార్యులుగారు (బందరు తాలూకా) వరప్పనేని రంగారావుగారు (నడిగూడెం తాలూకా) పిలగుల నరసయ్యగారు (కైకలూరు తాలూకా) కాశీనాథుని వీరకుర్లు అయ్యవార్లుగారు (దివి తాలూకా).

గుడివాడ

(స్వకీయవిలేఖరి)

ఆత్మహత్య

గుడివాడ, మార్చి 27:—

తుమ్మలపల్లి గ్రామోద్యోగులుగారగు శ్రీయుత తుమ్మలపల్లి రంగయ్య పంతులుగారి భార్య సుమారు ముప్పదేండ్ల ప్రాయముగల యామె మొన్నటిదినమురాత్రి ఆ గ్రామములోని చెఱువులో బడి ఆత్మహత్య గావించుకొనెనను విషాదవార్త నిన్నటిదినము యిచ్చట దెలిసెను. నిన్నటిదినము యదుయము చెరువువద్ద నొక చెప్పులో ఆమెచే వ్రాయబడినది యొక పుత్తర ముండెనియు, అందు తాను ఆత్మహత్య గావించుకొనుచున్నానియు, ఇందులకు తన జీవితముపై విరక్తిగలుగుటయే కారణ మనియు, ఇకిరు లెవ్వరును బాధ్యులు లేరనియు, శవ పరీక్ష గావింపక కరిగించుట దహనము కు నవజ్ఞ నీయవలెనని అధికారులను కోరుచు వ్రాయబడియుండెననియు తెలియుచున్నది. అందుపై చెరువులో వెతకగా యామె శిరోజము గాన్పించెను. పంచాయతీదార్లు ఆత్మహత్య యని నిర్ణయము గావించిరి. శవము భర్త స్వాధీనము చేయబడెను.

సామ్యవాదవాఙ్మయము తిరిగి యిచ్చివేయబడుట

గత సెప్టెంబరు 12 వ తేదీన గుడివాడ పోలీసువారు వెంట్రప్రగడ గ్రామములోని శ్రీయుత కొసరాజు శేషయ్యయిల్లును సోదాచేసి అఖిల భారత సామ్యవాదమహాసభా ధ్యక్షోపన్యాసము యొక్క ప్రతిని, సింహగడవిజయం, నవయుగ, ఇప్పటి కలియుగధర్మము. దేశచిత్ర, మొదలగు వానిని స్వాధీనము చేసుకొని దీసుకొనిపోయియుండిరి. వాని నన్నిటిని పోలీసువారు తిరిగి శేషయ్యగారికి అందజేసిరి.

శుద్ధి సంస్కారము

లోగడ శాసనసభ్యులను, ప్రస్తుతము గుంటూరులోని ఆంధ్రశుద్ధి సంఘప్రచారకులను నను శ్రీయుత సుంద్రు వెంకయ్యగారు కైకలూరు తాలూకా కొచ్చెర్లగ్రామములో ఆర్యసమాజ పద్ధతుల ననుసరించి కొచ్చెర్ల అయ్యవారి రుద్రవరం గ్రామములకు చెందిన 8 కుటుంబముల వారను కనెడియన్ బాప్టిస్టమతమునకు చెందిన 27 గురు స్త్రీపురుష క్రైస్తవులకు శుద్ధి సంస్కారము గావించి మరల హిందూ మతములోనికి దీసుకొనిరి. ఇప్పటికి ఆంధ్రశుద్ధిసంఘము యాజమాన్యమున ఏడువందల యిరువదిమంది క్రైస్తవులు హిందూమతమును స్వీకరించిరి.

అగ్నిప్రమాదము

బళ్ళపాడు అగ్రహారము గ్రామమునసలుకారగు శ్రీయుత చిట్టాప్రగడ మృత్యుంజయ పార్థసారథి పంతులుగారి గృహము పరశురాము ప్రీతియయ్యెను. దీనినిగూర్చి అధికారులకు రిపోర్టు జేయబడెను.

పోలీసుయుద్యోగి గౌరవింపబడుట

ఈపట్టణములో పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరుగా నుండి బెజవాడకు బదలీచేయబడిన శ్రీయుత సి. దుర్గారావు నాయుడుగారి గౌరవార్థము గుడివాడపంచాయతీబోర్డు అధ్యక్షులగు శ్రీయుత పర్వతనేని రామకృష్ణయ్య చౌదరిగారు నేటిసాయంకాలము స్థానిక త్రినివాసి నీహాలునందు, అల్పాహారవిందునుసేర్పాటుచేసియుండిరి. నాటికార్యక్రమమునకు డిస్ట్రిక్టు మునసబు శ్రీయుత వై. సుబ్బారావు బి. ఏ. బి. యల్. గారు అధ్యక్షత వహించిరి. సభకు పెక్కుమంది అధికారులను, అనధికారులను విచ్చేసియుండిరి. అధ్యక్షులు దుర్గారావునాయుడుగారిని ప్రశంసించుచు మాటలాడిన వెనుక సీనియరు డిప్యూటీ యిన్స్పెక్టరు ఆఫ్‌స్కూల్సు శ్రీయుత పత్యనారాయణ బి. ఏ. యల్. టి. గారు నాయుడుగారి గుణగణములను గొనియాడుచు, వారు దక్షు న్యాయశీలు నంపదచేసెటుల అధికారులయొక్కయు ప్రజలయొక్కయు మన్ననలకు పాత్రులయినదియు వివరించుచు సభ్యసంపించిరి. అల్పాహారము లైనదిన పిమ్మట లోని కొన్ని సినిమారంగములు జూపబడెను. అంత సభ సమాప్తి జెందెను.

కన్పించుటలేదు

శేరికల్వపూడి శివారు పోలిమెట్ల గ్రామవాస్థవ్యులగు అట్లూరి నారాయణుగారి కుమారుడు వీరయ్య అను 60 సం॥ వాడు, చామనచాయ చుండుతలగలిగి 5 అ॥ 3 అం॥ పొడవుగలిగినవారు కొలదినెలలుగ గన్పించుటలేదు. బంధువులు మిగుల నాతురతతో నున్నారు. వీరి రెండుకాలి వ్రేళ్లును, కుడిచేతి చిటికినవ్రేలును వెనుకకు వంగియుండును. మతిచాంచల్యము గలిగియున్నారు. వీరు యిల్లువెడలిన సమయమున కాషాయరంగు బట్టలను ఒకతుండును వెడల్పు అంచుగల కోరా దుప్పటిని ధరించియుండిరి. పుణ్యాత్ములెవరైన వీనిని గనినచో పర్వతినేని రామచంద్రయ్యగారు పోలిమెట్ల పరపతిసంఘాధ్యక్షులు పోలిమెట్ల, ఆంగలూరుపోస్టు, కృష్ణాజిల్లా అను చిరునామాకు తెలుపనేడికోలు.

శవముదొరకుట

ఈపట్టణమునకు పరిసరమున నున్న యొలుకపాడు గ్రామములో సుమారు 80 ఏండ్లువయస్సుగల మనిషియొక్క శవము రెండు గడ్డిబొద్దులమధ్య దొరకినది. చెమకుపు వేడుటచేత బయటపడినది. చాలదినము లనుటచే గుర్తుపట్టనానంతగా చెడిపోయినది. సుబ్బన్నపేట్ల వి. కృష్ణమూర్తి నాయుడుగారు పంచాయితీ చేసిరి. శవము ఆవూరికి సంబంధించినది కావని నిర్ణయించినట్లు తెలియుచున్నది. శే॥ సం॥

ఆంధ్రోత్కళ పరిహద్దు నిర్ణయము

ఆంధ్రులకు కలుగనున్న ఉపద్రవము

బొంబాయిలో చేళపాండ్యా సుబ్బారావుగారి ఉపన్యాసము

బొంబాయి మార్చి 24:—

ఈ దినము సాయంత్రం 5-30 గంటలకు బొంబాయి ఆంధ్రుల సభలో ఆంధ్రమహాసభాధ్యక్షులై ఇంగ్లాండుకు ఉత్కళ పరిహద్దుల నిర్ణయముల సందర్భమున రాయభారము నడుపబోవుచున్న దేశభాషయందు బ్యారావుగారు ఉపన్యసించుచూ తమ రాయబారము ఫలప్రదమగు నాళతో పెట్లుయన్నామరియు, నూతన ఉత్కళ రాష్ట్రనిర్మాణములో బరంపురము చేర్చుటచే ఆంధ్రులకు అనవసరముగా అన్యాయము జరిగినదనియు పర్లాకిమిడి ఆంధ్రులు త్రోత్తరాష్ట్రములోకి విడదీయుట తీవ్రముగా నిరసించు రనియు నుడివిరి. పంగరాష్ట్ర విభజనానంతర తీవ్రాందోళన వాతావరణమేర్పడు నేయాయని ప్రభుత్వమువారినిహెచ్చరించుచూ ఆంధ్రులు అట్టి తరి తమసామీప్యమును, సౌరస్వతమును, సభ్యత్వమును కాపాడుటకు ఎట్టి త్యాగమైనను చేయుటకు సిద్ధముగా నుండవలెనని కోరిరి. జా॥ పా॥ కి॥ రిపోర్టు ప్రకారం నూతన ఉత్కళములో ఆంధ్రులను చేర్చునంతట ఉత్కళు లనేవ గించుచున్న అల్ప సంఖ్యాకుల సమస్య తప్పక వచ్చుననియు, ఉత్కళములో పది లక్షల ఆంధ్రులు చేరుటవల్ల ఆంధ్రరాష్ట్రమునకు గొప్ప అపచారమగుటయేగాక ఉత్కళములోని ఆంధ్రులు కొలదికాలములో అంధ్రమునే మరతురేమోయని భయపడిరి. నిజాము, మైసూరు ఆంధ్రులకలె మట్లాడుటకు తప్పవాతయు, మరచుకాలము. తప్పక వచ్చునని దూషించిరి. ఉత్కళరాష్ట్రములో చేర్చుటవల్ల సవరులు, కోయల అభ్యుదయమునకు ముప్పువాటిల్లి పూర్వపస్థితికి వత్తురేమోయని కూడచెప్పిరి. ఉత్కళరాష్ట్రములో అదిమజాతివారికి వృద్ధిపరచు సంస్థలకు మద్రాసు గవర్నమెంటు చెప్పించునంతసామ్య భుత్వపట్టుటకు అనుకూలములు లేవనియు నూతన రాష్ట్రమునకు ఇండియా గవర్నమెంటునుండి సహాయము ఏడుమూరు 50 సంవత్సరాలకాలమువరకు ఇవ్వవలసియుండుననియు చెప్పిరి. ఆంధ్రమాతకు జయ జయ ధ్వనులతో సభ ముగిసెను. మాతుంగా దక్షిణభారతీయ సహకార సంఘమువారు గొప్పవిందు నిచ్చిరి. పాట కచ్చేరితో కార్యక్రమము ముగిసెను. సుబ్బరత్నం

ఆంధ్రపత్రికల ప్రతినిధుల సంఘము

కార్యదర్శి లంకసత్యం ఎం. ఏ. గారి ప్రకటన

బందరు, మార్చి 26:—

"1934 డిసెంబరు 11-వ తేదీని ఆంధ్రపత్రికల ప్రతినిధుల సంఘము (ఆంధ్ర జర్నలిస్టు) ఏర్పడినది. కే. నాగేశ్వరరావు పంతులుగారి ఆహ్వానము ప్రకారము ఆనాడు బెజవాడలో దుర్గా కళామందిరమున అన్ని మండలములనుండి యువచ్చిన 60 మంది పత్రికాప్రతినిధులు సమావేశమైరి. ఈ సంఘమునకు నాగేశ్వరరావు పంతులుగారు అధ్యక్షుడును త్రిజరరుగను ఎన్నుకొనబడిరి. డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య, టంగుటూరి ప్రకాశం, లంకసుందరంగార్లు మున్నగువారు 25 మంది కార్యసంఘసభ్యులుగా నెన్నుకొనబడిరి. కాని యిప్పటికి చాలమంది ఈ సంఘమున చేరకపోవుట చాల విచారకరము. సభ్యులుగా చేరగోరువారు ప్రవేశరుసుము నాలుగణాలును సాలు చందా ఒకరూపాయియును మాత్రమే చెల్లించవలెను. కొద్దిమంది మాత్రమే సభ్యులుగాచేరి చందాలను చెల్లించిరి. ధనముండినచే గాని సంఘము సరిగా పనిచేయజాలదు. కాన అనేకవిధములుగా ధనమును సంపాదించుటకు గ్రంథభాండారము నేర్పరుచుటకును మేము ప్రయత్నించుచున్నాము. కావున ఆంధ్రదేశమునందలి జర్నలిస్టులందరును ఆంధ్రభాషలో వెలువడుచున్న వారపత్రికల మాసపత్రికల సంపాదకులును విలేఖకులును తమషబ్బుధ్ధి పుట్టినపుడు పత్రికలకు వ్యాసములను వ్రాయుచుండువారును గూడ నీసంఘమున చేరగోరెదను. అంధ్రదాష్ట్రీయ సంఘములలో నుండేనికిని గూడ నీసంఘము తీసిపోగూడదు.

నాగేశ్వరరావుపంతులుగారు ఢిల్లీనుండి వచ్చిన పిమ్మట ఏప్రిలు నెల మధ్యభాగమున బెజవాడలో కార్యసంఘసభ జరగును. అపుడు కార్యవిధానము నిర్ణయింపబడును. దీనికి ప్రతిమండలములోను శాఖాసంఘము లేర్పడవలెను. పెద్దూరులోను సుంటూరులోను మాత్రమే శాఖాసంఘము లేర్పడినవి" అని యీప్రకటనలోనున్నది. (స్వ. వి)

గుడివాడ మునిసిపాలిటీ యగునా?

గుడివాడ యూనియను పంచాయతీ బోర్డును మునిసిపాలిటిగా మార్చుటకు జిల్లాబోర్డువారు మొన్న మీటింగునందు తీర్మానించిరి. గుడివాడ జనాభా యిరువదివేలుపైగా నున్నది. పార్టీకక్షలచే యింతవరకు మునిసిపాలిటీ చేయుటకు తలంపలేరి. జిల్లాబోర్డు గుడివాడను మునిసిపాలిటీ చేయు తీర్మానమునకు ప్రస్తుతము పదవిలోనున్న గుడివాడ బోర్డువారు వ్యతిరేకులుగా నున్నట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

మొహరం శ్రీరామనవమి ఉత్సవములు

ఏలూరులో సబుడివిజనలు మేజస్ట్రేటు సభను జరుపుట

ఏలూరు, మార్చి 27:—

ఏలూరులో మహమ్మదీయులు చాలమంది కలరు గాని హిందువులు,మహమ్మదీయుల ఉత్సవములలో గలభా జరుగకుండుటకు ప్రతిసంవత్సరమును ముందుగా సభలను జరుపుపద్ధతి యేర్పడినది. అటులనే యీసంవత్సరము గూడ నిన్న సబుడివిజనల మేజస్ట్రేటుసభను జరిపి అధ్యక్షత వహించెను. హిందువులు మహమ్మదీయులు పోలీసు ఆఫీసరులు, స్థానిక మేజస్ట్రేటులు యితరప్రముఖులు మున్నగువారు చాలమంది వచ్చిరి. ఈసంవత్సరము ఏప్రిలు 4 వ తేదీని మొహరంపండుగ ప్రారంభమగును ఏప్రిలు 12 వ తేదీ శ్రీరామనవమియైనది. అనే మొహరంలో 9 వ రోజు "నిరుడు హిందువులను సంతృప్తిపరచుటకు మేము మొహరం ఉత్సవమును నిలిపివేసితిమి. అపుడు హిందువులు పోలేరమ్మ ఉత్సవమును జరిపిరి గాని ఈయేడు మేము మొహరంను జరుపునిమిత్తము హిందువులు శ్రీరామనవమినినిలిపివేయగోరెదము. ఇందులకుహిందువులు సమ్మతించినచో 1936 లోను 1937 లోను హిందువులపండుగనాడు మేము మాపండుగను జరుపుదుము. ఆరెండుసంవత్సరములలోను వారు రామనవమిని జరుపవచ్చును. అని మహమ్మదీయ నాయకులు తెలిపిరి.

మేము వీధులలోను బహిరంగస్థలములలోను రామనవమిని జరుపముగాని దేవాలయములలో జరిపెదము" అని హిందువు లనిరి. మొహరంలో మరేయుల్పవమును జరుగగూడదని మహమ్మదీయులనిరి. ఉద్యోగులందరును నచ్చజెప్పినను గూడ సమాధానము కుదురలేదు. (ఆ. ప్రె.)

శ్రీరామనవమి స్వదేశీ ప్రదర్శనము

బైయిండియనులీగువారు గృహపరిశ్రమలను ప్రదర్శించుట

రాజమండ్రి, మార్చి 27:—

రాజమండ్రి బైయిండియను లీగువారు ఏప్రిలు 12వ తేదీ మొదలు 20 వ తేదీ వరకును శ్రీరామనవమి మొదలు 9 రోజులు గృహపరిశ్రమలనే ప్రదర్శించెదరు. భారతగ్రామపరిశ్రమల సంఘ కార్యదర్శియగు జే. సి. కుమారప్ప (బొంబాయి) గారు ప్రదర్శనమును తెరచెదరు. ఫోటోగ్రాఫు చిత్రలేఖనము, బుట్టేదారి మున్నగు కళలుగూడ ప్రదర్శింపబడును. కావున చిత్రకళానిరతులును, అభిమానులను గూడ తోడ్పడగోరెదము. వారు చిత్రకళలకు సంబంధించినవాటిని పంపగోరెదము.

గోదావరి రైలుస్టేషనుకు చేరువనున్న నేతి వేంకటరామయ్యగారి పార్కుహౌసులో యీ ప్రదర్శనము జరుగును.

చిత్రకళల ప్రదర్శనము నిబంధనలు

1. ఒక సంఘమువారు పరీక్షించి బహుమతులను నిర్ణయించెదరు గాని, అందులకు వారు కారణములను తెలుపరు.

2. ఒకవస్తువునకు ఒక్క బహుమతి మాత్రమే యియ్యబడును.

3. ప్రవేశరుసుము లేదు.

4. ఎక్జిబిషను కమిటీద్వారానే అన్నిటిని విక్రయించవలెను అమ్మకముమీద 100 కి 10 వంతున కమిటీవారు కమిషను తీసుకొందురు

5. ప్రతి వస్తువుపైనను దానిపేరు, చిత్రకారుని పేరు, దాని ఖరీదు, రేటుబహుమతి కొరకు పంపబడెను? యిది స్పష్టముగా వ్రాయబడవలెను.

6. ఈవస్తువులను కమిటీవారు కాపాడెదరు గాని నష్టము కలిగినచో నందులకు వారు బాధ్యులు కారు.

7. వస్తువులన్నియును ఏప్రిలునెల 11 వతేదీలోగా చేరవలెను.

8. ఆర్టు సెక్షనుకు పంపదలచిన వస్తువులను ఆసెక్షను కార్యదర్శి ఎం. ఎస్. ప్రకాశరావుగారి అడ్రసుకు పంపవలెను.

9. రైల్వేపార్సెల్సును గోదావరిస్టేషనుకు పంపవలెను.

బహుమతులజాబితా

1. ఉత్తమమగు బొమ్మ (పేంటింగు)	బంగారు పొదగబడిన వెండిపతకం
2. ఉత్తమమగు నీటిరంగు (కంపోజిషను)	వెండిపతకము
3. నూనెరంగు (మనుష్యాకృతి) (లాండుస్కేపు)	డిటో
4. ప్రకృతి చిత్రము (స్టిలు లైఫు)	,,
5. ప్రశాంతి చిత్రము	,,
6. ఫోటోగ్రాఫు	,,
7. బుటేదారి, ఊటు, సూదిపట్టుపనులు	,,

మరికొన్నిటికి జడ్జీలనిర్ణయము ననుసరించి యోగ్యతాపత్రము లియ్యబడును.

డి. బుచ్చికృష్ణమ్మ,
ఎం. ఎస్. ప్రకాశరావు,
కార్యదర్శులు.

ధాన్యక్రిమి సంహారిణి

దాసు నామనరావు పంతులుగారిట్లు వ్రాయుచున్నారు:—

గుడివాడతాలూకాలో అనేక గ్రామముల యందు కొట్లలోను, బాతరలలోను గల ధాన్యమునకు ఏవో పురుగులు చేరి గింజను పుల్ల చేయుచున్నవని వార్తలు వచ్చుచున్నవి.

పట్టణములకుపోయి తిరిగి తమ ధాన్యములో చేరకుండ యీ క్రిందిపద్ధతి నవలంబించుట లాభకరమని తలంచెదను.

బ్లీచింగు పౌడరు అనబడు తెల్లని పొడి ఔషధశాలలందు అమ్మబడును. దీనికి పొటాసియం క్లోరో హైపో క్లోరైట్ అని రసాయనిక పరిభాషలో పేరుకలదు. ఈ తెల్లని పొడితో ఘాటు గల ప్రొత్తగుల్లను నన్నపు పొడిని చేర్చి కలుపవలెను. ధాన్యమును చాపలమీద పలచగా ఎండబోసి, యీ మిశ్రమైన పొడరును ధాన్యముమీద పలుచగా చల్లవలెను. ధాన్యము ఒకరోజు బాగా ఎండినపిమ్మట బస్తాలలోగాని, గాదులలోగాని పోయవలెను. గాదులలో తిరిగి పోయుటకుముందు ఆ గాదులలోకూడ అంతట యీ మిశ్రమాన్నమును జల్లవలెను. ఈ క్రిమిసంహారక ద్రవ్యమువల్ల ధాన్యములోని క్రిమి నశించి తిరిగి చేరజాలవు. తరువాత ధాన్యమునందంచి బియ్యముచేసినను ఆబియ్యము భోజనమునకు ఉపయోగపడగలవు. బ్లీచింగు వాటరు చౌకగా అమ్మబడును.

అనంతపురం అబ్కారీ రెంటరుల సంఘమువారి కష్టములు

మదరాసు రివిన్యూబోర్డు ఎక్సయిజు కమిషనరుకు విజ్ఞప్తి

ఈనెల 25 వ తేదీని ఈ సంఘాధ్యక్షుడగు పి. తిరుమలప్పగారి పంతకముతో ముద్రిత సుగు నీ విజ్ఞప్తి పంపబడెను.

"కాటకమువలను ధనాభావమువలను ఈ జిల్లాలోని రెంటరులకు చాల నష్టము కలిగినదిగాన ముజరా నిప్పించగోరుచు కొందరు రెంటరులుజిల్లా కలక్టరును జిల్లారిలో నున్న ఎక్సయిజు అసిస్టెంటు కమిషనరును అర్జీలను పంపిరి.

లైసెన్సులోని 25-వ మరతనుబట్టి అధికమగు దుస్థితి కలిగిననుగూడ రెంటరులకు ముజరానియ్యవీలు లేదని వారువ్రాసిరి. అందువలన నీ నెల 24-వ తేదీని రెంటరుల సంఘ మేర్పరుపబడెను. అధికారులను సందర్శించి విషయములను సౌకర్యముగా విన్నవించుటకొక సంఘ మేర్పరుపబడెను. వర్షాభావమువలన పంటలు పోయినవి. కాటకము కలిగినది. మనుష్యులకు తిండిలేదు. పశువులకు గడ్డిలేదు. దొరతనమువారు పనులనుప్రారంభించి నిరాధారతచేత పనిచేయించి కూలినిచ్చుచున్నారు. పశువులనిమిత్తము గడ్డి డిపోలనేర్పరచి గడ్డిని చౌకగా అమ్ముచున్నారు.

ఈ జిల్లాలో నాలుగు తాలూకాలలో పూర్తిగాను మూడు తాలూకాలలో మూడు వంతులను రెండు తాలూకాలలో సగమును భూమినిస్తును ముజరా యిచ్చిరి. తినుటకు తిండిలేనిరోజులలో కల్లుసారాల నెవ్వరును కొనరు. అందువలన రెంటరులకు మీదువంతులు నష్టము వచ్చినది. రెంటరులు బదులుచేసి కిస్తీలను చెల్లించుచున్నారు. ఇపుడు బదులుగూడ పుట్టుటలేదు. 1921 లో అసహాయోద్యమమువలన రెంటరులకు నష్టము వచ్చినపుడు దొరతనమువారు ముజరాల నిచ్చిరి. కావున నీ సంవత్సరము చెల్లింపదలచిన కిస్తీలలో కనీసము సగభాగమైనను ముజరా యిప్పించగోరెదము" అని యీ విజ్ఞప్తిలోనున్నది.

ఈసంఘమున చేరగోరు ప్రతి రెంటరును 100 రూపాయలనిస్తుకు 5 రూపాయలవంతున ప్రతి సాలునను చెల్లించుచుండవలెను. ఈసంఘమునకు ఈదినమున వివరింపబడినరీతిని ఎన్నికలు జరిగినవి.

అధ్యక్షుడు—పి. తిరుమలప్పగారు.

ఉపాధ్యక్షుడు—జనాబు బయ్యాను బుసను సాహెబు.

కార్యదర్శి-ట్రేజరరు—బహదురుగారు ఎస్. వేంకటస్వామిగారు.

సభ్యులు—తాడిపత్రితాలూకా-వోగేటి బాలయ్యగారు, సుత్తి వై. గోసు మొహిదీను సాహెబు బహాదరుగారు, అనంతపురం - బి, చెన్నప్పగారు.

కళ్యాణదుర్గం - భాజా హుస్సేను సాహెబు బహాదరుగారు.

ధర్మవరం - మూల వేంకటస్వామిగారు.

కదిరి - వీ. రామప్పగారు.

పెమగొండ - చిన్న ఓబిలప్పగారు.

హిందూపూరు

శ్రీ కృష్ణ బలిజ మహాజనసభ

మునిపల్లెయందు సమావేశమగుట

"కులతత్త్వములవదలి జాతీయాభివృద్ధికి పాటుబడుడు"

అధ్యక్షుడు ఆహ్వానసంఘాధ్యక్షులహితవు

ఆంధ్రరాష్ట్ర కృష్ణబలిజప్రథమ మహాజనసభ ఈనెల 21 వ తేదిన అత్యంతజయప్రదముగ గుంటూరు జిల్లా బాపట్లతాలూకా మునిపల్లె గ్రామమున జరుపబడెను.

శనాదుఉదయము 12 గంటలకు మహాజనసభాధ్యక్షులకు శ్రీయుత మల్లాది యజ్ఞనారాయణగారిని ఆనందభవనప్రాంగణమునకు లక్ష శ్రీయుత మాదవనుంట అప్పారావుచౌదరిగారిని పుష్పమాలాలంకృతుల గావించి మేళతాళములతో జయజయధ్వనులతో సభావేదికకడకు దోడ్కొని వచ్చిరి. ఆనందభవన పశనాలయ కార్యదర్శి శ్రీ అప్పారావు చౌదరిగారికి స్వాగతపత్రము సమర్పించుచు ఆనంద భవనమును బహిరంగపరుపగోరెను. అపుడు శ్రీచౌదరిగారు భవనమును బహిరంగపరచుచు ఇట్టి పశనమందిరములే దేవాలయములకంటె మానవులకు జ్ఞానాభివృద్ధిని గలిగించి సంఘాభ్యుదయమున కెంతయు తోడ్పడుననియు, అన్నిసంఘములతో బాటు మీ రీపవిత్రకార్యము తలపెట్టుట సర్వోత్తమమనియు నుడివిరి. తదుపరికార్యదర్శి నివేదికనర్పించెను. భవనమందు ఆల్పాహారవిందు గావింపబడి సభ్యులకు వందనము లర్పించుటతో ప్రవేశమహోత్సవము విరమింపబడెను.

ఆహ్వానసంఘాధ్యక్షుని ఉపన్యాసము

సాయంత్రము 2 గంటలకు శ్రీకృష్ణబలిజ ప్రథమమహాజన సభయొక్క ఆంతరంగిక మహాసభ గావించి చిత్తుతీర్మానముల చర్చించిరి.

5 గంటలకు బహిరంగ సభను ప్రారంభించిరి. ఆహ్వానసంఘాధ్యక్షులు కోలాకోటయ్యగారిపక్షమున బి. బాపిరెడ్డిగారు అధ్యక్షులకు సభాధ్యక్షులకు వందనము లర్పించుచు ప్రస్తుతకాల పరిస్థితులలో శ్రీకృష్ణబలిజ సంఘము తోడిసంఘముల కంటె హీనస్థితియం దుండెననియు, అందు ముఖ్యముగ విద్యావిహీనతయేకారణ మనియు, ఐకమత్యము లేక, కులకతులకు లోనై పవిత్రతంతమగు శ్రీకృష్ణబలిజసంఘ మను పవిత్రనామము వదలి కుంకుపువర్తకులు అను వృత్తినామము జేప్పుకొనుచున్నారనియు, సంఘజులు మర్యాదగను, సుఖముగను బ్రతుకవలెనన్న విద్య నేర్చుకోవలసినదనియు, సంఘజులు విద్యావంతులయినచోగాని అన్నిసంఘములతో బాటు సమానప్రతిపత్తి నంది దేశస్వాతంత్ర్యమునకు సహాయులుగ నుండలేరనియు, "కలౌసంఘశక్తిః" అన్నట్లు ఈకాలమున సంఘశక్తి అవసరమనియు, సంఘమునందు మూర్తీభవించిన దురభ్యాసముల పూర్తిగ రూపుమాపి, ధైర్య స్థైర్యములతో సంఘాభివృద్ధికై పాటుపడవలయు ననియు ఆట్లు ఏకముఖముతో పట్టుదలతో, కృషి సల్పుచో అనతికాలమునకే కృష్ణబలిజ సంఘము ఔన్నత్యము నొందగలదనియు, శ్రీకృష్ణబలిజ సంఘమున జీవహింస మున్నగు దురభ్యాసములుగలవనియు, ఆట్టిఅపవిత్రకార్యములు కడుహేయములుగ భావించి, అహింస, ప్రేమ, సత్యము మున్నగు నవధర్మాచరణము నాచరింప గోరుచుంటి ననియు నుపన్యసించుచు ప్రస్తుతసభ కరమొందిన నాయకుల ప్రబోధములనాలకించి, ధన్యులు గండనియు, దేశసేవాపరాయణులును, స్వార్థత్యాగులు నైన శ్రీయుత మల్లాది యజ్ఞనారాయణగా రధ్యక్షత వహించుట మనయదృష్టమనియు నుడువుచు వారిహితోపన్యాసము నాలకించి ఆచరించి సంఘోన్నతికి పాటుపడ ప్రార్థించిరి.

మల్లాది యజ్ఞనారాయణగారి ఉపన్యాసము

సభాధ్యక్షులను యజ్ఞనారాయణగారు తమ ప్రారంభోపన్యాసము నోసంగుచు మీయొక్క ప్రథమసమావేశమునకు విన్నధ్యక్షులుగనుండనియమించినందులకు తమ కృతజ్ఞతను వెల్లడించుచు వర్తమానకాలమున నిట్టిమహాసభలు అవసరములైనను జాతివిభాగము ననుసరించి ప్రాతినిధ్యము నొంది దేశస్వాతంత్ర్యమునకు తోడ్పడుటకు అవకాశము గల్గుట్టుచున్నదనియు మీరిట్లు కులసభల గావించుచు అన్యసంఘములతో కడుమైత్రితో మెలంగవలయు ననియు, తోడిసంఘముల నిందించుటతో మీ సంఘము అభివృద్ధి నొందుట అసంభవమనియు, ఆట్టి కులకతులతో గూడిన కాన్ఫరెన్సులు ఆనర్థదాయకములనియు, మీరు సర్వజాతీయాన్యోన్యమునకు అన్యసంఘముల ప్రేమించుచు దేశాభ్యుదయమునకుగూడ తోడ్పడగోరుచుండెననియు, మీవి సంఘములో విద్య ముఖ్యావసరముగాన మీరు ముఖ్యముగ బాలబాలికలకు విద్యగరపింపవలెననియు, తెలగ, కమ్మ, రెడ్డి, బంటరులువలె మీ సంఘము నొకశాఖ యనియు శ్రీకృష్ణబలిజనామము పోయి వర్తకనామము వాడుకలోకి వచ్చెనవనియు, మీరు విశిష్టాద్వైతమతమునకు ముఖ్యముగ జెందినట్లు తెలియుచున్నదనియు, యేలేని చిల్లన్నను మీసంఘమున శైవభక్తి విశేషముగ నున్నందువ చాలా సంతసమనియు, గాని సంఘమునందు త్రాగుడు మున్నగు దురభ్యాసములు గలవని వినుచుంటి ననియు, ఆట్టి దురలవాటులను ముఖ్యముగ విసర్జించి పవిత్రవర్తనులు గావలయుననియు, యెప్పుడును మానవుడు నీతిని విడువరాదనియు, ధనకనకవస్తువాహనాదులకంటె తుదకు విద్యకంటె గూడ నీతి ముఖ్యమైనదనియు, మీ శక్తిని వినియోగించి నీతితత్పరత నేర్చుకొనవలెనో సర్వదా పూజనీయులై నీతిహీనులగల యితర సంఘములకు మార్గదర్శకు లయ్యెదరనియు, సృష్టి స్థితిని బట్టిజూడ మానవుడు సర్వజీవులలో శ్రేష్ఠుడనియు, అట్టి మానవుడు నీతిని విడనాడెనేని పశుప్రాయుడగుననియు నుడువుచు అనేక పుష్పమానోపమేయములతో చక్కగ బోధపడునట్లుపన్యసించిరి.

పిమ్మట కుప్పం వెంకయ్యగారు ముచ్చటించుచు తోడిసంఘములలో మన కృష్ణబలిజ సంఘము అగ్రపతిగ మయ్యెననియు, శ్రీకృష్ణబలిజసంఘము బలిజ, కాపు, శెట్టి, తెలగయని వ్యవహరింపబడు తెలగలోనుండి వీలివ శెట్టిబలిజ, లింగబలిజ మొదలైన శాఖలలోని అంతఃశాఖలనియు, కృష్ణబలిజ సంఘమునకు గౌరబలిజ యనియు, పెద్దశెట్లు అని పర్యాయనామములున్నట్లును ప్రస్తుతము కుంకపువర్తకులు, దాసులు మున్నగు పేర్లతో పిలువబడు చుంటి మనియు, యిది వ్యాపారరీత్యా సంభవించినదనియు నుడువుచు సంఘముయొక్క చరిత్రను కడు విపులముగ తెలుపుచు సంఘాభివృద్ధికి విద్య ముఖ్యము గావ విద్య నేర్చుట ముఖ్యమనియు, చిరకాలమునుండి గాఢనిద్రలో నుండిన నీ సంఘమును మునిపల్లె గ్రామవాసులు ప్రథమ సమావేశము గావించి చక్కని ప్రబోధము గావించి కులవిధమల కష్టనష్టములకు లోనైనను శ్రద్ధాభక్తులతో సమావేశపర్చి కడు ధన్యులైరనియు వీరి విషయమందు జూపిన కనికరము, పట్టుదల, ప్రశంసాపాత్ర మనియు నుడువుచు విరమించిరి. పిమ్మట సంఘమునందు మూర్తీభవించిన అవిద్యాపశము, మూర్ఖతను వెల్లడించుచు సంఘోన్నతికి బలయు సూత్రముల వివరించుచు శ్రీ సూర్యదేవర రాఘవయ్య చౌదరిగారు, మల్లాది వాగభూషణగారును దీర్ఘోపన్యాసము లిచ్చిరి. అజ్ఞానాంధకారమున మునిగియున్న సంఘము నుద్ధరించుటకు బలయు సాధనములనుగూర్చి వ్యాపారసౌకర్యములనుగూర్చి గాంధిమహాత్ముని సిద్ధాంతములను వెల్లడించుచు దేశాభ్యుదయమునకుగూడ తోడ్పడ గోరుచుంటిమని బి. బాపిరెడ్డి, అన్నం గోవర్ధనం, గడ్డం వెంకట్రామయ్యగారలు పలికిరి.

పిదప కొన్ని తీర్మానములు లేకగ్రీవముగ నామోదింపబడినవి.

అధ్యక్షులు తమ అంతోపన్యాసము నొసంగుచు యిట్టి కులసభలకు తానధ్యక్షులుగ నుండుట కిష్టము లేకున్నను మీ యందలి అభిమానమువలననుమిత్రులను బాపిరెడ్డిగారి పట్టుదలవలననుతప్పించుకొన నవకాశము లేదయ్యెననియు కులకతులు మానినచో మీరిట్లు సభలగావింపవలదనియు భగవానుడు త్వరలో మిమ్ముల జాతీయాభివృద్ధిని చేకూర్చుగాక యని నుడివిరి. ఆక్కల కోటయ్యగారు అధ్యక్షులకు సభికులకు వందనములు సమర్పించిరి. రాత్రి 10 గంటలకు జి. ఉమాకాంతముగారి శిష్యులగు కె. కోటయ్య దాసుగారిచ్చేకీర్తనలపట్టాభిషేకము శ్రవణానందకరముగ హరికథారూపమున జెప్పిరి.

తీర్మానములు

బాపట్లతాలూకా మునిపల్లెలో జరిగిన ఆంధ్రరాష్ట్ర శ్రీకృష్ణ బలిజమహాసభయం దీక్రింది తీర్మానములు గావింపబడెను.

1. ఆంధ్రరాష్ట్ర శ్రీకృష్ణబలిజ మహాసంఘ ముపక్షమున ప్రతివత్సరమున తప్పక ఫాల్గుణమాసమందు మహాసభను జరుపుటకు యీ సభవారు తీర్మానించుచున్నారు.

2. ఈ సంఘపురోభివృద్ధిగావింపను యీ సభాతీర్మానములను ఆచరణలోనికి తెచ్చుటకు యీసంఘము తరఫున ప్రతిజిల్లాసంఘమును, ప్రతి గ్రామసంఘములను స్థాపించుటకును యీదిగువ పేర్కొనబడినవారు స్థాయిసంఘసభ్యులుగ నెన్నబోబడిరి.

1. గడ్డం వెంకట్రామయ్యగారు (ప్రెసిడెంటు) 2. భుంట్లూ వెంకటహనుమంతరావుగారు (ఉపాధ్యక్షులు) 3. కుప్పం వెంకటస్వామిగారు (ప్రధానకార్యదర్శి) 4. కుప్పం వెంకయ్యగారు (సహాయకార్యదర్శి 5. అన్నం గోవర్ధనంగారు 6. గడ్డం గంగయ్యగారు 7. అన్నం రామచంద్రయ్యగారు 8. కోలా సుబ్బారావుగారు 9. క. కోటయ్యవారిదాసుగారు 10. వీసం కొండయ్యగారు మఱి అయిదుగురను యితర జిల్లాలనుండి చేర్చుకొనుటకు పైవారి కధికార మియ్యబడినది.

3. ఆంధ్రరాష్ట్రమునగల శ్రీకృష్ణబలిజ సంఘీయులెల్లరు తమ తమ గ్రామములందు గ్రామసంఘములస్థాపించి మహాజన స్థాయిసంఘములకు తెలుప నీసభవారు ప్రార్థించుచున్నారు.

4. శ్రీ కృష్ణబలిజసంఘపురోభివృద్ధికి అవర్గదాయములను నడవడికలను సవరింప జేయుటకై కృషిసల్ప నీసభవారు గోరుచున్నారు.

5. జాతీయఔన్నత్యమునకు తోడ్పడుచు నీ సంఘాభివృద్ధి పెంపొందించుకోవలెనని సభవారు తీర్మానించుచున్నారు.

6 విద్యావిషయములో నీ సంఘము పూర్తిగ వెనుకబడినదిగాన బాలబాలికలకు విద్య గరపించుటకు ముఖ్యాధికారిణి యీ సభివారు సంఘీయులను హెచ్చరించుచున్నారు.

7. ఆంధ్రరాష్ట్ర శ్రీకృష్ణబలిజమహాజనసంఘమునకు ప్రస్తుతము బాపట్లతాలూకా మునుపల్లె గ్రామము కేంద్రస్థానముగా నుంచుటకు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

8. ఈ సంఘసహాయమునకును, నీవిద్యానిధికిని ధనసహాయముచేయ నీసంఘీయులను నీ సభవారు ప్రార్థించుచున్నారు.

9. యీ సంఘవిధిని పెంపొందించుటకు తన విధానము నేర్పాటుచేయుటకు స్థాయిసంఘమువారికి యీ సభవారు అధికార మిచ్చుచున్నారు.

10. ఈ స్థాయిసంఘమువారిని కార్యనిర్వాహకవర్గముగా నుంచుటసగూడ తీర్మానమయినది

11. ఈసంఘాభివృద్ధికరములగు నిబంధనలను నిర్మించుటకు యీక్రిందివారిని సంఘముగ నియమించడ మయినది.

1. కోలా సుబ్బారావుగారు 2. అన్నం రామచంద్రయ్యగారు, 3 గడ్డం వెంకట్రామయ్యగారు 4. అన్నం గోవర్ధనంగారు, 5. వీసం కొండయ్యగారు. (ఒక విశేషిరి)

హైదరాబాదు

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు మార్చి 26:—

నిన్న సాయంత్రము యువరాజు కుమారియగు రాజకుమారి వారుగారు ఉదక మండలమునకు వెడలిరి.

నిజాంరాష్ట్ర విద్యావిధాన సంస్కరణము

నిజాంరాష్ట్ర ఆంధ్ర ప్రజాహిత సంస్థలపక్షమున శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయమున ప్రస్తుతము నిజాంప్రభుత్వ విద్యాశాఖవారి యాలోచన యందుగల విద్యావిధాన సంస్కరణములను గూర్చి ప్రజాభిప్రాయమును ప్రకటించుటకై యొక బహిరంగసభ సమావేశమును జరుపుకొనుట కాజ్ఞ జొసగకోరగా నగరరక్షక శాఖాధ్యక్షులు అనుమతివిమ్మనమున ప్రభుత్వమువారి యాజ్ఞ గైకొనవలసిన యవసరము గలదనియు, అందుచే కొంతకాలము సమావేశము నాపవలసినదనియు నుత్తరవు నొసగినట్లు తెలియుచున్నది.

హరిజనసంఘ కార్యదర్శి రాజీనామా

నిజాంరాష్ట్ర హరిజనసంఘ కార్యదర్శులగు శ్రీయుత బసవంతరావుగారు కొన్ని కారణముల వలన తమ పదవిని వదలుకొనిరని తెలియుచున్నది.

జాగీర్దారుసంఘము యెన్నికల ఫలితము

నిజాంరాష్ట్ర జాగీర్దారుల సంఘ సాధారణ సభ నవాబుసాలారు జంగు బహదురుగారి యాజమాన్యమున సమావేశమయ్యెను. సంఘకార్యదర్శులను నవాబుబహదురు యార్జంగు బహదురుగారు 1348 ఫ. నివేదికను సమర్పించుకొనిరి. పిమ్మట నవాబుఅహమదు యార్జంగు బహదురుగారి యకాలమరణమునకై సంతాప తీర్మాన మంగీకరింపబడెను. రాబోవు సంవత్సరమున కీ దిగువ కార్యనిర్వాహక వర్గ మెన్నుకొనబడెను:—

అధ్యక్షులు:—నవాబుసాలారు జంగు బహదురు; ఉపాధ్యక్షులు. నవాబుతురాబుయార్జంగు బహదరు; కార్యదర్శి నవాబు మహమ్మదు యాసజుద్దీఖాన్; సహాయకార్యదర్శి, రాయ్ త్ర్యంబకలాల్‌గారు, కోశాధ్యక్షులు రాజా కిషన్‌దాసుగారు.

నవాబు బహదురు యార్జంగు బహదురుగారు గతచాలుగు సంవత్సరములనుండి సంఘ కార్యదర్శులుగా నుండి గావించిన సేవ నభినందించుచు నొక తీర్మాన మంగీకరింపబడెను.

జాగీర్దారుకళాశాల బోర్డుఆఫ్ డైరెక్టరులుగా నవాబు బహదురు యార్జంగు బహదురు, నవాబుదోస్తు మహమ్మదుఖాన్ సా॥ గారలు ఎన్నికొనబడిరి.

గౌ॥ రెసిడెంటుగారు

గౌరవనీయులగు రెసిడెంటుగారు 24 వ తేదీ నాడు వేసవికాలమును గడుపుటకై ఊటీకి వెడలిరి.

లోకల్‌బోర్డులవారి కొకసలహా

ప్రతిక్రైస్తవ బోర్డువారును హైస్కూళ్లవ ఆఫీసులకు వేనవేలు కర్చుచేసి బిల్డింగులను కట్టించుట వర్జించి అద్దెబిల్డింగులలో నుంచిన బహు లాభకారిగానుండును. ఒకహైస్కూలు బిల్డింగు కట్టుటకు మొదటిదేరగతికి రు 100000 లు రెండవ తరగతికి ఆధమము యాబదివేల రూప్యంబులు వ్యయపర్చబడుచున్నవి. నూటికి సంవత్సరము 1-కి రు 6-లు చొప్పున వడ్డీని చూచినయెడల రు6000-లు రు8000లు అగును. ఈమొత్తము వడ్డీలలో మూడవ వంతును సెలవుచేసిన మంచిబిల్డింగులు అద్దెకు దొరకక మానవు. అపలటుండగా తతిమ్మా రెండువంతుల వడ్డీతోను బీదప్రజలకు వ్యవసాయపు పనులపెట్టుబళ్లనిమిత్తము తక్కువవడ్డీలతో బడుళ్లనిచ్చి తోడ్పడుటయు, దేశీయ పరిశ్రమలను వృద్ధిచేయుటయు మొదలగు లోకోపకారమైన పనులు చేయవచ్చును. అద్దెబిల్డింగులకు ప్రతిసంవత్సరము వెల్లలక్రింద మరమ్మతుల క్రింద చేసవేలు ఖర్చుచేయ నవసరముండదు. ఈసంగతులను ఆలోచించియే గవర్నమెంటువారు పోస్టాఫీసులను అద్దెబిల్డింగులలోనే యుంచుచున్నారు. కాని కంట్రాక్టర్లను బాగుచేయుటకు బిల్డింగును కట్టించకుండుట మనకనులార చూచుచునేయున్నాము. కనుక యికనైనను బిల్డింగుల క్రింద సొమ్మును వ్యయపర్చక అద్దెబిల్డింగులలో నుంచి లోకోపకార పరిశ్రమల వృద్ధిచేయుదురుగాత.

బెల్లంకొండ సుబ్బారాయశాస్త్రి

బళ్లారి

(స్వకీయవిలేఖరి)

జిల్లా కాంగ్రెస్ కమిటి

బళ్లారి, మార్చి 25:—

ఈ నెల 24 వ తేదీ హరోపపేటలో శ్రీయుత టి. యస్. కృష్ణరావుగారి అధ్యక్షత క్రింద బళ్లారి జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశము జరిగెను. ఈ క్రింది తీర్మానము లేకగ్రీవముగా నామోదింపబడెను.

(1) టి. యం. కె. షెర్వానిగారి నిర్యాణమునకి కమిటీవారు మిక్కిలి వ్యసనపడుచున్నారు.

(2) సబ్‌కమిటీవారేర్పరచిన బైలాసు నంగీకరించుటయు తీర్మానింపబడెను.

(3) రాగల జిల్లాబోర్డు ఎన్నికలకు పోటీ చేయ తీర్మానించడమైనది. పోటీదారుల నిర్ణయించుట మొదలగు పనులుచేయుటకు తొమ్మిదిగురితోకూడిన యొక కమిటీ యేర్పడెను. వీరింక నిద్దరి నెవ్వరినైన నను తమతో చేర్చుకొనవచ్చును.

పత్రికా : లేఖరుల సంఘము

పత్రికా విలేఖరుల సంఘముయొక్క సభ్యుల సాధారణ సమావేశము శ్రీయుత యస్. ఆర్. పట్టంగారి అధ్యక్షత క్రింద శనివారము జరిగెను. రాగల సంవత్సరమునకు అధ్యక్షులుగాను. కార్యదర్శిగాను శ్రీయుతులు ఎస్. ఆర్. పట్టంగారును డి. ఎల్. శెట్టిగారును క్రమముగా నెన్నుకొనబడిరి. ఏప్రేలు మొదటి తేదీలోపల సంఘముయొక్క ప్రథమ వార్షికోత్సవము జరుప తీర్మానింపబడెను. శ్రీయుతులు వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారిని, సదానంద్‌గారిని, టి. ప్రకాశంగారిని ఆహ్వానింప తీర్మానింపబడెను. ఈ పనిని సాగింపక నొక సబ్‌కమిటీ యేర్పడెను. శ్రీ దొరస్వామిగారు సాయంత్రము "అట్‌హోం" జరిపిరి.

పానుగంటి లక్ష్మీనరసింహారాయ కవీంద్రుని సమ్మానోత్సవము

ఏప్రిలు 28-వ తేదీని పిఠాపురములో జరుగును

పిఠాపురం, మార్చి 27:—

తెనుగు సారస్వతమునకును కవితాకళకును నూతన వికాసమిచ్చిన ప్రతిభాశాలియగు శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారాయ కవీంద్రుని సమ్మానోత్సవము ఏప్రిలు 28-వ తేదీని పిఠాపురమున జరుపనున్నారు. ఈ సమ్మానోత్సవము జయప్రదముగా జరుగుటకు ఆంధ్రమహాశయులు తెల్లరును తోడ్పడ బ్రార్థించుచున్నాము.

ఇట్లు సమ్మానసంఘ సభ్యులు:—సముద్రాల భావ్యకారాచార్యులు (సమ్మాన సంఘాధ్యక్షులు) దేశోద్ధారక విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు ఎం.ఎల్.ఏ వెదురుమూడి శేషగిరిరావు, కెడింబి హనుమంతరావు బి ఏ బి. ఎల్. అయ్యంకి వేంకటరమణయ్య, మున్నంగి లక్ష్మీనరసింహశర్మ, కొల్లూరి రామమూర్తి, డా॥ శివరాజు వేంకటరామారావు, నందూరి బంగారయ్య బి ఏ. వకీలు, కొల్లూరి సూర్యప్రకాశం బి. ఏ. బి. ఎల్., కళేవరపు కామరాజు బి. ఏ. వకీలు, లక్కరాజు సుబ్బారావు బి. ఏ. బి. ఎల్. బాలాంత్రపు సత్యనారాయణరావు, మల్లెంపూడి పల్లమరాజు, తెన్నేటి విశ్వనాథము ఎం. ఏ. బి. ఎల్. కూచి నరసింహం బి. ఏ., చర్ల నారాయణశాస్త్రి, చిల్లరిగ జోగయ్యపంతులు, ఓలేటి వేంకటరామశాస్త్రి, దామెర సీతారామస్వామి, కోకా రంగబ్రహ్మరావు నాయుడు, చిల్లరిగ భీమసేనరావు బి. ఏ. ఎల్. టి., పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, అద్దంకి మాధవశాస్త్రి, డా॥ మల్యాల శ్రీ మాధవరావు బి. ఏ. (కార్యదర్శి) ఓలేటి పార్వతీశము, ఓలేటి భాస్కరరామమూర్తి, బాలాంత్రపు వేంకటరావు, తొత్త వేంకటరాజు (కోశాధికారి) మువగాల నీలాద్రిరావు, వెలుకన్ని సుబ్బరాయశాస్త్రి, నాయని శేషాచలరావు బి.ఏ. బి. ఇ. డి., కొంటేటి శేషయ్య, జి. అనంతం బి. ఏ. గంటా సత్యనారాయణ వాడ్రేవు రామచంద్రరావు ఎం. బి. బి. ఎస్. మహీపతి బింగుమాధవరావు, బారిస్టరు నడింపల్లి లక్ష్మీనరసింహారావు పంతులు గుంటూరు గార్లు.

విరాళములు పంపువారు యీ చిరునామాకు బంపవలెను.

సముద్రాల భావ్యకారాచార్యులు, పిఠాపురము.

గుడివాడలో శుద్ధి సంస్కారము

మార్చి 2

గుడివాడ వ్యాపారవ్యాపారము

గుడివాడ తాలూకా పాడుదినములు బెల్లమూడటకుర్రు గ్రామములకునుని చెలియవచ్చుటచే కృష్ణలక్ష్మీపురం. వాడవని మార్కెటులో నిరసించెడుజిల్లా చుంచూరు 4 00 వరకు మొదట తగ్గెననిర్చివిమను సాపై వరకు బెల్లా కోలుకొనెనియు కొత్తమొత్తమీద వ్యాపారస్థులకై స్తపులు సాలుటలేదు. (రూ. ప్ర. తం.)

దినము ఇచ్చుట

కటదాసుగా

చి శుద్ధిసంస

మును స్వీక

మంచిదంతములు లేని

చిరునవ్వు యేమిలాభము?

ప్రతివారికి, చిరునవ్వువలన ముఖమునకు ఎంత వికాసము కలుగునో తెలియును. చాలమంది "ఆమె అందముగా లేదు, కాని ఆమె నవ్వునప్పుడు ఎంత మనోహరముగానుండును." అని యనుచుందురు.

అందముగల ముఖమునకు గూడ సరియైన పండ్లు లేనప్పుడు, నవ్వుమాత్రము యెట్లు సుపకరించును?

అసలు సంగతి యేమన, నవ్వుయొక్క అందము చాలవరకు ఆపండ్లవరసయొక్క చక్కదనమును బట్టియుండును.

ఫార్‌హాన్సు వాడుము అది చిగుళ్లను గట్టిపరచి, దంతములను శుభ్రముగా నుంచును. ఫార్‌హాన్సు శ్రేష్ఠమైన టూత్ పేస్టు.

అపుడు మీరు నవ్వనారంభించినచో ప్రతివారు మిమ్ములను చూచి యానందించెదరు.

నమోనాకు

38 జె. ముల్లర్ మార్క్లీ అండ్ కంపెనీ
చర్చిగేటువీధి, పోస్టు బొంబాయి.

పేరు.....

అడ్రసు.....A.P.-117

Forhan's
FOR THE GUMS

శ్రీ దుర్గా కళామందిరము,

బెజవాడ.

సాయంత్రం 6-45 ప్రతిదినము రెండు ప్రదర్శనములు రాత్రి 9-45

1935 సం॥ మార్చినెల 29 వ తేది శుక్రవారం మొదలు 3 దినములు మాత్రమే.

రిచర్డ్ టాల్మాడ్జి నటించు

గుండెలు తీసిన బంట్లు

RICHARD TALMADGE in
"SCAREHEADS"

1935 సం॥ ఏప్రిల్ నెల 1-వ తేది సోమవారం మొదలు

మిస్. నోహార్ నటించు **అల్లరిపిల్ల (Naughty Girl)**

ముఖ్యపాత్రధారులు:
మిస్టర్ ఇ. బిల్‌మోరియా, రాజాసాండో, మిస్. నోహార్, మిస్. రాంప్యారి, శాంత, ఇందిరా నటింతురు.

త్వరలో రాబోవుచున్నది! త్వరలో రాబోవుచున్నది.
కాళీ ఫిల్ముల్వారి నవీన గొప్ప తెలుగు టాకీ
శ్రీ కృష్ణ తులాభారము

కీ॥ శే॥ షెర్వానీగారు

బందరు పురపాలకసంఘమువారి సంతాపము

బందరు, మార్చి 21:—

నిన్న సాయంత్రం మ్యునిసిపల్ సంఘసభ్యుల సమావేశము డాక్టరు ఇమాంసాహెబు గారి యాజమాన్యము క్రింద జరిగెను. కార్యక్రమము ప్రారంభించక పూర్వము, శ్రీయుత సెనుమర్తి లక్ష్మీపతి శాస్త్రిగారు, టి. ఎ. కె. షెర్వానీ యం. యల్. ఏ. గారి మరణమునకు చింతిల్లుచు, వారి కుటుంబమునకు సానుభూతి తెలుప వలసినదిగా ప్రతిపాదించిన తీర్మానమును సభ్యులందరు నిలుచుండి ఏకగ్రీవముగా నంగీకరించిరి.

(స్వ. వి.)

రాజమండ్రిలో సంతాపము

రాజమండ్రి, మార్చి 28:—

టి. ఎ. కె. షేర్వానీగారి ఆకాలమరణమునకు పురవాసుల సంతాపము తెలియచేయుట నిమిత్తము శ్రద్ధానంద ఘట్టమున శ్రీయుత కెలమంచిలి గోవింద రాజాచార్యులుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను నరసాపురం వాస్తవ్యులయిన మౌలానా సైదారీగారు ఉరుములోను శ్రీకొవ్విడి లింగరాజు కలసి సత్యనారాయణగార్లు ఆంగ్రమలోను షేర్వానీగారి జీవితము, హిందూముహమ్మదీయ అయిక్యమునకు వారినిరంతర కృషిని సభ్యులకెరుక పరచి వారిఅకాలమరణమును పరితాపముతెలిపిరి. ఆనాడే దేశభక్త భమిడిపాటి యజ్ఞనారాయణ శర్మగారి ఆకాలమరణ వార్త తెలిసినందున్న లింగరాజుగారు వారివిరంతర కాంగ్రెస్ సేవకు ఆసక్తితెలియచేసి మౌనమును పాటించిరి. సభ్యులెల్లరు లేచి యీయిరువురు దేశభక్తులకు ఆత్మశాంతికి పరమపితను ప్రార్థించి. సభను ముగించిరి. (ఉ. వి.)

గనేరియామిక్చర్

మంజకసులు, పిచికారీలు లేవు. మూడుదినములలో చురుకు మంటపోవును, సీసా 1 కి రు. 3-0-0 దీర్ఘవ్యాధి చికిత్సా తోకుమరును సీసా 1 కి రు. 3-0-0.

ప్రదీప్తి (రిజిష్టర్డు)

స్త్రీలకు తెల్లకారక కుసుమవ్యాధు, మరియు ఋతుశూలలకు, దివ్యౌషధము. సీసా 1 కి రు. 1-8-0

సర్వా మెడికల్ హాల్, గాంధీనగరం బెజవాడ.

స్టాకిస్టులు:—
అప్పా అండు కో.
కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు, మచిలీపట్నము.

శ్రీ రామనాథ్రావు ప్రథమవార్షికోత్సవము

తెనాలి, మార్చి 26:—

మాగానూరులో శ్రీ అరుణ్ల సుబ్బారెడ్డిగారిచే స్థాపించబడిన శ్రీరామనాథ్రావు ప్రథమవార్షికోత్సవము యేప్రియల్ 12 వ తేదీ జరుపెనని తెలియుచున్నది.

ఆ రోజుననే శ్రీ వేమనజయంతి యున్నూ, కృష్ణాజిల్లా రెడ్డి మహాజన సభయున్నూ, కూడా జరిపెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

యం. యస్. యం. రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లీషులో యిచ్చిన కాపీలేటు కాలమిది)

1935 సంవత్సరము ఏప్రియల్ 1 న జేసి లగాయతు యం. యస్. యం. రైల్వే డ్రెయిన్ సర్వీసుయొక్క టైముల్లో కొన్ని మార్పులు చేయబడియున్నవి. రైల్వే లైనులోని బ్రాడ్ గేజ్ యొక్క శుభ్రమైన మార్పులు ప్రజలకు తెలియుటకుగాను దిగువ నుటంకింపబడియున్నవి.

ఈ మార్పుల వివరములు టైంటేబిలు పుస్తకములలో చూచుకొనవచ్చును. సదరు పుస్తకములు ఈ వెలాఖరున స్టేషనులయ్ అమ్మబడును.

మద్రాసు పరిసరములు

1. 69 నెంబరు త్రివెల్లూరు పాసెంజరు (ప్రతిరోజు) మద్రాసునుండి ఉదయము 8-15 నిమిషములకు బదులు 8 22 నిమిషములకు బయలుదేరి, విల్లివాకము 8-40 నిమిషములకు బదులు 8-47 నిమిషములకు చేరును. ఇప్పటివలెనే అచటనుండి తిరిగి 8 లో నిమిషములకు బయలుదేరి తరువాతి స్టేషనులవి మామూలు ప్రకారము నడచును.

2. నెం. 103 రు లోకల్ పాసెంజరు (ఆదివారములప్ప) రాయపురమునుండి ఉదయము 9-28 నిమిషములకు బదులు 9-25 నిమిషములకు బయలుదేరి, విల్లివాకము 9-55 నిమిషములకు బదులు 9-50 నిమిషములకు చేరును.

3. నెం. 86రు తిరువళ్ళూరు పాసెంజరు (ప్రతిరోజు) తిరువళ్ళూరునుండి ఉదయము 6-43 నిమిషములకు బదులు 6-30 నిమిషములకు బయలుదేరి మద్రాసు 6-50 నిమిషములకు బదులు 6-42 నిమిషములకు చేరును.

(4) నెం. 132రు తిరువళ్ళూరు పాసెంజరు (ప్రతిరోజు) తిరువళ్ళూరునుండి యిప్పటివలెనే ఉదయము 6-30 నిమిషములకుబయలుదేరి మద్రాసు 7-40 నిమిషములకు బదులు 7-38 నిమిషములకు చేరును.

(5) నెం. 100రు తిరువళ్ళూరు పాసెంజరు (ప్రతిరోజు) తిరువళ్ళూరు నుండి ఉదయము 9-10 నిమిషములకు బదులు 9-15 నిమిషములకు బయలుదేరి, మద్రాసు 10-20 నిమిషములకు బదులు 10-28 నిమిషములకు చేరును.

(6) నెం 90 రు లోకల్ పాసెంజరు (ఆదివారములప్ప) విల్లివాకమునుండి ఉదయము 9-26 నిమిషములకు బదులు 9-20 నిమిషములకు బయలుదేరి, మద్రాసుదీది 9-50 నిమిషములకు బదులు 9-45 నిమిషములకు చేరును.

(7) నెం 53 రు లోకల్ పాసెంజరు (ఆదివారములప్ప) విల్లివాకమునుండి ఉదయము 9-20 నిమిషములకు బదులు 9-30 నిమిషములకు బయలుదేరి, మద్రాసు 9-48 నిమిషములకు బదులు 9-55 నిమిషములకు చేరును.

(8) నెం 62 రు లోకల్ పాసెంజరు (ప్రతిరోజు) రాయపురమునుండి పునదయము 9-35 నిమిషములకుబదులు 9-40 నిమిషములకు బయలుదేరి, మద్రాసు 9 55 నిమిషములకు బదులు 9.48 నిమిషములకు చేరును.

(9) నెం 60 రు గుమ్మిడిపూడి లోకల్ పాసెంజరు (ఆదివారములప్ప) గుమ్మిడిపూడి నుండి ఉదయము 8 గంటలకు బదులు 7-50 నిమిషములకు బయలుదేరి, రాయపురము 9-37 నిమిషములకుబదులు 9-33 నిమిషములకు చేరును.

(10) నెం 66 రు పొన్నేరి లోకల్ పాసెంజరు (ప్రతిరోజున) పొన్నేరినుండియిప్పటివలెనే రాత్రి 7-40 నిమిషములకు బయలుదేరి రాయపురము రాత్రి 8-55 నిమిషములకు బదులు 9. గంటలకు చేరును.

నార్తు యాస్టులైను

డౌన్ ట్రెయిన్ మార్పులు

1. నెం 3 రు గ్రాండ్ ట్రంకు యెక్స్‌ప్రెస్ మద్రాసునుండి ఉదయము 8-40 నిమిషములకు బదులు 8-55 నిమిషములకు బయలుదేరి బెజవాడ సాయంత్రము 5-5 నిమిషములకు బదులు 5-10 నిమిషములకు చేరును. ఈ ట్రెయిను వాయుడుపేట స్టేషన్‌వద్దగూడ ఆగును.

(2) నెం 31 రు వాల్తేరు పాసెంజరు మద్రాసునుండి ఉదయము 8-50 నిమిషములకు బదులు 9-5 నిమిషములకు బయలుదేరి వాల్తేరు మరునాడు ఉదయము 9-45 నిమిషములకు బదులు 9-40 నిమిషములకు చేరును.

(3) ఒక క్రొత్త లోకల్ పాసెంజరు నెం 311 రు సూలూరుపేటనుండి ఉదయము 8 గంటలకు బయలుదేరి జుడూరు 9-15 నిమిషములకు చేరును.

(4) ఒక క్రొత్త క్రూ పాసెంజరు నెం 368 రు నరసాపురమునుండి ఉదయము 7-20 నిమిషములకు బయలుదేరి నిడదవోలు 10-15 నిమిషములకు చేరును. అచటినుండి 10-18 నిమిషములకు బయలుదేరి రాజమండ్రి 11-5 నిమిషములకు చేరును.

అప్ ట్రెయిన్ మార్పులు

(1) నెం 2 రు కలకత్తా మెయిలు వాల్తేరునుండి ఎప్పటివలెనే మధ్యాహ్నము 1-52 నిమిషములకు బదులు దేరి మద్రాసు ఉదయము 8-35 నిమిషములకు బదులు 7-45 నిమిషములకు చేరును. ఈ బండి పూర్వపు స్టేషనుకన్నా అరగంట ఆగును. ఉదయం రాజమండ్రి పొన్నేరి స్టేషనులో బదులు చేక్ బ్రిడ్జివద్ద యేర్పాటు చేయబడును.

(2) నెం 4 రు గ్రాండ్ ట్రంకు యెక్స్‌ప్రెస్ బెజవాడనుండి యిప్పటివలెనే ఉదయము 8 గంటలకు బయలుదేరి మద్రాసు సాయంత్రము 4-8 నిమిషములకు బదులు 4-20 నిమిషములకు చేరును.

(3) నెం 30 రు కావలి పాసెంజరు కావలి నుండి ఉదయము 7-40 నిమిషములకు బయలుదేరి గూడూరు యిప్పటివలెనే 10-15 నిమిషములకు చేరును. ఈ బండి నెం 154 రుకు బదులుగా నచటినుండి సూలూరుపేట పోయి మదరాసుకు మధ్యాహ్నము 2-45 నిమిషములకు చేరును.

(4) సూలూరుపేటనుండి ఉదయము 11 గంటలకు బయలుదేరి మధ్యాహ్నము 1-45 నిమిషములకు చేరు నెం 154 రు. సూలూరుపేట లోకల్ పాసెంజరు రద్దుచేయబడును.

(5) క్రొత్తగా ఒక త్రూ పాసెంజరు నెం. 866 రు రాజమండ్రినుండి సాయంత్రము 5 గంటలకు బయలుదేరి నిడదవోలు 5 50 నిమిషములకు చేరును. అచటినుండి 5-53 నిమిషములకు బయలుదేరి నరసాపూరు 8-45 నిమిషములకు చేరును.

నార్తువెస్టులైను

డౌన్ ట్రెయిన్ మార్పులు

(1) నెం 5 రు మద్రాసు—బొంబాయి మెయిలు జక్కలచెరువు వద్ద ఆగదు.

(2) నెం. 21 రు మద్రాసు—బాంబేయెక్స్‌ప్రెస్ కుప్‌గాల్ వద్ద ఆగదు.

(3) నెం. 297 రు మిక్స్‌డ్ బండి గుత్తినుండి ఉదయము 9-30 నిమిషములకు బదులు 10.40 నిమిషములకు బయలుదేరి రాయచూరు రాత్రి 7 గంటలకు బదులు 8-20 నిమిషములకు చేరును.

అప్ ట్రెయిన్ మార్పులు

(1) నెం 6 రు బాంబే—మద్రాసు మెయిలు జక్కల చెరువువద్ద ఆగదు.

సౌత్ వెస్టులైను

మార్పులు (కే. జి. యఫ్. బ్రాంచి)

1. క్రొత్తగా ఒక పాసెంజరు నెం 267 రు బారింగపేటనుండి రాత్రి 10-50 నిమిషములకు బయలుదేరి మరికుప్పం 11-30 నిమిషములకు చేరును.

2. క్రొత్తగా ఒక పాసెంజరు నెం 238 రు మరికుప్పంనుండి ఉదయము 8-20 నిమిషములకు బయలుదేరి బారింగపేట 4-10 నిమిషములకు చేరును.

భారత శాసనసభ

సివిల్ వైమానికశాఖకు 92 లక్షలు

అధ్యక్షుని వోటుతో సప్లిమెంటరీ గ్రాంటు ఆమోదింపబడుట

(మా ప్రత్యేకవిలేఖరి)

పూసా ఇన్‌స్టిట్యూట్ మార్పు

క్రొత్తఢిల్లీ, మార్చి 28:—

ఈనాటి (1934-35 ఆర్థికసంవత్సరపు) నిలువనుండి పూసా ఇన్‌స్టిట్యూట్‌ను పూసానుండి ఢిల్లీకి మార్చుటకు 8రు లక్షలను వెచ్చించు ప్రభుత్వమూహనను, అసెంబ్లీ 20 మంది అధికసంఖ్యాకులతో నిరాకరించుట ప్రభుత్వవిధానములకు ఆశ్చర్యము కలుగచేసెను. రాత్రియంతయూ ప్రభుత్వపక్షమున వోటుచేయుదనెనని వారు ప్రబోధించుచుండిరి. కాని వారాశయత్నములక్కరకురాలేదు.

ఈ ప్రభుత్వసూచనకు ప్రతికూలముగా వోటు చేసినవారిలో భిన్నాభిప్రాయులు గలరు. వారిలో కొంతమంది పూసాసంస్థకు, పూసానుండి ఢిల్లీకి మార్చుట కిష్టములేదు. మిత్రులగారికి సుకొంద రికి ఢిల్లికి మార్చుట ఇష్టమేగాని, మార్చుట కగు ఖర్చును, ఈ సంవత్సరపు నిల్వలోనుండికాక, మూలధనము (క్యాపిటల్)నుండియే ఖర్చుచేయలెను. ఈవత్సరపు నిల్వలు వ్యయపరచ, ఆమొత్తము వరకు ప్రజలపై పన్నులు తగ్గించవలెనియు అభిప్రాయము.

సర్ జేమ్స్ గ్రిగ్గుగారికి సూచన నచ్చలేదు. పైసేంటిమెంటులలో చేర్చబడుటకై, ఈఏటిమార్పులు ప్రత్యేకించి యుండలేదు గావున పన్నుల తగ్గించుట కుపయోగింపవలెనియు, బుణము గైకొనవలసిన అవసరము లేకుండునట్లు కొంతమొత్తముదాచియుంచునిధిమీందు దీనిచేర్చుటకే వీలుపడని వారు చెప్పిరి. అసెంబ్లీసభ్యుల కెవ్వరికిని ఇట్లు జరుగుట ఇష్టములేదు.

ప్రభుత్వమువారు ఇష్టము రెండువిధముల ప్రవర్తింపవచ్చును. నిల్వలోనుండి ఖర్చుపెట్టుటకై కోరినగ్రాంటును, మూలధనములోనుండి ఖర్చుపెట్టవలెనను అభిప్రాయముతో అసెంబ్లీవారు నిరాకరించుటవల్లక్యపెట్టక వైస్రాయిగ్రాంటును పునరుద్ధరింపవచ్చును. అట్లు చేయునియెడల గ్రిగ్గుగారు వివరించినప్రకారము మూలధనమునుండి ఖర్చుచేసి బుణదాతలార్థ మను నిధియందు, ఇంతవరకు నిల్వ ఖర్చుపెట్టబడక మిగిలిన 36 లక్షలను చేర్చెదరు.

ఇట్టిచర్య గైకొనుచోట ఇంకను బహుశః ప్రభుత్వమువారుగూడ నిర్ణయించి యుండరు. కావున వూహలుచేయుట దుస్సాధ్యము.

ఇండియా-బర్మా ఆర్థికవిచారణసంఘము

నేడు అసెంబ్లీలో మరియొక గొప్పవిషయము జరిగెను. ఇండియా బర్మా ఆర్థికసంబంధము అను గూర్చి విచారణ చేయుచున్న సంఘము యొక్క నివేదిక తయారై, సంఘసభ్యులు సంతకముకూడ యొనరించిరిరి. సర్ జేమ్స్ గ్రిగ్గుగారు హఠాత్తుగా సభలో ప్రకటించిరి. సభ్యులకు ఆశ్చర్యకరము కలిగెను. ఈవార్త ఇదివరకే ఇండియా కార్యాలయమునకు చేరెను. కాని ఆర్థిక సభ్యుని కిప్పటివరకు తెలియలేదు! ఈ విచారణ సంఘమునుగూర్చి అసెంబ్లీ చర్చించునపుడే ఈ కలుగు చెప్పి అచర్చ నిషిద్ధపరిచెను, ఎంతో కాలము వృథాకాకుండెడి పని భూలాభాయి దేశాయి గారు తెలిపించి, నీలిలుస్వామి ఉద్యోగస్థులు పెద్ద జీతములను గొనుచు ఇంత సక్కగా వ్యవహారములు సలుపుచున్నారని ఆక్షేపించిరి.

అడ్జర్నమెంటు ప్రతిపాదనలు

ప్రభుత్వము వారు చెప్పినదానితో ఏకీభవించి అధ్యక్షులు ఇద్దరు సభ్యుల అడ్జర్నమెంటు ప్రతిపాదనలను చర్చిస్తరానీయకనిషేధించిరి. అసెంబ్లీ సభ్యులను సరిరంగి రహస్యవిషయములు ప్రభుత్వమువారు తెలియరు చేయించుట క్రొత్తపద్ధతి గాదనియు, అసెంబ్లీ పుట్టినప్పటినుండియు గలవాడుకేయని సర్కారు గారు జవాబుచెప్పిరి. జా. పా. క. నిషేధక చర్చలపై ఇండియా ప్రభుత్వము స్థిరీకరించుకొన్న అభిప్రాయమును విమర్శించు అడ్జర్నమెంటుప్రతిపాదనపై చర్చజరుగుట, జా. పా. క. నిషేధకపై మరలచర్చ జరుగుటయే అని సర్కార్ గారు చెప్పిరి. అధ్యక్షులువారితో నేకీభవించిరి. ప్రతికూలవర్గమువారి నిర్ణయములవలన నిరుత్సాహులు కాలేదు. పీటిమీద నిండుచర్చ జరుగవలెనని వారి అభిప్రాయమును కాదు. పై అంశముల పై అసమ్మతికలదని తెలియజరచుటే వారి యుద్దేశ్యము. అధ్యక్షునిర్ణయము లంయనవల వారిని కలవరపెట్టలేదు. అదిగాక అడ్జర్నమెంటు ప్రతిపాదనలతోను వాటిపై దీర్ఘచర్చతోను వారి ప్రాణమును విసిగిరది.

పై ఏటి ఆర్థిక బిల్లుపై చర్చ

ఆర్థికబిల్లుపైచర్చ ఎట్లుండునో అని చాలమంది ఉత్సుకులై యున్నారు. పూసాసంస్థ మార్పుకు సంబంధించిన అంశము విషయమున అనధికారయూరోపియులు, ప్రతికూలవర్గముతో కలిసి వోటుచేయుటచూడ, ఈ ఏటినిల్వను పురస్కరించుకొని ఆదాయపు పన్ను, ఉప్పు పన్ను, తపాలా రేట్లు తగ్గింపవలెనను ప్రతికూలవర్గమువారి ప్రతిపాదనలు నెగ్గననితలపనవకాశము కలదు.

గోధుమ బియ్యము పన్నులబిల్లు

గోధుమపైనను, బియ్యముపైనను, పన్నులకు సంబంధించిన బిల్లుపైచర్చ ఈనెల 30 వ తేదీ జరిగి ఆరోజునే పూర్తి కావలెననియు అట్లయిన పై ఆర్థిక సంవత్సరము మొదలను ఏప్రిలు 1 వ తేది నుండి చట్టముగా అమలుజరుప వీలుండుననియు ప్రతికూలవర్గమువారు ప్రభుత్వమున కరిగించిరి.

విమానముల అభివృద్ధిచేయుటకు 1 కోటి

పూసాసంస్థ మార్పువిషయమున జరిగినచర్చలో నిల్వలోనుండి, ఖర్చుపెట్టకూడదన్న మొత్తము ఏదానిల్వలోనికి చేయనని స్పష్టమగుటవలన ఇండియాలో సైనికమునకు కాక యితర ప్రయోజనములకు విమానములను అభివృద్ధి చేయుటకు నిల్వలోనుండి కోటి రూపాయలను నిరాకరించుటకు జిన్నాగారు వెనుదీసిరి. గ్రాంటును కనుకూలముగా వోటుచేసిరి. కోవాస్జీ జహాంగీరు గారును, కొద్దిమంది ఇండిపెండెంట్లును ప్రతికూలవర్గమువారితో గ్రాంటుకు విరుద్ధముగా వోటుచేసిరి. అనుకూల ప్రతికూల వోట్లు సరిసమాన సంఖ్యగా నేర్పడుటవలన, అధ్యక్షులు తమ కాస్టింగు వోటును అనుకూలుల తరఫున చేలాయించి గ్రాంటు అంగీకరింపబడునట్లొనరించిరి.

గ్రాంటుకు ప్రతికూలురగు శాంతసింగు, పంతుగార్లు ఈ విమానములను సృష్టించుట బ్రిటిషువారి సొకర్యార్థమే నని తమ అభిప్రాయమును వెల్లడించిరి.

(అసోసియేటెడ్ ప్రెస్)

ఢిల్లీ, మార్చి 28:—

భారత శాసనసభలో సివిల్ వైమానికదళ శాఖకు సర్ జేమ్స్ గ్రిగ్గుగారు 92 లక్షల 57 వేల రూపాయలు కోరిరి. వైమానికదళముల నేర్పరుచుపద్ధతి ఆర్థిక స్థాయిసంఘముచే నామోదింపబడియుండునని ఆయన చెప్పెను. కాని ఈపద్ధతులను భారత శాసనసభవారు అంగీకరించి యుండలేదు. మొదట పెట్టుబడినుండి ఖర్చుపెట్ట సంకల్పింపబడి యుండెను. కాని యిప్పుడు రెవెన్యూ మిగుళ్లనుండి ఈఖర్చు చేయ సంకల్పింపబడు చున్నది. పెట్టుబడినుండి యిందుకు ద్రవ్యము ఖర్చుపెట్టుచో తగిన ప్రతిఫలమువచ్చు నవకాశములు లేకపోవుటవలన రెవెన్యూమిగుళ్లలో పీలైనంత ఖర్చుపెట్ట తామ సంకల్పించుచున్నారు. ఈసూచన అంగీకరింపబడనిచో మొత్తము బుణవిముక్తికి వినియోగింపబడగలదని ఆయన చెప్పెను.

ఈగ్రాంటు సవరణ నిబంధనక్రిందికి రాదనియు, ఆక్రమ మనియు సత్యమూర్తిగారు అభ్యంతరము తెలిపిరి. గత సంవత్సరములో ప్రారంభింపని క్రొత్తఖర్చు దీనిలోనే యున్నదని ఆయన అడిగెను.

సత్యమూర్తిగారి అభ్యంతరము విషయమై నిర్ణయము గావించుట కష్టమనియు, కాని ప్రస్తుతము తాను గ్రాంటు క్రమముకాదని నిర్ణయింపజాలదనియు అధ్యక్షుడు చెప్పెను.

గ్రాంటు రూపాయి చేయవలెనను ప్రతిపాదనము

గ్రాంటు రూపాయి చేయవలెనని తరువాత పండిత గోవిందవల్లభ పంతుగారు చెప్పిరి. ఈ గొప్ప మొత్తము తపాలాఖర్చులో తగ్గించుటకు గాని, రాబడి పన్నుభారమును తగ్గించుటకుగాని వినియోగింపవచ్చును. బిరోపీయపార్టీవారు ప్రభుత్వసహచనకు వ్యతిరేకముగా వోటుచేసి సర్ చార్జీలను సభవారు తీసివేయుటకు సహాయపడుదురు గాకయని పంతుగారు కోరిరి.

శాంతసింగుగారు

గత 8 సంవత్సరములలో సివిల్ వైమానికదళ నిర్మాణాభివృద్ధులకు ప్రభుత్వమువారేమి చేసిరని శాంతసింగుగారడిగిరి. సర్ చేసిల్ బ్రాకెట్లుగా వాగ్దానము సవరించి రూపాయపెట్టుబడితో యేకంపెనీయైన స్థాపింపబడెనా? అట్లు యేర్పరుపబడిన కంపెనీలలో భారతదేశీయులకు డైరెక్టరులు హెచ్చుగా నుండిరాయని ఆయనయడిగెను. ఇట్టి కంపెనీ లేమైనన్నచో ప్రభుత్వము వారు వానికి సహాయము చేసిరా? భారతీయులకు వైమానికశిక్షణ మొసంగబడెనా?

సర్ హెన్రీగిడ్నీగారు

సివిల్ వైమానికశాఖ గ్రాంటు భారతదేశమున కత్యంతోపయోక్తము, దేశాభివృద్ధికరమును నగుటచే దానిని సభవారు మంజూరు చేయవలసినదని సర్ హెన్రీగిడ్నీగారు కోరిరి. భారతీయులకు వైమానికశిక్షణ మొసంగుటకు ఈమొత్తము తోడ్పడును. వైమానిక యానమును అభివృద్ధిచేయుటకు ప్రభుత్వమువారే యీమొత్తమును ప్రత్యేకించియుండె శాసనసభవారు నిరాకరింపదనునా యని గిడ్నీగారడిగిరి.

సత్యమూర్తిగారు

ఈమొత్తములో 53½ లక్షలు ప్రస్తుతము సంకల్పించుచున్న ఖర్చులకును 39 లక్షలు ముందు చేయదలచుకొన్న పనులకును అని సత్యమూర్తిగారు చెప్పిరి ప్రభుత్వసభ్యుని లెవరింపుల విషయమై చెప్పుచు యేనిబంధనల ననుసరించి మొత్తము బుణవిముక్తి నిధికి చేర్చబడునని ఆయన యడిగెను.

సర్ కాస్జీజహాంగీరు

భారతదేశములో వైమానికయానము అభివృద్ధినొందవలసినచో గ్రాంటు అవసరమేయని సర్ కాస్జీజహాంగీరుగారు చెప్పిరి. కాని ఆదాయ వనరుల నుయింగుకు వినియోగించుట సరియైనదికాదని ఆయన యనెను. ఈమొత్తము బుణవిముక్తి నిధిలో చేర్చడమును బడ్జెటులో ఆర్థికఖర్చుగోటును మాత్రమే మూపగలదనియు, బుణవిముక్తినిధి హెచ్చుటచేత భారతదేశముయొక్క పరపతి కేమియు భంగము వాటిల్లదనియు ఆయన చెప్పెను.

సర్ ఫ్రాంక్ నాయిస్‌గారు

ఇందుకై ఆదాయమునుండియే ఖర్చుపెట్టుట మొదటినుండియు తమ యుద్దేశ్యమై యుండెనని యు, కాని అంతర్జాతీయ బుణములు తీర్చవలసి యుండుటవలనను, నవ్వయము చాలకపోవుటవలనను పెట్టుబడినుండి ఖర్చుపెట్టుటకు తాము ఇండియా మంత్రి యంగీకారము పొందరనియు సర్ ఫ్రాంక్ నాయిస్ గారు చెప్పిరి. ఇప్పుడు రెవెన్యూ మిగుళ్లనుండి ఈ ఖర్చు చేయు నీలగుట సంతోషదాయకము. ఇది దేశాభివృద్ధికరమగు సూచన. నిరుద్యోగసమస్యనుకూడ పరిష్కరించుట కది తోడ్పడును. శాంతసింగుగారి యుపన్యాసము తమకు న్యాయము చేయుటలేదని నాయిస్‌గారనిరి. భారతదేశములో నేర్పరుపబడిన మూడు కంపెనీలు రూపాయ పెట్టుబడులు అనగా దేశీయపెట్టుబడి ధనముతో నిర్వహింపబడుచున్నవనియు, వానిలో డైరెక్టరులు హెచ్చుగా భారతీయులుగా నుండిరనియు నాయిస్‌గారనిరి. ఇతరదేశములలో భారతీయులను తరీదు చేయుటకు ప్రభుత్వమువారు దాదాపు 50 వేలు ఖర్చుపెట్టి యుండిరి. 450 మంది వైమానికులను తయారుచేయు సంస్థలకు ధనసహాయము గావించి యుండెను. కంపెనీలలో భారతీయులను డైరెక్టరులు హెచ్చునట్లు ప్రభుత్వమువారు ప్రయత్నించుచుండిరి.

సప్లిమెంటరీగ్రాంటు మూలకముగా గాక తీర్మానరూపమున ప్రభుత్వమువారు ఈగ్రాంటు యెందుకు కోరలేదని జిన్నాగారడిగిరి.

ఈ పద్ధతియే పూర్వముగూడ అవలంబింపబడు చుండెనని సర్ ఫ్రాంకునాయిస్‌గారు చెప్పిరి.

గోవింద వల్లభపంతుగారు

ట్రాన్సు కాంటినెంటల్ కంపెనీలో పెట్టుబడి ధనమునం దధికభాగము విదేశీయులదని పండిత గోవిందవల్లభ పంతుగారు చెప్పిరి. సదరు కంపెనీ డైరెక్టరులు 7 గురిలో 4 గురు విదేశీయులచే నియమింపబడినవారు. నేవనల్ ఎయిర్ వేసు కంపెనీవిషయమై ప్రస్తావించుచు క్లైర్ ఇంజనీరింగు కంపెనీకే బాధ్యులకు పెద్దమనుష్యులు. ఈకంపెనీని స్థాపించి యుండలేదాయని ఆయన యడిగెను. ఈకంపెనీ దివాలాయైనపుడు భారతీయుల కష్టార్జితము 21 లక్షలు బుగ్గిపారు కాలేదాయని ఆయన యడిగెను. అదిగాక ఒకేపనికి భారతీయులకంటె ఆంగ్లేయులకు యిబ్బడిజీతము లివ్వబడుచుండెనని గూడ ఆయన చెప్పెను.

వోటింగు

పండిత పంతుగారు కోత తీర్మానము నుపసంహరించుకొనిరి.

అసలు గ్రాంటుపై వోటుజరుగగా 57 గురు అనుకూలముగాను 57 గురు ప్రతికూలముగాను వోటుచేసిరి. అధ్యక్షుడు ప్రభుత్వమువారితో వోటుచేయుటచేత గ్రాంటు ఆమోదింపబడెను.

వోటింగు వివరములు

ఈక్రింది 57 గురు ప్రభుత్వపక్షమున వోటు చేసిరి:— జేమ్సు, ఇబ్రహీం, జాఫర్, జిన్నా, హరూన్, హుస్సేన్, హిదాయతుల్లా, జ్జమోడీ, మోడీ, మార్టన్, లిండ్సే, మిల్లిగన్, రాస్వెస్కాట్, విజయనగరమ్ కుమారరాజా, సైరాంగ్, గయాజుద్దీన్, సామెన్, సిద్దిక్ అలీఖాన్, చూటినుచౌదరీ, హకెన్ హాల్, భాగ్‌చంద్ సోనీగారలును, ప్రభుత్వోద్యోగీయులు ప్రభుత్వనియోజిత అనధికార సభ్యులు 13.

పారిశ్రామిక శాఖ గ్రాంటు

పారిశ్రామిక శాఖకై సర్ ఫ్రాంక్ నాయిస్ గారు గ్రాంటు కోరినప్పుడు చేతివుగ్గులచేతనే యభివృద్ధిచేయుటకై ప్రత్యేకింపబడిన మొత్తములో ఢిల్లీ వంటి ముఖ్య ప్రదేశములలో చేతివుగ్గులపై తయారైన సరకులను భాండారము యేర్పరుపబడుటకు శోధనమని ప్రొఫెసర్ రంగాగారు చెప్పిరి రాష్ట్రములకు ప్రత్యేకింపబడిన ధనమును ఖర్చుపెట్టులలో చేతిమగ్గముల చేతగాడ్ర అభిప్రాయము కనుగొనబడవలెనని ఆయనకోరెను. భారత ప్రభుత్వమువారు కొంత అధికారముంచుకొనినగానీ గ్రాంటు సరిగా ఖర్చుపెట్టబడదని ఆయన చెప్పెను.

సర్ ఫ్రాంక్ నాయిస్‌గారు

రాష్ట్రీయులకును రాష్ట్రీయులకును అనేక తారతమ్యము లున్నప్పుడు అన్నిరాష్ట్రములలోను ఒకేపద్ధతి నవలంబించుట యెంతో కష్టమౌనని సర్ ఫ్రాంక్ నాయిస్ గారు స్పష్టము చేసిరి. రాష్ట్రీయప్రభుత్వముల చేతులు కట్టి వేయకయిందువిషయమై వారికి కొంత స్వాతంత్ర్యమొసంగుట ఉచితము. ప్రతిసంవత్సరము పారిశ్రామిక సభ్యవారు సంగతి సందర్భములను సింహావలోకనము చేయుచుండుటవలన రాష్ట్రీయ ప్రభుత్వములపై అధికారము తప్పక ఉండును. ఢిల్లీవంటి ప్రదేశములలో వస్తువిక్రయ భాండారమును యేర్పరచుట ఉచితముకాదేమో యని ఆయనచెప్పెను. కాని తయారయిన వస్తువులను అమ్మించుట మాత్రము అవసరమని ఆయన చెప్పెను. గ్రాంటు ఆమోదింపబడెను.

పూసాపరిశోధనాలయమునకు గ్రాంటు

36 లక్షల రూపాయలు నిరాకరింపబడుట

పూసానుండి మార్చబడిన తరువాత ఢిల్లీలో నేర్పరుపబడనున్న పరిశోధనాలయ గ్రాంటు విషయమై నిన్న జరిగిన చర్చ తిరిగి నేడు సాగింపబడెను.

నిన్న ముగింపకుండ అవిచేసిన ఉపన్యాసమును బాజ్‌పాయ్‌గారు సాగించుచు పూసాపరిశోధనాలయము యేర్పరుపబడిన లగాయతు అనేక రాష్ట్రములవారు స్వయముగా పరిశోధనల నెట్లు గావించుచున్నది, లయిల్‌పూరు కాన్పూరు, కొయంబత్తూరు మున్నగు ప్రదేశములలో పరిశోధనల నెట్లు జరిపించుచున్నది వివరించెను. పరిశోధనాలయమును ఢిల్లీకి మార్చుట విజ్ఞానిక సంబంధమై ఆలోచనలవలన గాదు. కావున పరిశోధనాలయమును ఢిల్లీకి మార్చుటచేత ఢిల్లీ విశ్వవిద్యాలయమువారి పరిశోధనలు మరుగు పరచబడునని పండిత పంతుగారు చెప్పిన మాటలు నిజముకావు. భూకంపమైన తరువాత ఢిల్లీలో వ్యవసాయ శాఖాధికారులు సభచేసి పరిశోధనాలయమును ఢిల్లీకి మార్చుట లాభదాయకమని చెప్పిరి. వివిధ రాష్ట్రములలో వ్యవసాయ పరిశోధనమును సమన్వయము చేయవలసి నట్టయినను, ఖర్చులు తగ్గవలసి నట్టయినను పరిశోధనాలయమును మార్చుట యవసరమని వారు చెప్పిరి.

పూసాయందలి భవనము లేమగునని జిన్నాగారడిగిరి.

భూకంపములో పరిశోధన పరికరములు కలభవనములు నాశమగుటవలన పరిశోధన ఆగిపోయినదని బాజ్‌పాయ్‌గారు చెప్పిరి. కాని వృక్షశాస్త్రమునకు సంబంధించినశాఖ పూసాలోనే యుండుటవలన పైరుల విషయమై పరిశోధన అచ్చటనే చేయబడును. సభవారిదివరకుచేసిన నిర్ణయమును, ఆర్థిక స్థాయిసంఘమువారు చేసిన నిర్ణయమును సభవారు మార్చవద్దని బాజ్‌పాయిగారు కోరిరి.

పండిత పంతుగారి ప్రతిపాదనమును సభవారు ఆమోదించుచో నేమగునని మార్గన్ గారడిగిరి.

ఢిల్లీలో నేర్పరుపబడుచున్న పరిశోధనాలయమునకై అదాయపు మిగుళ్లు వినియోగింపబడవని అధ్యక్షుడు చెప్పెను.

ఢిల్లీకి పరిశోధనాలయమును మార్చుటకు సర్ కాస్జీజహాంగీరుగారు అభ్యంతరము చెప్పలేదు. కాని పెట్టుబడిధనమునుండిగాక రెవెన్యూ లీకులనుండి ఆద్రవ్యము ఖర్చుపెట్టుటకు ఆయన అభ్యంతరము తెలిపెను.

ప్రతిపాదనని యుద్దేశ్యము కనుగొనిన తరువాత సమస్య పరిష్కరింపబడదగునని జేమ్సుగారనిరి. పంతుగారి సంకల్పమేమని జేమ్సు జిన్నా మున్నగువారుగూడ నడిగిరి.

పరిశోధనాలయము ఢిల్లీకి మార్చుటయేతనకు యిష్టము లేదని పంతుగారనిరి. (నినదు వినుడు)

పరిశోధనాలయమునకు కోరబడిన మొత్తము నిరాకరింపబడుచో ఆమొత్తము బుణవిముక్తినిధికి జమ చేయబడునని సర్ జేమ్సుగ్రిగ్గుగారు సభవారిని హెచ్చరించిరి.

పరిశోధనాలయమును పూసాకు మార్చుటకు జిన్నాగారు అభ్యంతరము చెప్పలేదు. కాని ఆదాయపు మిగుళ్లనుండి పరిశోధనాలయమునకై ఖర్చుపెట్టుటకు ఆయన అయిష్టము తెలిపెను.

పంతుగారి ప్రతిపాదనము ఆమోదింపబడుచో ఢిల్లీలో నేర్పరుపబడనున్న పరిశోధనాలయమునకై అదాయమిగుళ్లు వినియోగింపబడ జాలవని అర్థమగునని అధ్యక్షుడు చెప్పెను. అప్పుడు ప్రభుత్వము వారేమిచేయుదురను విషయమువెరు.

పంతుగారి ప్రతిపాదనము వీగిపోవుట

గ్రాంటును ఒక రూపాయ చేయవలసినదని పండిత పంతులుగారు గావించిన ప్రతిపాదనము వోటు స్వీకారానవకాశములేకయె నిరాకరింపబడెను.

గ్రిగ్గుగారు ప్రతిపాదనము నిరాకరింపబడుట

రెవెన్యూ మిగులునుండి 36 లక్షల రూపాయలను పూసా పరిశోధనాలయమునకు వినియోగిం

ఫెడరేషను, సంస్థానములు

మైసూరు కాలేజి ప్రొఫెసరు వి. ఎల్. డీసూజాగారి యుపన్యాసము

బెంగుళూరు, మార్చి 25:—

మహారాజాస్ కాలేజి ఎకనామిక్స్ ప్రొఫెసరు వి. ఎల్. డీసూజాగారు మైసూరు సివిలు సెర్వీసెస్ అసోసియేషను రెండుట నుపన్యసించుచు, సంస్థానములకును బ్రిటిషు ఇండియాకును సాంఘికార్థిక సంబంధములన్నియును పరిష్కృతమగుటకు ఫెడరేషను ఒక్కటే మార్గమని తెలిపిరి. సంస్థానములు వైదగ్ధిక్యమునను రాజకీయమునను, బ్రిటిషు యిండియానుండి వేరుగ నుండవచ్చును. కాని, ఆర్థికముగ అన్నియు నొక్కటిగ కలిసియుండక తప్పదు. సంస్థానములకును బ్రిటిషు యిండియాకును మధ్యగల ఆర్థిక సంబంధములను బట్టి, రెండు సంకలసి నిలువబడవలెను, లేదా రెండును కలిసి పడిపోవలెను" అనిరి.

వాణిజ్యమిశ్రమ, వాణిజ్య వ్యవహారములందు బ్రిటిషు ఇండియాయొక్క తీర్మానములు సంస్థానములమీదను, సంస్థానములయొక్క తీర్మానములు బ్రిటిషు ఇండియామీదను, ఫలము గలిగింపక తప్పదు. ఇందుకు దృష్టాంతముగ నిటీవల బ్రిటిషు ఇండియాయొక్క రిజర్వ్యా సంకపు విధానము వలన పరోక్షముగ సంస్థానప్రజలమీద 5.85 కోట్లవరకు పన్నుభారము పడినది. దాని అర్థమేమనగా, భారతదేశ ప్రజలలో సైదర భాగము తిక్కిన భాగమునకు ఆర్థికముగ లోబడి యున్నది. భారతదేశము యొక్క యీ రెండు భాగములకును మధ్య నుదయించుచుండు ఆర్థిక సమస్యలు పరిష్కరింపబడుటకు ఫెడరేషను ఒక్కటే మార్గము. ఫెడరేషను అనగా రాజకీయముగ వేరువేరుగనున్న భాగములను కొన్ని సామాన్యోద్దేశముల కొరకు ఒక్కటిగ కలపుట మాత్రమే కాదు. అట

కలకత్తా మేయరుమీది కేసు

వీణా సర్కారుసతిగారి సాక్ష్యము

ముద్దాయిపై నేరారోపణములు చేయబడుట

కలకత్తా, మార్చి 28:—

కలకత్తామేయరు నళినిరంజన సర్కారుగారి మీది కేసులో వీణా సర్కారు సతిగారు ప్రధాన సాక్షిగ నుండిరి. ఆమె కోర్టుపక్షమున సాక్ష్యము నిచ్చెను. ప్రధాన రాజధానిమేజిస్ట్రేటుగారు పరీక్షింపగా ఆమె యిట్లు తెలిపెను:—

ఫెన్నీ కళాశాలలోని ప్రమథనాథ సర్కారుగారిని 1929 వ సం॥ న వివాహ మాడితిని. ముద్దాయి నా తండ్రికి అన్నగా రగుదురు. నా తండ్రియొక్క తల్లియు, ముద్దాయియొక్క తల్లియు అక్కచెల్లెండ్రు. నే నెప్పుడును ముద్దాయితో చేరి దుష్ప్రవర్తనగలిగి యుండలేదు. ఆ మాటలన్నియు అసత్యము. నాభర్తకు నేను వ్రాసిన లేఖలను కోర్టులో జూపబడుటకు నాకలాటి అభ్యంతరముకూడ లేదు. ఆ లేఖల నన్నిటిని, కోర్టువారు శాంతముగ విహించి, పూర్తిగ జూడవలయునని యే నేను కోరుచున్నాను. కలకత్తా యూనివర్సిటీలో నేను పట్టభద్రురాల నైతిని. నా వయస్సు 24 సం॥లు. మా పెండ్లిప్రధానము మే మాసములో జరిగినది. వివాహమహోత్సవము అక్టోబరులో జరిగినది. నాయజమానుని ప్రవర్తననుగూర్చి కొంత తెలియవచ్చినందువల్ల యీ వివాహము నా కక్కరలేదని జూలై నెలలో నేను చెప్పియుంటిని. వివిధ సకలవిషయములను స్వయముగ తెలిపి నా సంశయములను తొలగించినందువల్ల ప్రమథనాథ సర్కారుగారినే వివాహమాడ నిశ్చయించితిని. నా వివాహమునకు బలాత్కార మేమియును లేదు. వివాహము జరిగిన వెనుక నా భర్తతోకూడ నేను కృష్ణనగరకు వెళ్లియుంటిని. అచ్చట ఒకవార ముంటిని. నా భర్త నన్ను తొందర జేయుచుండినను నేను వివాహమును జరుగనీయక త్రోసిపుచ్చుచుంటినని తెలుపబడిన విషయము పట్టికల్ల. 1933 వ సం॥ జూన్ నెలలో నా భర్తతోకూడ పోవుటకు నేనొల్లనైతినని తెలుపబడినసంగతికూడ పట్టికల్లయే. సామాన్యముగ సతీపతు లెట్లుసంచరింపవలెనో ఆ తీరుగనే నేను నాభర్తతో కలిసి నివసించుచుంటిని. ముద్దాయితో కలిసియుండ వద్దని నాభర్త నాతోయున్నదును అనియుండలేదు. ముద్దాయికి నేనెన్నడును లేఖలను వ్రాసియుండలేదు. నా కతడును ఎప్పుడు జాబులు పంపినదియు లేదు. ఇంటర్మీడియేటు పరీక్షయందు కృతార్థురాలనైన వెంటనే బి. ఏ. పరీక్షకు చదువుటకై నాభర్తయొక్క అనుమతిని బొందితిని. నేనే స్వయముగ డయస్సీసన్ కాలేజికి వెళ్లి ప్రవేశమును పొందగలిగితిని. మూడునెలలు గడచిన వెనుక ప్రయివేటు విద్యార్థినిగ నైతిని. ఇంటర్మీడియేటు పరీక్షకు జరుపుటకైన ఖర్చులన్నిటిని నాభర్తయే భరించెను. కాని బి. ఏ. పరీక్షకు అయినఖర్చులో కొంత భాగమును మాత్రమే వారు భరించిరి. నేను ప్రయివేటువిద్యార్థినిగ నయినప్పటినుండి నా విద్యకు అయినఖర్చులన్నిటిని నా తలద్రిగాశే భరించిరి.

1930 వ సం॥లో కొన్ని నెలలపాటు నేను జ్వరముతో అవస్థపడుచుంటిని. మరీచాటికైనను వెళ్లి కొంతకాల ముండునేని ఆజ్వరము తొలగగలదని వైద్యులు సలహానిచ్చిరి. నా పెద్దనాయన నళినిరంజన సర్కారుగారు ఢిల్లీకి వెళ్లుచుండెను. వారితోకూడ వెళ్లి వాతావరణ మార్పువల్ల ఆరోగ్యమును త్రోలు కొనుటకై నాభర్త యొక్క అనుమతిని తీగవార్తమూలమున బడసితిని. ఢిల్లీలో నుండినపుడు నాజాబులకు జవాబుగ వారమునకొకటిరెండుమార్లు నాభర్తయొద్దనుండి జాబులను పొందుచుంటిని. ఢిల్లీలో తానొంటరిగా నా పెద్దతండ్రిగారితో నున్నందులకు నా భర్త ఆ జాబులలో దేనిలోగాని ఆక్షేపించియుండ లేదు. అందులకు బదులుగ ఆరోగ్యమును కాపాడుకొనుటకై తగుశ్రద్ధను తీసుకొనుచుండుమని నాకు హితవొసగు చుండెడివారు నా భర్త. 1932 వ సం॥ మా బంధువులు వ్యాధిగ్రస్థులై యుండినందువల్ల ముద్దాయియొక్క మోటారు బండిన మేమునేకమారులు వాడుకొనవలసినట్లు తటస్థించెను. ఆ సం॥ రాంతమున నా యజమానుని వ్రాసియుత్తరము నన్ను చాల బాధించినది. నా తల్లిదండ్రుల మనస్సును చాల నొప్పించినది. అందుచేత నేను అతని వద్దకు వెళ్లుటకు అంగీకరింపనైతిని. అయినను భర్తతో వైరము పెట్టుకొనుట భార్యకు హితవు గాదని ఎంచి ఆ సం॥న నే అక్టోబరునెలలో నేను ఫెన్నీలో నుండిన నాభర్తవద్దకేగితిని. 1935 వ సం॥ ఏప్రిల్ నెలవరకునే నచ్చట నేయుంటిని. ఫెన్నీకి నేను వెళ్లినప్పుడు చూలాలినై యుంటినని తెలుపబడినట్టిమాట పర్యవసిద్ధమా.

మేజిస్ట్రేటుగారి ప్రశ్న:—నీ బిడ్డకు తాను తండ్రిగాడని నీభర్త చెప్పుచున్నాడు.

ప్రత్యుత్తరము:—ఆమాట అబద్ధము. ఆతడే ఆ బిడ్డయొక్క తండ్రి. ఫెన్నీలో ఫిబ్రవరినెలలో కొన్నాళ్లును, మార్చినెలలో కొన్నాళ్లును కొన్ని అంతరంగిక కారణములచే మేము ప్రత్యేకపు గదులందు నిదురించితిమి. చిత్తరంజన సేవా సదనమున నాకొక మగశిశువు ఉపయించెను. ఆ సమయమున అయిన ఖర్చులన్నింటిని నా భర్తయే భరించెను.

ప్రశ్న:—హిందూస్థాన భవనములలో ముద్దాయితో కూడ కలిసియుండవా నిన్ను నీ భర్త జూచినది యదార్థమేనా?

ప్రత్యుత్తరము:—ఆ సంగతియంతయు కల్పింపబడిన కథవంటిదే యగును.

ప్రశ్న:—నీవు నీ భర్తను మోసగించుచుంటివని నీ భర్త నితో ఎప్పుడైను చెప్పియుండెనా?

ప్రత్యుత్తరము:—చెప్పియుండ లేదు. కాని విద్యార్థులైన యువతులనుగూర్చి మాత్రము ఆతడు హేళన చేయుచుండెడి వాడు.

ప్రశ్న:—ముద్దాయితో కూడ నీవు సంచరించునున్నందున నీ పెనిమిటి ఎప్పుడైనను నిన్ను ఆక్షేపించియుండెనా?

ప్రత్యుత్తరము:—ఆక్షేపించియుండలేదు. ముద్దాయి నా తల్లిదండ్రులయింటికి పలుమారు వచ్చిపోవుచుండునని తెలుపబడిన సమాచారము నిజమైనదిగాదు. ముద్దాయి ఆనేక వ్యాపారములందు నిమగ్నులయి యుందురు. అందుచేత అట్లు రావలయునని వారు తలచియుండినను వీలుండెడినియే గాదు. నా విద్యకైయగు ఖర్చులనన్నిటిని భరింతునని వివాహమునకు పూర్వము నా భర్త చెప్పియుండెను. వివాహమైనదాదిగా నా బంధుమిత్రులేగాక భర్తకూడ విద్య సభ్యసింపజేయకుండుటకై నన్ను హేళనచేయుచుండెడివాడు.

విభూతిభూషణసర్కారుగారి సాక్ష్యము

ప్రమథనాథ సర్కారుగారి మేనల్లుడగు విభూతిభూషణసర్కారుగారు మరల పిలువబడెను. అతడు నేడు సాక్ష్యము నిచ్చుచు వంగభాషలో ప్రచురింపబడు ఒక వారవార్తాపత్రికను తాను కొనియుండెననియు, ఫిబ్రవరినెల 22 వ తేదీన తన మేనమామగారికి దానినియిచ్చియుండెననియు, చాల అవమానకరముగ నుండుటచే తగుచర్య బుచ్చుకొని విడాకులు పుచ్చుకొమని తాను తన మేనమామకు తెలిపియుండెననియు, అత్తవారింట అసమయమునందుండి ప్రమథనాథుడందులు కంగీకరింపకుండెననియు, తదనంతరము భార్య తన్ను దూషించినదని ప్రమథనాథుడతనితో తెలిపెననియు. అప్పటినుండి కొన్నిసార్లు ఫిర్యాది తనతోకూడ నివసించుచుండెననియు, గడచిన సం॥ జూన్ నెల 17 వ తేదీన ఏకోద విహార విశ్వాసుగారు తనవద్దకు వచ్చియుండి నళినిరంజన సర్కారు వీణాతో హిందూస్థాన ఇన్యూరెన్సు భవనములలో వ్యభిచరించినట్లు తెలిపియుండెననియు విభూతి భూషణసర్కారుగారు కోర్టుకు తెలిపిరి.

శ్యాంసుద్దీన్ అహమద్‌గాం సాక్ష్యము

కార్పొరేషన్ కౌన్సిలర్‌అగు శ్యాంసుద్దీన్ అహమదుగారు తమ సాక్ష్యము నిచ్చుచు 1931 వ సం॥నందు తాను సుభాషచంద్రబోసుగారితో కూడ ఢిల్లీకి వెళ్లియుండినట్లును, అచ్చట నళినిరంజన సర్కారుగారితో కూడ యుండినట్లును, ఆసమయమున ఆతనితోకూడ పందొమ్మిది సంవత్సరముల ఈడుగల యువతి ఆతనితోకూడ యుండెననియు, ముద్దాయియును, ఆయువతియును ఒకగదిలోనే పరుండి లోపలే తనకు తెలియదనియు, చెప్పెను. మూడు ఛాయాపటములు యీ సాక్షిఎదుట ఉంచబడగా వీణాగారి పటమును యిరుదు గుర్తింపగలిగెను.

చార్జీలను తయారుజేయుటకు ముందుగనే ప్రతివాదుల వద్దనుండు పత్రములన్నిటిని (జాబులు, డైరీలు) బయట పెట్టింపవలెనని ఫిర్యాది తరఫున ప్రార్థింపబడెను.

ప్రతివాదితరఫున వాదించుచున్న అడ్వొకేటు జనరలుగారు అందులకు సమ్మతింపలేదు. కొంత చర్చ జరిగినమీదట మేజిస్ట్రేటుగారిపక్షవార్తమై డైరీలో అచ్చటచ్చట ప్రాసిక్యూటింగు వారు ఏదైనను ఉచితవిషయములను గుర్తింపవచ్చునని సూచింపబడినది.

వీణాగారి పునఃపరీక్ష

కోర్టు 3 గంటలకు మరల కూడినపుడు పైచెప్పబడిన డైరీలోనివిషయములు భాషాంతరీకరణము చేయించవలెనని యాజ్ఞాపింపబడెను. వీణాసర్కారుగారు మరల కోర్టులో హాజరైరి. డైరీలు తనవేనని గుర్తుపట్టెను. ఇదివరకు తాను తనభర్తకు మిగుల ప్రేమించుచుండెడి దనియు, అతడువ్రాసిన రెండుఉత్తరములవల్ల ఆమెకు అతనిపై యుండిన ప్రేమ అంతయు పోయెననియు, తనవద్ద యుండినజాబులు నివ్వవలసిన దని యతడు బ్రాధేయపడగా తాను వానిని అతనికి యిచ్చియుండెననియు, అతడు వానిని దగులబెట్టెనుననియు, తనభర్త తన్ను దూషించుచు, హింసించుచుండెడివా డనియు, అతనిపై తనకైన ప్రేమయుండినదుడల ఆప్రేమ యంతయు అతనితోగూడ జేసిన రెండునెలల కాపురము దగ్ధము గావించె ననియు వీణాసర్కారుగారు తెలిపిరి.

వీణాసర్కారును యింకను కొంతపరీక్ష చేసినపెనుక, ఫిర్యాదియొక్క లెక్కలును తనపక్షవాదనను తెలుపమని మేజిస్ట్రేటుగారు కోరిరి.

1934 వ సం॥ జూను నెల 17 వ తేదిన హిందూస్థానభవనములో జరిగినవిషయమును గూర్చియు, 1931 వ సం॥ ఢిల్లీలో జరిగిన విషయమును గూర్చియు, చార్జీలను తయారు చేయవలసినదని ఫిర్యాదియొక్క న్యాయవాది కోరెను.

ఇందులకు అడ్వొకేటు జనరలు ఆక్షేపించెను. ఢిల్లీలో ఏదో జరిగినట్లు తెలుపబడినవిషయము నుగూర్చి కలకత్తాలో విచారింపబడుటకు న్యాయశాస్త్రము అధికార మివ్వజాలదు అని తెలుపబడెను. అందుచేత ప్రాసిక్యూషనువారి కోరికపై, 1934 వ సం॥ జూన్ నెల 17 వ తేదిన ముద్దాయి వ్యభిచరించినట్లు తెలుపబడుచున్నదని మేజిస్ట్రేటుగారు నేరారోపణమును జేసిరి.

తాను నేరస్థుడు గాడనియే ముద్దాయి తెలుపుకొనెను.

కేసు విచారణ ఏప్రిల్ నెల 9 వ తేదీకి వాయిదా వేయ ముందునాటివలె ప్రదర్శనములు, జమురద్దులను జరుగకుండుటకై కోర్టు ఆదరణను వెలుపల పోలీసు దళమును, గుఱ్ఱపుదళమును ఉంచబడి యుండెను. మామూలు విధముగనే యిరుపక్షములకు జెందిన న్యాయవాదులను, పత్రికా విలేఖరులను తప్ప మరెవరిని కోర్టు గదిలోనికి ప్రవేశింప నీయలేదు. (అ. ప్రె.)

హరిజన సేవకసంఘము

కార్యదర్శి తక్కరుగారి కేరళరాష్ట్ర పర్యటనము

నాగర్‌కోయిల్, మార్చి 28:—

అఖిలభారత హరిజనసేవకసంఘ కార్యదర్శియగు ఏ. వి. తక్కరుగారు కేరళరాష్ట్రములో 20 రోజుల పర్యటనము ముగించి, మార్చి 22 తేదిని నాగర్‌కోయిల్ చేరిరి. కేరళములో తమ పర్యటనమందు 17 హరిజన కేంద్రములను దర్శించిరి. మలబారులో పయ్యన్నూరు, కన్ననూరులందు స్వామి ఆనందతీర్థగారిచే నడుపబడుచున్న రెండు ఆశ్రమములను, పయ్యోళిలో కేలప్పనుగారి ఆశ్రమమును, ఉలవకోడుదిగ్గర శబరి ఆశ్రమమును, గోపాలపురమందు హరిజన కార్యాలయమును దర్శించిరి. మలబారు జిల్లా హరిజన సేవకసంఘముచే నడుపబడుచున్న కేంద్రములను కొన్నిటిని కూడ దర్శించిరి. కొచ్చిన సంస్థానములో ఇరింజలకోడు, మయనూరులందు హరిజన ఆశ్రమములను దర్శించిరి. తిరువాన్కూరు సంస్థానములో ఆరన్ములయం దొకహరిజన సభకు అధ్యక్షత వహించిరి. ఈసభకు 8000 కంటె నెక్కువమంది హరిజనులును, మరి అంతమంది యితర హిందువులును, హాజరయిరి. ఈసభలో హరిజనులు తమయుపన్యాసములందు దేవాలయ ప్రవేశసమస్యవిషయమున హరిజనసేవకసంఘము యావచ్ఛక్తి నుపయోగింపవలసినదని కోరి. కేరళరాష్ట్రమందుమట్టుకు హరిజనులకు దేవాలయములు తెరువబడికున్నంతకాలము అస్పృశ్యతాసమస్య యొప్పటికిని పరిష్కరింపబడజాలదని తక్కరుగారిని కలిసికొనిన హరిజనులందరును స్పష్టపరచిరి. హరిజనసేవకసంఘము కావలసినంత బలము న, సహాయమునుపొంది, సనాతనుల హృదయములను కరిగింపగలిగిన మెటనే దేవాలయ ప్రవేశసమస్యను పరిష్కరించుటకు సిద్ధపడునని తక్కరుగారునిశ్చయము చెప్పిరి. త్రివేంద్రములో దివానుగారిని చాలనేపురకు పందర్శించి, తక్కరుగారు, తిరువాన్కూరు దేవాలయప్రవేశ విచారణ కమిటీయొక్క రిపోర్టు గూర్చియును, మరియు గాంధిగారు త్రివేంద్రం దర్శించినపుడు 1934 జనవరిలో తిరువానుమూరు ప్రభుత్వమయొక్క వాగ్దానముల గూర్చియును దివానుగారితో ప్రసంగించిరి. నాగర్‌కోయిలలో మార్చి 22 తేదిన జరిగిన సభలో సుపన్యాసించుచు, తక్కరుగారు కేరళరాష్ట్ర మంతటను, ముఖ్యులుగ తిరువాన్కూరులోను గ్రామప్రాంతములందు హరిజనులకు కలిగిన ప్రబోధమునకు ఆశ్చర్యమును తెలిపిరి. కేరళరాష్ట్రమందు మునిసిపలు పాకీవాండ్రసమస్యను పరిష్కరించుటకు కేరళ హరిజనసేవకసంఘము వెంటనే పూనవలసిన దని తక్కరుగారు సలహా గానించిరి.

తిమళనాడుపర్యటనము ప్రారంభించుటకు తక్కరుగారు మార్చి 23 తేది యుదయమున టెన్నవెల్లికి బయలుదేరిరి. (అ. ప్రె.)

బొంబాయి మేయరు స్థానము

5 నామినేషనులు చేరుట

బొంబాయి, మార్చి 28:—

బొంబాయి మేయరు స్థానమునకు సర్ పైరాంజీ జిజిభాయి, కె. యఫ్. నారిమను (కాంగ్రెసు) యం. ఎ. కరజ్‌జనాల, బి. యన్. కరజ్‌జియా, డాక్టరు సోరాబ్ మెహతాగార్లు నామినేషనులను దాఖలు చేసిరి. నారిమనుగారే మేయరుస్థానమునకు ఎన్నుకొన బడునటుల కన్పించుచున్నది. (యు. ప్రె.)

పాఠశాలలకు 3 లక్షలు గ్రాంటు

కలకత్తా కార్పొరేషను మంజూరు చేయుట

కలకత్తా, మార్చి 28:—

601 పాఠశాలలకు కలకత్తా కార్పొరేషను రు 3 లక్షలు గ్రాంటు మంజూరు చేసెను. వీటిలో ప్రాథమికపాఠశాలలు, ఉచిత విద్యగలుపు సంస్థలు, పారిశ్రామికపాఠశాలలు గూడ గలవు. (యు. ప్రె.)

ఖైదీ ఆత్మహత్య

ఉరిపోసికొనుట

అహమదాబాదు, మార్చి 28:—

సబర్మతీ సెంట్రల్ జెయిలులో 10 సం॥ కఠినఖయిదుఅనుభవించుచున్న ఖైదీ తనకు సప్లయి చేసిన దుప్పటిపోసులను తీసి, వాటితో త్రాడు పేని దానితో ఉరిపోసుకొని చనిపోయెను (యు. ప్రె.)

డాక్టరు సత్యపాలుగారి అపీలు

నిరాకరింపబడుట

లాహోరు, మార్చి 28:—

ఇ. పి. కో. లోని 124 వెక్షను ప్రకారము పంజాబు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు డాక్టరు సత్యపాలుగారికి 1 సం॥ కఠిన వైదు విధింపబడెను. వీరి తరఫున చేసిన అపీలును నేటి ఉదయము లాహోరు హైకోర్టు న్యాయమూర్తి కరెగారు నిరాకరించుచు యీ క్రింది విధముగా తీర్పుచెప్పిరి:—

"సత్యపాలుగారు ఎన్నికల ప్రచారము సందర్భమున యొసంగిన ఉపన్యాసము ప్రజలలో ప్రభుత్వముపట్ల అవిశ్వాసమును ప్రేరేపించుచున్నది. ఎన్నికల అడావిడి యగుబచే కొంత ఆవేశ ముండుట సహజము. వీరి ఉపన్యాసమున ఎన్నికల ఆవేశమేగాక రాజద్రోహప్రేరేపణగూడ కన్పించుచున్నది. 1919 సం॥ సంగతులు ప్రజలకు క్రొత్త విషయము కానివియు, దానిని జ్ఞప్తికి తెచ్చినంత మాత్రమున ప్రజలలో ఉద్రేకము కలుగదనియు సత్యపాలుగారిని సమర్థించుచు దేశాయిగారు వాదించిరి. వీరి వాదన నాకు సమంజసముగా తోచలేదు.

సత్యపాలుగారు కావలెనని కొన్ని ఉదాహరణ లొసంగిరి. జలియన్‌వాలా బాగ్‌లో సైనికులు పసిపిల్లను కాల్చిచంపిరని వీరు తమ ఉపన్యాసమున తెలిపిరి. ఉపన్యాసములో మొదటి నుండి చివరవరకు ప్రభుత్వముపట్ల ద్వేషము కలుగునటుల చేయుటకే వీరు ప్రయత్నించిరి. అందుచే శిక్ష ఉగ్రించవలసిన అవసరము నాకు కన్పించుటలేదు." (అ. ప్రె. స్వె.)

గుజరాత్ విద్యాపీఠము

జాతీయపాఠశాలను మరల నిర్వహింప నిశ్చయించుట

అహమదాబాదు, మార్చి 28:—

జూలైనెల 10 వ తేది నుండి గుజరాతు విద్యాపీఠమువారు జాతీయ పాఠశాలను నిర్వహింప నిశ్చయించిరి. సత్యాగ్రహ ఉద్యమమున నష్టపడిన రైతుల పిల్లలకు విద్య గఱపుటకే యీ పాఠశాల యేర్పాటు చేయబడుచున్నదని విద్యాపీఠ రిజిస్ట్రారు నరహరిపరీఖ్‌గారు స్పష్టపఱచిరి. విద్యాపీఠమువారు గ్రామ పునర్నిర్మాణముతోపాటు పాఠశాలను గూడ నిర్వహించెదరు. జాతీయ విద్యతోపాటు, వృత్తి విద్య గూడ నేర్పుదురు. (యు. ప్రె)

పండితమాళవ్యాగారి అస్వస్థత

అతిసారము, దగ్గు

కాశీ, మార్చి 28.—

పండిత మదనమోహన మాళవ్యాగారికి మరల జ్వరము నిన్న పగలు అతిసారము, రాత్రి దగ్గులవల్ల బాధపడిరి నీరస మెక్కువైనది. నేడుకూడ నిన్నటి మాదిరి జ్వరమున్నది. సంపూర్ణవిశ్రాంతి గైకొనవలెనని వైద్యులు సలహా యొసంగిరి. హోమియోపతి వైద్యమునాని ప్రస్తుతము ఆయుర్వేదవైద్యము చేయుచుండిరి. (అ. ప్రె.)

గ్లోసెస్టర్ ప్రభువు పోర్ట్‌సమత్‌నకు బోవుట

లండన్, మార్చి 27:—

గ్లోసెస్టర్ ప్రభువు పోర్ట్‌సమత్‌నకు బోయిరి. వారికి అచ్చట ఘనమగు స్వాగత మొసగబడెను. వీరు సెలలక్రిందట గ్లోసెస్టర్ ప్రభువు ఆస్ట్రేలియా, న్యూజీలెండులకు వెళ్లియుండిరి. వేల్సు యువరాజు, యార్కు ప్రభువు "ఆస్ట్రేలియా" అనుక్రూయిజరునుండి దిగిన వారి పోయరుని కలిసికొనిరి. హార్బరునందు గల నౌకావిమానములకు, డిస్ట్రాయర్లకు యితర చిన్న ఓడలకు జెండాలు కట్టబడెను. (యూ. ప్ర. తం.)

బెల్జియం స్టాక్ మారకము మూయబడుట

బ్రుస్సెల్స్, మార్చి 28:—

ఈనాడు, రేపు శనివారము బెల్జియం స్టాక్ మారకము మూయబడునని తెలియుచున్నది. ఈ మూడుదినములు విదేశమారకపు వ్యాపారము జరుగదు. (యూ. ప్ర. తం.)

స్టాక్ మారకము

లండన్, మార్చి 28:—

స్టాక్‌మారకమున యీనాడు వ్యాపారముమితముగ జరిగెను. మొత్తమువీద వ్యాపారము మందముగానుండెను. మూడుదినములు బెల్జామారకపు వ్యాపారము జరుగదని తెలియవచ్చుటచే బెల్జామారకము లండన్ మార్కెటులో నిరసించెను. 21.87 నుండి 24 00 వరకు మొదట తగ్గెననియు తిరిగి 22.87 వరకు బెల్జా కోలుకొనెననియు తెలియుచున్నది. మొత్తమువీద వ్యాపారస్థులకు ధైర్యము చాలుటలేదు. (యూ. ప్ర. తం.)

పేరుపొందిన పురాతనపు
ఈస్టు అండ్ వెస్టు
యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

డిక్లేరుచేసిన బోనసు
సం॥నకు 1000-కి రు 15/-లు.
అమలులోనున్న భీమా మొత్తము
రు 90,00,000 లు.
క్లెయిముల శీఘ్రపరిష్కారము.

ప్రీమియముల సాలీనా ఆదాయము
రు 4,50,000 లకు పైగా జీవితనిధి.
రు 7,00,000 లకు పైగా
తక్కువరేటుగల ప్రీమియములు.
పలురకముల ఆకర్షణీయమగుపద్ధతులు

నమ్మకముగా పనిచేయు పలుకుబడిగలవారికి సరళమైన పద్ధతులలో మంచి కమీషను యొసంగబడును.

వివరములకు వ్రాసికనుగొనుడు: దలాల్ అండ్ కో, సెక్రిటరీలు. వి. హెచ్. షా, మేనేజరు.
హెడ్డాఫీసు:—ఈస్టు అండ్ వెస్టు బిల్డింగ్, ఆపోలో వీధి, ఫోర్టు, బొంబాయి.
బ్రాంచి ఆఫీసు:— జె. ఎస్. రెడ్డి, బ్రాంచి సెక్రిటరీ, 121, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
కె. వెంకటరావు, చీఫ్ ఏజంటు రాజమండ్రి.

అసఫాలీగారి అడ్జర్నమెంటు

క్రొత్తరాజ్యాంగవిధానము నన్ని పక్షములంగీరింతురని తెలిపినందుకు

అధ్యక్షులు చర్చకు రానీయకపోవుట

క్రొత్తఢిల్లీ, మార్చి 28:—

అసఫాలీగా రీక్రింది అడ్జర్నమెంటు ప్రతిపాదనకు నోటీసొసంగరని అధ్యక్షులు సభలో ప్రకటించిరి.

(1) అసెంబ్లీలోను, రాష్ట్రశాసనసభలలోను దేశములో నన్నిపక్షముల సమావేశములలోను, జా. పా. క. నివేదికపట్ల, వ్యతిరేకాభిప్రాయమును ప్రకటించినను, "అసమ్మతులకైన క్రొత్త రాజ్యాంగవిధానమును నిర్వహించుటకు అన్నిపక్షములను ముందుకు రాగలరు" అని ఇండియా ప్రభుత్వము సిద్ధాంత మొసరించినది.

(2) ఇండియా బిల్లుపై పార్లమెంటులో చర్చ జరుగుచున్న ఈ సమయమున, ఇట్లు ఇంగ్లండులోని ఇండియా కార్యదర్శికి తెలియచేయుటవలన భారతదేశపు లోక్కలను ఇంకను తృణీకరించుటకు ప్రోత్సాహ మొసగును. "(ఎట్లున్నను క్రొత్తరాజ్యాంగ విధానమును అంగీకరింతురని తెలుపుచున్నది).

"ప్రశ్నోత్తరముల సమయమున ఇండియా కార్యదర్శికి ఈ దేశములో జా. పా. క. నివేదికపై జరిగినచర్చలపై ఇట్టి అభిప్రాయమును ఇండియా ప్రభుత్వమువారెరిగింపరని తెలియవచ్చెను. ఆ అభిప్రాయము విమర్శించుటకు ఈ ఇతర సభా కార్యక్రమమాపిచర్చ జరుగుట అవసరము." అని అసఫాలీగారనిరి.

లా మెంబరు ప్రత్యుత్తరము

ఒక్కటైన క్రొత్తరాజ్యాంగ విధానమును నిర్వహింపము అనిరా?

లా మెంబరగు ఎన్. ఎస్. సర్కారుగారిట్లు సమాధానము చెప్పిరి. మనకు కార్యక్రమమా భారముగానున్నది. కాలమా స్వల్పముగా నున్నది. ఈసమయమున అడ్జర్నమెంటు ప్రతిపాదనలతో ప్రొద్దుపుచ్చ నెట్లుపీలగును?

అదిగాక ఈప్రతిపాదన సక్రమముగా లేదు. క్రొత్త రాజ్యాంగ విధానము గౌరవప్రదము కాదని తోచినపక్షమున నట్టి రాజ్యాంగ విధానమును కొనితెచ్చినను దానిని మేము నిర్వహింపము, అనగా దానితో నెట్టి సంబంధము కలిగియుండము అని తెలుపవలసినదని జా. పా. క. నివేదికపై చర్చసందర్భమున అసెంబ్లీ సభ్యులను సవాలుచేసితిని. ఒక్కటైన అట్లు చెప్పరైరి. అందువలన, అసెంబ్లీసభవారి తీర్మానమునకు ఎక్కువ విలువలేదనియు, క్రొత్త రాజ్యాంగవిధానమునం దన్నిపక్షములవారు పని చేయగలరనియు, ఇండియా ప్రభుత్వమువారు భావించుటలో తప్పేమియున్నది.

పైచెప్పినవాదము పరికావచ్చును, కాకపోవచ్చును.

జిన్నాగారు:—పరికాదు.

సర్కార్:—పరియైనదే-ఫిబ్రవరి 7-వ తేదిన ప్రభుత్వమువారా అభిప్రాయమునకు వచ్చిరి.

ఒకరు:—అది ప్రభుత్వాభిప్రాయము గాదు. మీ అభిప్రాయమే.

ఫిబ్రవరి 13-వ తేదీ సత్యమూర్తిగారడిగిన ప్రశ్నలను ఇండియా ప్రభుత్వమువారిట్టి అభిప్రాయమే గలిగియున్నారని తెలిసియే వారడిగియుండిరి.

అసఫాలీగారుగూడ అట్లే భావించియుండునట్లు వారి యుపన్యాసము చెల్లడిచేయుచున్నది. అసఫాలీగా రొసగియుండిన యుపన్యాసమును లా మెంబరు చదివిరి. కాబట్టి ప్రభుత్వమువారి యభిప్రాయమును కలిగియున్నారనుట ఆకస్మికముగా వారికి తెలియవచ్చినది కాదు.

ఈ ప్రతిపాదనపై చర్చజరుగుటయన మరల జా. పా. క. నివేదికపై మరియొక సూచనచర్చ జరుగుటయే. ఇది అనవసరమే కాక నిబంధనలకు వ్యతిరేకమునుగూడను. కావున చర్చ జరుగనీలుటలేదు."

అధ్యక్షులు సర్కార్‌గారి వాదముతో నేకీభవించుచు, ప్రతిపాదనను చర్చకు రానీయలేదు. వారు తెల్పిన కారణమేమన "జా. పా. క. నివేదికపై అసెంబ్లీలో నిండు చర్చ జరిగి యుండెను.

ఇంగ్లండులో మోటారుబండ్లరహదారి

లండన్ మార్చి 28:—

30 మైళ్లవేగమున మోటారుబండ్లు పోవచ్చునను నియామక మేర్పాటు చేయబడుటవలన మొత్తమువీద ప్రమాదములు కొంతవరకు తగ్గెనని దెలియచున్నది. గతవారము 2890 మందికి గాయములు తగిలెననియు 103 మంది మరణించిరనియు యీ వారములో మొత్తమువీద 130 మోటారుబండ్ల ప్రమాదముచే మరణించిరనియు 2851 మందికి గాయములు తగిలెననియు దెలియచున్నది. క్రిందటి సంవత్సరముకంటె ఈ సంవత్సరము 12% వరకు యెక్కువ మోటారుబండ్లు రిజిస్టరు కాబడినవి. (యూ. ప్ర. తం.)

లుథేనియా ప్రతికూలసభలు

జర్మనీని వారించవలెనని కోరుట

కౌనాస్, మార్చి 28:—

లుథేనియాలోనున్న జర్మనులను కొందరికి కఠినదండనలకు పాత్రులుగ జేసిరను కోపముతో జర్మనీలో పెక్కుచోట్ల ఆక్షేపకసభలు జరుగుచున్నవి. మెమేలు ఒడంబడికకు భిన్నముగ జర్మనీ ప్రవర్తించకుండ చేయవలెనని లుథేనియా ప్రభుత్వము బ్రిటను ప్రాంసు ఇటలీ జపాను ప్రభుత్వములను కోరుచున్నది. (రూటరు)

బెల్గా నాణెపు పరిస్థితులు

ప్రభుత్వ ప్రకటనము గావింపబడును

బెల్గా మూల్యము తగ్గింపబడు సూచనలు

బ్రుస్సెల్స్, మార్చి 28—

మంత్రివర్గమువారు బెల్గానాణెము విషయమై తమ అభిప్రాయమును సూచించు వరకు ప్రభుత్వమువారు బహిరంగముగ ప్రకటన గావింపవలదలచలేదుం మంత్రివర్గము వారి ఆలోచనకొరకు ఒక ప్రత్యేకసంఘమువారు కొన్ని సలహాలను ప్రవేశపెట్టెదరు. ప్రకటనము యీనెల 29 వ తేదిన పార్లమెంటువారికి తెలియజేయబడును. బెల్గా నాణెపు మూల్యము 15 % నుండి 40 % వరకు తగ్గింపబడవచ్చునని కొందరు అభిప్రాయపడుచున్నారు. మరికొందరు 20%నుండి 80% వరకు తగ్గింపబడునని అభిప్రాయపడుచున్నారు. మొత్తమువీద బెల్గా మూల్యము తగ్గింపబడుననియే లండన్ నందు కూడ తలంపబడుచున్నది. స్టెర్లింగునకు బెల్గామూడీవేయబడు సూచనగన్పించుటలేదని తలంపబడుచున్నది. "బెల్గా నాణెపు మూల్యము తగ్గింపబడు విషయమై 29 వ తేదిన ప్రకటన గావింపబడునను వదంతికూడ కలదు.

పారిస్, మార్చి 28:—

బెల్గా నాణెపుమూల్యము తగ్గింపబడుట వలన ఫ్రాంసునకు చేటు కలుగదనియే తలంపబడుచున్నది. దిగుమతిపన్నుల విధానము ఉపకరింపగలదనియు, నాణెముల మారకపరిస్థితులకు చేటు కలుగకుండునట్లుగా దిగుమతి పన్ను విధింపబడుననియు ఫ్రాన్సులో తలంపబడుచున్నది. అయితే చాల మంది బ్యాంకుల నుండి ద్రవ్యమును తీసికొన నారంభింతురని బ్యాంకులవారు కొంచెము భయపడుచున్నట్లు దెలియుచున్నది.

లండను, మార్చి 28:—

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టియు బెల్గాను నాణెపు పరిస్థితులను బట్టియు అనేకులు బంగారమును నిలువచేయువలయునా? బంగారమును వాయిదా వ్యాపారము విశేషముగా జరుగుచున్నది. గడచిన మూడువారముల లోను ఫ్రాన్సునుండి 75, లక్షల పౌనులు విలువల బంగారము లండన్‌కు యెగుమతి కాబడినట్లు దెలియుచున్నది. (రూ, ప్ర, తం,)

చానిని గురించి తమ యిచ్చివచ్చిన సిద్ధాంతము చేయుటకు ప్రభుత్వమువారికి హక్కుగలదు. అభిప్రాయము తప్పాపరియా అనునది కరియూట. తమ యిచ్చివచ్చిన అభిప్రాయమునకు వచ్చుట వారికి హక్కు గలదనుటయే ప్రస్తుతాంశము.

(అ. ప్రె.)

వార్తావళి

ఆంధ్రదేశవార్తలు 2, 3
దేశీయవార్తలు
భారత శాసనసభ, సిరిం వైమానిక శాఖను గురించి చర్చ 4
పూసా వ్యవసాయ పరిశోధక శాలను ఢిల్లీకి మార్చుటపు గ్రాంటు నిరాకరింపబడుట 4
కలకత్తా మేయరుపై అభియోగము 5
డాక్టర్ సత్యపాలుగారి అప్పీలు నిరాకరింపబడుట 5
బెజవాడ పురపాలక ఎన్నికలలో తీవ్రమగు పోటీ 6
విదేశవార్తలు
కామన్సుసభలో ఇండియా బిల్లు 7
ఆంగ్లో జర్మను సంభాషణలు 7
పోలండు ప్రభుత్వపు రాజీనామా 7
రాజప్రతినిధిగారి ఆర్డినెన్సు 6
స్థానికవార్తలు 8
మదరాసు విశ్వవిద్యాలయ సెనెటు సమావేశము 9
రాష్ట్రీయ శాసనసభలు 10
వ్యాయామక్రీడలు 9



ఆంధ్రపత్రిక
1935 వ సం॥ మార్చినెల 29 వ తేది
శుక్రవారము

పూసా పరిశోధనాలయము మార్పు

భారత శాసనసభయందు పూసా వ్యవసాయ పరిశోధనాలయమును ఢిల్లీకి మార్చుటనుగూర్చి మరొకసారి చర్చ కవకాశము గల్గెను. ఇదివరలో పాత శాసనసభయం దీవిషయము చర్చింపబడెను. ప్రజాభిప్రాయ మీమార్పునకు ప్రతికూలముగ నుండెను. పూసాయం దేభూకంపముచేచెడిన భవనములకు తగిన మరమ్మతుల జేసి పరిశోధనాలయము నచటనే యుంచుటవలన గల్గు ప్రయోజనములు పరిశోధనావకాశములు దెలుపబడెను. ప్రభుత్వమువా రప్పటికిని మార్పునునిర్ణయించిరి. ఈమధ్య ఢిల్లీలో నూత్నభవన శంకుస్థాపనము గావించుచు రాజప్రతినిధిగూడ ఈమార్పునకు గల కారణములను లాభములను వివరించియుండిరి. నిన్న భారత శాసనసభయందు గోవిందవల్లభపంతుగారికోత యుపపాదనము నంగీకరింపకపోవుటచేత మార్పు నంగీకరించినటుల స్పష్టమయ్యెను. కాని ఈమార్పునకు వలయు ఖర్చును సభవా రంగీకరింపవలసి యుండెను.

ఈఖర్చు యెటుల నెక్కడనుండి సమకూర్చవలెనను సమస్యను ఆర్థికసభ్యుడు బడ్జెటును ప్రవేశపెట్టుచు ఈ నెల ఆదనే సూచించియుండిరి. ఈ నెలాఖరుకు 389 లక్షలు నిలవ తేల్చబడెను. దీనిని వచ్చే సంవత్సరము మార్చినాటికి 150 లక్షలు నిలవ జేలునని చెప్పినదానితో జేర్చలేదు. ఆనిలవ నుండిజూచుకొనినప్పుల దగ్గించుటగాని ప్రజోపయోగ కార్యముల నెక్కువగ దలపెట్టుటగాని యేమియును ఆర్థికసభ్యులు జేయలేదు. ఆ 389 లక్షలలో నుండియే 100 లక్షలు గ్రామ పునరుద్ధరణమునకును, 40 లక్షలు రోడ్ల అభివృద్ధి నిధికిని, 25 లక్షలు సరిహద్దు రాష్ట్రముల రోడ్ల అభివృద్ధికిని, 20 లక్షలు బ్రౌడు కాస్టింగుకును నియోగించిరి. ఇకను మిగిలిన 204 లక్షల నుండి 93 లక్షలు వాయు విమాన కార్యములకును, 36 లక్షలు పూసానుండి వ్యవసాయపరిశోధనాలయమును ఢిల్లీకి మార్చుటకును వ్యయము జేయవలసియుండు నని సూచించి యుండిరి. ఈ ఖర్చుల రెంటిని ప్రధాన వ్యయముల క్రింద జూచి ఆదాయవ్యయములక్రింద జేర్చవలె ననుసూచన యున్నను ఇందులకు దమకిష్టము లేనటుల బడ్జెటు ప్రసంగములో దెల్పియుండిరి. వీనివలన తిరిగి లాభము రానపుడు అటుల చేయుట ధైర్యముకని వారివాదము. ఈ ఖర్చులు పోను మిగిలిన 75 లక్షలును ఋణభారమును దగ్గించుటకు ప్రత్యేకింప నుద్దేశించిరి. తదనుకూలముగనే ఆర్థిక సభ్యులు 36 లక్షలును పూసా పరిశోధనాలయమును ఢిల్లీకి మార్చుటకు వినియోగించుటకుగాను ఆ నిధి క్రింద మార్చవలెనని ప్రతిపాదించిరి. అట్లే 93 లక్షలు వాయువిమాన కార్యములకు మార్చవలెనని ప్రతిపాదింపగా అధ్యక్షుని ఓటుతో నది యంగీకరింపబడెను. సత్యమూర్తిగారీ పద్ధతి నాక్షేపించిరి. ఆ మిగిలినడబ్బునంతను వచ్చేసంవత్సరపు నిలవలో జేర్చుకొనిదానిలోనుండి ఖర్చు చేయదగునుగదా యని వారు సూచించిరి. కాని ఆర్థికసభ్యు డనుసరించుచున్న పద్ధతియందును దప్పు లేదని నిర్ధరింపబడెను. కాని ఈ మొత్తమునంతను వచ్చేసంవత్సరము నిలవలో జేర్చియున్నయెడల ప్రజోపయోగ కార్యముల కెక్కువధనమును వ్యయము జేయవచ్చునన్నను సర్ జేమ్స్గ్రిగ్గుగారు మాత్రము ఆ ధనమును ప్రజోపయోగ కార్యములకు వినియోగింప వీలుండదనియు ఋణభారము తగ్గించుటకే యట్లే యుండుననియు స్పష్టముచేసిరి. ఈసిద్ధాంత మొకవిధముగ సంసారపక్షముగనే యున్నదని చెప్పవచ్చును గాని వచ్చేసంవత్సరాదాయము నంచనా వేయుటలోనే తక్కువ వేసియుండిరి. అప్పటికిని 150 లక్షలు నిలవ జూపించిరి. అందులకు ప్రభుత్వోద్యోగుల జీతములకోతను దీసివేయవలసిన యవసరమును సూచించియుండిరి. దేశమున జీవనవ్యయము తక్కువగ నున్న కాలములో నీకోతను తగ్గించు టేల యని యాక్షేపింపబడుచున్నది. ఈయాక్షేపణను వారు లెక్కజేయుటలేదు. అట్టి స్థితిలో ఈ పూసాపరిశోధనాలయమునార్చున కగు వ్యయమును గూడ ప్రధానవ్యయములందు జేర్చునెడల డబ్బుకొరతపడగలదు. డబ్బులేని రోజులలో నీ మార్పు మాటయేల తలపెట్టవలెనని ముందేయధిక్షేపింపబడెను. కాని ప్రయోజనము లేకపోయెను. ఏదో విధముగ నీవ్యయమునకు డబ్బు చూపవలసిన యవసరము పంతుగారి కోతతీర్మానము పోవుటతో నేర్పడినది. ప్రభుత్వమువారు ఈ సందర్భములలో నేమి చేసెదరో చూడవలసియున్నది. ఈచర్చ వలన నొక్కవిషయము మాత్రము సభ్యులు స్పష్టముజేసియుండిరి. ఉప్పునన్ను తీసివేయవలెను. కానికాస్టు, అర్ధణాకవరు, జేయవలెను. రైల్వేరేట్లు తగ్గింపవలెను అను సంశయముల గూర్చి దేశ మెంత పరితపించుచున్నదో ఆర్థికసభ్యుని దెలుసుకొన గోరిరి. ఇంకంటాక్సు రెండువేల ఆదాయము వచ్చువారికే విధింపవలసియుండు ననియు దెలుపబడుచుండెను. ఈ విషయము లన్నియు నార్థికశాసనమున సవరణలుగ రావచ్చును. ప్రభుత్వ ఆర్థికసభ్యుడు మాత్రము దమ బడ్జెటు ప్రసంగనిర్ణయముల మార్చుకొనునటుల గాన్పించదు.

వాచకపుస్తకముల మార్పు

ఈ మధ్య శాసనసభయందు విద్యాశాఖ గ్రాంటు చర్చసందర్భమున పాఠశాలలందు వాచకపుస్తకములను తరుచు మార్చుటవలన గల్గు నష్టములను తలిదండ్రుల కగు ఖర్చునుగూర్చి శాసనసభ్యులు వివరించియుండిరి. దానిపై ప్రభుత్వమువా రుత్తరువు గావించుచు ఏపాఠశాలయం దైనను వాచకపుస్తకముల బ్రచారపెట్టినదాది మైదుసంవత్సరముల వరకును మార్చరాదనియు మార్చవలసి నచ్చినయెడల బాలురపాఠశాలల విషయమున జిల్లా యెడ్యుకేషనలు ఆఫీసరు యొక్కయు, ఆడపిల్లలబడుల విషయమున పాఠశాలల ఇనస్పెక్ట్రెసుయొక్కయు నంగీకారమును ముందు బడయవలసియుండుననియు, దెలిపియుండిరి. ఈ యుత్తరువును స్థానికసంఘముల అధ్యక్షులును, పురపాలకసంఘాధ్యక్షులును ఆచరణలో బెట్టునటుల జూచుచుందురనియే తలంచెదము. ఇందులకు దగినటుల పుస్తకములను నిర్ణయించునపుడే జాగ్రత్తగ నుండవలసియుండును. శాస్త్రము, భూగోళము, చరిత్ర, లెక్కలు బోధించుటకు నియమించు పుస్తకములను మార్చుట కవసరమే యుండదు. ఇకను తెలుగు, ఇంగ్లీషు వాచకపుస్తకముల మార్పు తరుచు జరుగుచుండును. వానియందైనను తరుచు మార్పు జేయ నవసరములేకుండ నిర్ణయింపవచ్చును. కాని ఈవిషయములందు వాచకగ్రంథనిర్ణయసంఘమువారు మార్గదర్శకులుగ నుండవలయును. భాషేతర గ్రంథముల దేశభాషలందు రచించుటలో నెక్కువ ప్రోత్సాహము నీయవలసియున్నది. మాతృభాషాభివృద్ధియగుట కనువగు పురాతనగ్రంథములగానివానినుండి భాగముల నుద్ధరించినపుస్తకములను గాని నిర్ణయించు టవసరమని తలంచెదము. బాలబాలికల భాషాజ్ఞాన మభివృద్ధిజేయుటకు గ్రంథవరణమునందు శ్రద్ధ వహింపవలెను. దీనితో బాటు గ్రంథాలయములు బోషించి యందు బాలురను చదివించు పద్ధతియు నవసరమని తెలుసుకొనదగును. వాచకపుస్తకముల నిర్ణయించునపుడు గూడ గ్రంథాలయోపయోగమును మనసునం దుంచుకొని వీలైనంతవరకు తక్కువగనే పుస్తకముల నిర్ణయించుట మంచిది. పుస్తకముల మార్పు విషయమున ప్రభుత్వమువారు గావించిన యుత్తరువును గమనించుచు దగిన పాఠ్య గ్రంథముల నిర్ణయించుచుండిన యెడల గల్గు నుపయోగములకన్న విద్యావిధానమున యెలిమెంటరీ, సెకెండరీ విద్యలయందు మార్పు జరిగినయెడల నెక్కువ ప్రయోజనకారిగ నుండగలదు. కాని యిందులకు కొంతకాలము వేచియుండవలసినటుల గాన్పించుచున్నది.

హరిజనులు—బావులు

పురపాలకసంఘములు, స్థానికసంఘములు మున్నగునవి నిర్మించిన బావులనుండి నీటిని దీసికొనిపోవుటకు అన్నిజాతులవారికిని మతముల వారికిని హక్కుండ దగినది. అయినను నిమ్నజాతులవారికి మాల మాదిగలకు నిషేధము గల్గుచున్నది. అట్టి నిషేధమును లేకుండ జేయుట ప్రభుత్వ విధియైయున్నది. న్యాయముప్రకారము యెట్టి యాటంక ముండ దగినది కాదు. కాకపోయినను దమకే ప్రత్యేక మా బావుల హక్కు గలదని కాని, జన్మతః తమ యగ్రత్వమును నిలుపుకొనుటకు గాని అగ్రజాతుల వారు ఆటంకపరచుటయు, నిమ్నజాతుల వారనబడు హరిజనులు దమకు హక్కు లే దేమో యని వైదొలగుటయు సామాన్యముగ జరుగుచున్నది. కనీస మగు నీ బావినీటి యుపయోగ విషయమున నెట్టి యాటంకములును లేకుండ స్థానికాధికారులు ఆయాబావుల వద్ద నొక నోటీసుబోర్డును అన్నిజాతుల వారును మతములవారు నుపయోగించుకొనవచ్చునని ప్రకటించినయెడల సుఖపుగ నుండగలదు. బొంబాయి ప్రభుత్వమువారు రెండు సంవత్సరముల క్రింద నీ విధముగ జేయవలసినదిగ స్థానిక సంఘముల కుత్తరువులు జేయగా నా విధముగ వారు చేసియుండిరి. ఫలితములు చాల అనుకూలముగ నుండెను. ఇపుడు ప్రజోపయోగము కొరకు నిర్మింపబడిన బావు లన్నింటి వద్దను శాశ్వతముగ నిట్టి ప్రకటనముండునటుల నుత్తరువు జేయుచు ప్రభుత్వ ప్రకటనము గావింపబడినది. ఇట్టి పద్ధతి ననుసరించుటలో స్థానికసంఘములును ప్రభుత్వమును నిమ్నజాతులకు ప్రత్యక్షముగ సహాయము జేసినవగును. ఈ రాష్ట్రమునందుగూడ ప్రభుత్వమువారు స్థానికసంఘముల కిట్టియుత్తరువుల గావించి యాచరణలో బెట్టునటుల జూచెదరనియే నమ్మెదము. కొన్నిచోట్ల మాలపల్లెలలో స్థానికసంఘములు ప్రత్యేకము బావులను త్రవ్వించి యుండవచ్చును. కాని ఆ బావులు వట్టిపోవచ్చును. కొన్నిచోట్ల వారలకు నీటివసతి లేకుండవచ్చును. అట్టిచోట్ల నెట్టి ఆటంకము లేకుండ పల్లెకుబావులనుండి నీరుదీసికొని పోనిచ్చుచుండినయెడల హరిజనులకు జేయదగిన సాయము జేసినటు లగును. ఇందులగూర్చి స్థానికసంస్థలును యోచించుననియే తలంచెదము.

గుజరాతు విద్యాపీఠ జాతీయపాఠశాల

గుజరాతువిద్యాపీఠము ఇదివరలోజాతీయవిద్యకు యేవిధముగ ప్రోత్సాహము నొసంగినదియు నందరకును దెలిసినదే. అయ్యదియు నక్రమసంఘముగ నిర్ణయించిన పిదప నేమియు పని చేయకుండెను. ఇప్పు డా యాంక్షు తొలగింపబడిన పిదప, మరల విద్యాపీఠ యాజమాన్యమున జాతీయోన్నతపాఠశాలను స్థాపించుట శుభసూచక మని తలంచెదము. ఇచట జాతీయపద్ధతుల విద్య గరపుటయ గాక సాంకేతిక విద్యకు ప్రాధాన్య మీయబడును. ఈ జాతీయ పాఠశాలయందు కర్షకుల పిల్లలకును శాసనోల్లంఘ నోద్యమము వలన చెడిపోయిన వారి పిల్లలకును, జాతీయవిద్యయున్న నభిమానము నుత్సాహముగల్గి సాంకేతిక విద్యావశ్యకత గలవారి పిల్లలకును ముఖ్యముగ నవసర మని హైస్కూలును స్థాపించినటుల రిజిస్ట్రారుగారు దెలుపుచున్నారు. ఇయ్యది జూను 10 వ తేదీనుండియు ప్రారంభింపబడును.

గ్రామోద్ధరణకార్యములందు జాతీయపాఠశాలలు చాల సాయపడగలవు. బాలురలో స్వయంకృషి నుద్ధరించుటకు జాతీయపాఠశాల లావశ్యకమని ఇదివరలో తెలిసికొనబడెను. అట్లే కొంతకాల మావిద్యాలయములు పనిజేసియుండెను. మరల నిపుడు గుజరాతు విద్యాపీఠము ననుసరించి ఈప్రాంతములగూడ నిక్కార్యమున కొంతయుత్సాహము బయలుదేరుట యుక్తము. పనిలేని పట్టభద్రులిందు ప్రవేశము గలిగించుకొనునెడల నీయుద్యమము భుక్తికిని ముక్తికినిగూడ మార్గము గాగలదనినమ్మెదము. గ్రామములందు విద్య నభివృద్ధి చేయుటలో నూత్నపద్ధతుల బ్రతుకు తెరువునకు దగిన విద్యను బాలురకు నేర్పుట కుద్యమించినయెడల గ్రామీణులును దోడ్పడెదరనియే యూహించెదము. ఇందుల గూర్చి మరల నాయకు లాలోచించి జాతీయవిద్యాలయముల నెలకొల్పుటను గూర్చి యోచించెదరు గాక!

కోర్టుధిక్కారము కేసు

అమృతబజారు పత్రికకు సమనులు

కలకత్తా, మార్చి 23:—

మార్చి 23 వ తేదీ పత్రికలందును "కలకత్తా హైకోర్టు" అను వ్యాసము ప్రకటించినందుకు, కోర్టుధిక్కారమునకై ఏల కేసుచేయరాదని సంజాయిషీ ఏప్రియల్ 5 వ తేదీన హైకోర్టులో దాఖలపరచనిదిగా కోరుచు, హైకోర్టు రిజిస్ట్రారు కోర్టుపైనములు నేడు అందజేయబడెను.

(యు. ప్రె.)

అమృత బజారు పత్రిక సంపాదకులగు తుషార కాంతిగోషుగారికిని, పబ్లిషరగు తిరితికాంతి బిశ్వాసు గార్లకు, న్యాయ విరుద్ధముగ వ్యాసము ప్రకటించినందుకు సంజాయిషీ దెలుపవలసినదిగా హైకోర్టువారిచే గోరబడిరి.

(అ. ప్రె. స్వేచ్ఛలు.)

సార్వభౌముని రజతోత్సవము

డీవెలరాగా రాహ్వానింపబడుట

తాను రావీలు లేదని డీవెలరాగారు తెలియజేయుట

లండను, మార్చి 28:—

సార్వభౌముని రజతోత్సవమునకు విచ్చేయవలసినదని డీవెలరాగారు ఆహ్వానింపబడిరి. ప్రస్తుత పరిస్థితులలో రజతోత్సవమునకు తాను రావీలు లేదనియు, ఐరిషు ఫ్రీస్టేటు తరఫున హైకమిషనర్ ఉత్సవమునకు హాజరు కాగలదనియు డీవెలరాగారు తెలియజేసిరి.

(యూ. ప్ర. తం.)

ఇండియా బిల్లు

కామన్సులో ప్రధానామాత్యుని ప్రకటనము

రిఫారంసుస్పెషలు

లండన్, మార్చి 28:—

వచ్చేవారము సోమ, మంగళ, గురు, శుక్రవారములు ఇండియా బిల్లు చర్చింపబడునని ప్రధానామాత్యు డుప్రకటించెను. వారమునకు నాలుగురోజులు చర్చించుటచే చర్చకు అవాంతరము కలుగునని చర్చింగారు నుడివిరి. తగినంత ఆలోచనకు వీలుండదనిరి. సామరస్యముగ చర్చసాగునటుల తాను చర్చింగారితో సహకారము సల్పెదమని ప్రధానామాత్యుడు అభయమిడెను. కాని ప్రభువులు ఈబిల్లును సకాలమున చర్చించుటకు వీలగునటుల చర్చించవలెననిరి.

(రూటరు)

నూతన రాజ్యాంగవిధానము

సిసిలుగారి సూచనలు

యూస్టసు పెర్సీగారి విమర్శన

(రిఫారంసు స్పెషలు)

లండన్, మార్చి 28:—

యూస్టస్ పెర్సీగారు సిసిలుగారి సూచనలకు ప్రత్యుత్తరముగ టైమ్సుపత్రికలో ఇట్లువ్రాసిరి:— సిసిలుగారి సూచన రాజ్యాంగవిధానమునకు సంబంధించిన సిద్ధాంతమునకుగాని ప్రస్తుతపరిస్థితులకుగాని సంబంధించదు. ప్రస్తుతమందున్న అసెంబ్లీ ఈ రాజ్యాంగవిధానమును గూర్చి ఓటుచేయవలెనని తెలుపబడలేదు ఏలనగ జీవితమును తానే అంతరింపచేసికొను ఉత్తరువును ఈ అసెంబ్లీ గావింపజాలదు. అన్ని సమస్యలను ఎన్నుకొనబడినవా రందరును నిర్ణయించగల సమర్థులని స్వపరిపాలన సిద్ధాంతము నమ్మపుట లేదు. అట్టిదిస్వపరిపాలన మనిపించుకొనును. అది ఉత్తత్వ అనిపించుకొనును. సెలక్టుమిరీ నివేదిక ప్రకటితమైనదాదిగ కల్గిన మార్పెద్దగా ఇదివరలో సంస్థానాధీశ్వరులు ఫెడరేషనులో చేరెదరనుకొనువారు వారు చేరరనే ఇపుడు భయపడుటయే నెన్నడును చేయదలచుకొనని దానిని చేయకుండుటకు క్రొత్తసాకును కనుగొనిరి కాని హేతువును కనుగొనజాలరైరి.

(రూటరు)

మున్షీ ఈశ్వరశరణుగారి యెన్నిక రద్దగుట

న్యూఢిల్లీ, మార్చి 28:—

శ్రీయుత మున్షీ ఈశ్వరశరణుగారు, గత యెన్నికలలో భారత శాసనసభ్యులుగ నెన్నుకొనబడిరి. వారి యెన్నికను ఆక్షేపించుచు కృష్ణకాంత మాలవ్యాగారు దావా దెచ్చిరి. ఆదావాను విచారించిన న్యాయమూర్తులు, ఎన్నికను రద్దుచేయుచు ఉత్తరువులు గావించినటుల దెలియుచున్నది. అందుచే ఈశ్వరశరణుగారు నిన్నటినుండి భారత శాసనసభకు వెళ్లుటమానిరి.

(అ. ప్రె.)

బడిజీతముల సౌకర్యము

ఉత్తరువును రద్దు చేయుట

మద్రాసు ఎక్యుకేషనలు రూల్సుయొక్క 92 నిబంధనలక్రింద బడిజీతముల సౌకర్యముగూర్చి ప్రభుత్వమువారిచే జారీచేయబడిన 1934 జనవరి 6 వ తేదీ, 47 నెం॥ ఉత్తరువు రద్దుచేయబడినది.

నగము జీతముల విధానము

ప్రభుత్వమువారు విస్తరించుట

మద్రాసు, మార్చి 28:—

విద్యకు సంబంధించిన 47వ ప్రభుత్వపు ఉత్తరువు, 92వ నిబంధన ప్రకారము, జనవరి 6 తేదీనుండి ప్రభుత్వమువారు నగము జీతము లాపసుటకు హద్దులేర్పరచెను. ఆ ఉత్తరువు రద్దు చేయబడవలెనని ప్రభుత్వమువారు ఉత్తరువు లొనరించిరి.

వైస్రాయి ఆర్డినెన్సు

ఈ ఏటి ఆర్థికచట్టమును ఒక నెలవరకు విస్తరింపచేయుటకు

పై ఏటి ఆర్థికబిల్లుపై చర్చ పూర్తిగానందుస

క్రొత్త ఢిల్లీ, మార్చి 28:—

ఈ ఏప్రిలు నెలనుండి రాబోవు ఆర్థికసంవత్సరము ప్రారంభమగును. రాబోవు ఆర్థిక సంవత్సరమునకు పన్నులు వ్యయము మొదలగు ఏర్పాట్లు గల ఆర్థికబిల్లుపై చర్చ ఏప్రిలు 1 తేదికి పూర్తియగుట కవకాశములేదు. ఇంకను బిల్లుపై రెండవ రీడింగు, మూడవ రీడింగు జరుగవలసియున్నది.

కాబట్టి ప్రాతసంవత్సరపు చట్టమునే ఒకనెలవరకు విస్తరింప చేయుటకై సభాయుక్తవశు వైస్రాయి ఆర్డినెన్సు ప్రకటించునని తెలియుచున్నది.

మాంట్‌ఫర్డు చెంసుఫర్డు సంస్కరణములు ప్రారంభమైనది మొదలు ఇంతవర కెన్నడు ఏప్రిలు 1 వ తేదికి ఆర్థికబిల్లుపై చర్చ పూర్తికాకుండుట జరుగలేదు. (యు. ప్రె.)

బెజవాడ మునిసిపల్ ఎన్నికలు

24 డివిజనులకు 74 అభ్యర్థులు పోటీచేయుట

కాళేశ్వరరావుగారు పోటీచేయ నిరాకరించుట

బెజవాడ, మార్చి 28:—

బెజవాడ మునిసిపాలిటి ఎన్నికల అభ్యర్థిపత్రములు ఈ రోజున దాఖలు చేయబడెను. 24 వార్డులకు 74 అభ్యర్థి పత్రములు దాఖలాయెను. బెజవాడ మునిసిపల్ ఆఫీసు ప్రజలచే క్రిక్కిరిసి కోలాహలముగా యుండెను. రెండు సంవత్సరములనుండి ప్రజలు ఈ ప్రకారం మునిసిపల్ ఆఫీసుకు వచ్చియుండలేదు. ప్రతి వార్డులోను పోటీలు ఎక్కువగా యుండెను. శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారిని అందరు ఏకగ్రీవముగా మునిసిపాలిటికి అభ్యర్థిగా నిల్వవలయునని కోరినను వారు ఉండుటకు నిరాకరించిరి. ఆ రుసు ఈ రోజున ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీవారుకూడా శ్రీయుతులువారిని అభ్యర్థిగా మునిసిపల్ ఎన్నికలకు నిల్వవలసినదిగా తంతిపంపినని వుండుటకు వారు అంగీకరించలేదు. ఈ మునిసిపాలిటి 24 వార్డులలో 6వవార్డుకు శ్రీయుత చుండూరు వెంకటరెడ్డిగారు (కాంగ్రెసు) స్త్రీల స్థానమునకు తుర్లపాటి రాజేశ్వరమ్మగారు (కాంగ్రెసు) వీరు ఇద్దరున్ను ఇతర పార్టీల తరఫున కి-వ వార్డునందు. అబ్దుల్ ఖాదరు పైల్ మాన్‌గారున్ను పోటీలేకుండా ఎన్నుకోబడిరి. మిగతా వార్డులన్నిటికి పోటీలుగలవు. (ప్ర. వి.)

పాఠశాలలందు పాఠ్యగ్రంథముల నిర్ణయము

(ప్రభుత్వఉత్తరువు)

పాఠశాలలందు పాఠ్యగ్రంథముల నిర్ణయముల గూర్చి యీక్రింది యుత్తరువు జారీచేయబడినది.

పాఠశాలలందుపయోగింపబడుపాఠ్యగ్రంథములు తరుచుగా అనవసరముగ మార్చబడు చుండుట ప్రభుత్వమువారి దృష్టికి అనేకసార్లు తేబడినది. ఇకమీదట బాలుర పాఠశాలల విషయమున జిల్లా ఎడ్యుకేషనలు ఆఫీసరు అనుమతియును, బాలికా పాఠశాలల విషయమున ఇనస్పెక్ట్రెసు అనుమతియును, పొందకుండనే పాఠశాలయందును పాఠ్యగ్రంథములు అయిదు సంవత్సరములోపున మార్చబడమాడదు. ఇదివరకే యుపయోగింపబడుచున్నట్టి గ్రంథములు అవిమయమున, అట్టిగ్రంథములు ప్రవేశపెట్టబడిన సంవత్సరము నుండి యైదు సంవత్సరములలోపున మార్చబడమాడను, పబ్లికు, ప్రైవేటు, ఎలిమెంటరీ, సెకండరీ, పాఠశాలల న్నిటికిని యీ యుత్తరువు వర్తించును.

మస్తిష్కావరణజ్వరము

పెషావరు, మార్చి 28:—

డేరా ఇస్మాయిల్ ఖాన్, నూర్‌కందు, పెషావరులలో మస్తిష్కావరణ జ్వరమువలన 10 మంది బాధపడిరి. వీరిలో నలుగురు మరణించిరి. (అ. ప్రె.)

సం॥ రాం॥ గవర్నరు పర్యటనము

లక్నో, మార్చి 28:—

సం॥ రాం॥ గవర్నరు ఏప్రియల్ 6 తేదిలక్నో నుండి బయలుదేరి 12 దినములు పర్యటనము సలిపి 18 తేదీ వైజాగ్ చేరెదరు. వీరు సేవనికాలము వైజాగ్‌లో గడపెదరు. (అ. ప్రె.)

సం॥ రాం॥ కేంద్రసమావేశము

అలహాబాదు, మార్చి 28:—

సం॥ రాం॥ రాష్ట్రీయ కేంద్ర సమావేశము సర్దారు వల్లభాయిపటేలుగారి అధ్యక్షతను ఏప్రియల్ 27,28 తేదులందు జరుపనిశ్చయించినటుల తెలియుచున్నది. (అ. ప్రె.)

ఆంగ్లో-రష్యను సంభాషణలు ప్రారంభమగుట

ఈడెన్‌గారికి బ్రహ్మాండమగు స్వాగతము

ప్రపంచశాంతికి ఆంగ్లో రష్యను మైత్రి అత్యవసరము

లిట్వినాఫ్‌గారి ప్రకటన

మాస్కో, మార్చి 28:—

ఈడెన్‌గారు 08/80 గంటలకు మాస్కో చేరిరి. స్టేషనుదగ్గర లిటివినోవుగారును బ్రిటిషు రాయబారియు నాతని నాహ్వానించిరి. ఇతరసోవియటు అధికారులుకూడ ఈడెన్‌గారి నాహ్వానించుటకు స్టేషనుకేగిరి. రైలునిలచెడి వేదికఅంతయు యూనియనుపతాకములు సోవియటు ఎఱ్ఱజెండాలతో అలరారుచుండెను. బెర్లినునుండి మాస్కో చేరులోపుగ త్రోవలో ప్రారంభ చర్చలు మెయిస్కి ఈడెన్‌గార్లకు జరిగెను. ఎట్టి గొప్ప యాశలను ఉభయపక్షములవారు పెట్టుకొనలేదు. తన పయనము సంగతిసందర్భములను తెలిసికొనుటకే యని ఈడెన్‌గారనిరి. కాని బ్రిటిషువారి సుహృద్భావమును సోవియటులెంతయు వినియోగించుకొనెదరనుట తథ్యము. ముఖ్యముగ ఈస్టరన్ లోకర్నో ఒడంబడికను గూర్చి బ్రిటిషుమైత్రి సోవియటు లెంతయో విలువగ యోజించెదరు.

నూతన రష్యా సైనికాతిశయములను బ్రిటనుకు జాపుటకు సోవియటులెంతయు ప్రయత్నించుచున్నారు. శాంతిస్థాపనమునకు కృషి సల్పుచున్నారమని తెలియచేయుచున్నారు. యూరపుపరిస్థితులకారమున తాముకూడ భాగస్వాములగ నుందుమని తెలుపనున్నారు. రెండుదోజుల క్రిందట రష్యానుగూర్చి జర్మనీ ఈడెన్‌గారిని భయపెట్టెను. ఇప్పుడాతడు రష్యాసంగతిని స్వయముగ చూడవచ్చెను.

రష్యాపయనమంతటను ఈడెన్‌గారికి అపూర్వమగు ఆతిథ్యమునీయ సోవియటులు కృతనిశ్చయులైరి. ప్రత్యేకముగ దివ్యతమమగు రైలుబండ్లను సోవియటులు అమర్చిరి. అందులోనే నిద్రించుగదుల నేర్పరిచిరి. స్నానముచేయు గదులు కూడ అందేగలవు. భోజనముచేయుబల్ల పువ్వుగుచ్చములు పండ్లతో రైలుబండ్లు కూడుకొన్నవి. రెండు టెలిఫోనులున్నవి. రైలు ఆగినపుడల్ల శబ్దాతిశయయంత్రములు పాటలుపాడెను. ప్రతికా ప్రతినిధులకు కూడ దివ్యవసతులు చేకూర్చబడెను. మామూలు ప్రయాణికులవలె రహస్య పోలీసు భటులు ఉద్యోగులు అందరితోకలిసి తిరుగుచున్నారు. కొందరు ప్రయాణికులు ట్రాన్సుసైబీరియామార్గముగ పోవుచున్నారు. మంచుచే నిరంతరము కప్పబడిన ఆపాలములపై భానుడుదయించుటచే ప్రయాణికులు మేల్కాంచిరి.

ఈడెన్ లిటివినోవు సంభాషణలు మధ్యాహ్నము విదేశాంగకార్యాలయమున ప్రారంభమాయెను. సాయుధులైన రెడ్ సైనికులు కావలిగా యుండిరి. ప్రత్యేకాధికార పత్రములు లేనిదే ఎవరినిలోనికి పోనీయుటలేదు. బ్రిటిషురాయబారితో ఇదివరకే ఈడెన్‌గారు దీర్ఘముగ సంభాషించిరి.

బెర్లినుప్రయాణమునుండి త్రోవలో జరిగిన ప్రారంభసంభాషణలకు ప్రాతిపదికముగ ముఖ్య విషయములను గూర్చి సంభాషణలు జరుగునని అనుకొనుచున్నారు. త్వరలోనే ఈడెన్‌గారు బెర్లినుపయనపు వివరములను లిటివినోవుగారికి తెలియచేసెదరు. ఈస్టరన్‌లోకర్నో ఒడంబడిక రష్యాసమస్యలను గూర్చి హిట్లరుగారు వచించిన విషయములను ముఖ్యముగ తెలిపెదరట.

ఈడెన్ లిటివినోవుసంభాషణలు రెండుగంటలు పైగా జరిగెను. స్నేహపూర్వక అంతర్జాతీయ పరిస్థితులను ముఖ్యముగ హిట్లరుగారి ప్రవచనములను గూర్చి ముచ్చటించిరి. ఇంతవరకు చర్చించిన సమస్యలను గూర్చి వీరుభయులకును ఎట్టి భిన్నాభిప్రాయము రాలేదట.

ఆంగ్లోరష్యా మైత్రికి ఈడెన్ లిటివినోవుగార్ల సంభాషణలు మార్గమును సుగమంటకముగ చేసెను. ఫిబ్రవరి 3 లేదని లండను ప్రకటనలో తెలుపబడిన నాలుగు విషయములను పీఠి సంభాషణలలో చర్చించిరి. యూరపు పరిస్థితులను స్నేహభావముతో చర్చించిరి. రేపు మరల ఉభయులు 11-30 గంటలకు సంభాషణలు ప్రారంభమగును. అప్పుడు ఆంగ్లో సోవియటు సంభాషణలను గూర్చి వివరముగ చర్చించెదరు. వర్తక వాణిజ్యవిషయములను ఆలోచించెదరు.

మధ్యాహ్నము ఈడెన్‌గారు స్టాలిన్‌గారితో నిస్కాపట్యముగ ఆంగ్లో సోవియటు పరిస్థితులను గూర్చి ఆలోచించెద రనుకొనుచున్నారు. నేడు లిటివినోవుగారి రేడియోపు గొప్ప స్వాగతసమయమున లిటివినోవుగారు ఈడెన్‌గారు ముఖ్యమగు ఉపన్యాసములను గావించెదరు. (రూటరు)

ఈడెన్‌గారికి సన్మానము-లిటివినోవుగారి ప్రకటనము

యాస్కో, మార్చి 28:—

నేడు ఈడెన్‌గారి కొసగబడిన సన్మాన సందర్భమున సోవియటు (విదేశాంగ విభాగమును గూర్చి ఉపన్యాసమునుగెంచి లిటివినోవుగారు సార్వభౌముని ఆరోగ్యమునకు ప్రార్థించెను. సోవియటుమంత్రి సార్వభౌముని ఆరోగ్యమునకు ప్రార్థించుట ఇదియే ప్రథమము. శాంతిదాపాటుటకు ఆంగ్లోరష్యా మైత్రి ఎంతయో అవసరమని లిటివినోవుగారు ప్రకటించిరి.

లిటినాఫ్‌గారు

రష్యా విదేశాంగమంత్రి

లిటివినోవుగారు

శాంతిరక్షణమునకు ఏర్పడిన భయంకరమగు అవాంతరములనుగూర్చి లిటివినోవుగారిట్లు నుడివిరి. ప్రస్తుతము చాలమంది ప్రభుత్వమువారు శాంతిరక్షణార్థ మెంతయో ఆతురతను జూపుచున్నారు. ఏనో కొన్ని మినహాయింపులుండవచ్చును. కాని ఉపద్రవప్రదేశములు స్పష్టముగ నిర్వచింపబడెను. కాని ఈప్రమాదము ముందేరాజ్యమునకు ఘటిల్లునో చెప్పజాలము. విస్తారముగ ఏరాజ్యమునకు ఈముప్పు చేకూరునో ఊహింపజాలము. ఒకరాజ్యమునకు యుద్ధప్రమాద మేర్పడునో ఇతర ప్రభుత్వములు హెచ్చరికతో మట్టిపత్తువాటిలైన నేతలంచవలెను. నాల్గు పెద్దప్రభుత్వములు కలిసి కృషిసల్పినచో ఈయుద్ధప్రమాదము తొలగును. లేదా ప్రమాదము చాలవరకు తగ్గును. శాంతిస్థాపనమునకు ఆంగ్లో రష్యా సహకార మెంతయో ముఖ్యము. ఈడెన్‌గారి రాక వారి సహకారము చిరస్థాయిగనుండగలదు.

ఆంతోనీ ఈడెనుగారు

రష్యాప్రభుత్వముతో రాయబారము జరుపుచున్న బ్రిటిషుమంత్రి

ఈడెన్‌గారి ప్రత్యుత్తరము

తాను కేవలము సంగతిసందర్భములను తెలిసికొనుటకే వచ్చితినని ఈడెన్‌గారు తన ప్రత్యుత్తరమున నుడివెను. ఆంగ్లో రష్యామైత్రి ఏర్పడెను. బ్రిటిషుప్రభుత్వ విదేశాంగవిభాగము జాతిసమితిపై ఆధారపడినది. జనీవాలో రష్యా జాతిసమితిసభలో స్థానము నాక్రమించుటచే గొప్ప లాభము కల్గెను. శాంతికూడ బ్రిటిషు విధానములో ప్రధానాంశము, యుద్ధప్రభుత్వ విదేశాంగ విధానముకూడ అదే యని విశ్వశించెదను. సోవియటులు ఇతర ప్రభుత్వములు తమతమ ప్రజల క్షేమమును పెంపొందచేయుటకు నంతవరకు వారు కూడ శాంతిపథమునే త్రొక్కదనని నమ్ముచున్నాడను. (రూటరు)

స్ట్రైసాసభ

స్ట్రైసాసభనుగూర్చి ఇట్లాతడు నుడివెను. యూరపు చిక్కులను తొలగించుటకు ఈసభవారు మనవలెనె మార్గమునారసెగరుగాక. అన్నిజాతులకును న్యాయముగ సాధనములనారసెగరుగాక. అయ్యవి సమష్టిశాంతిసిద్ధాంతమునను సరించియుండవలెను. మనకందరకు అసిద్ధాంతమునందు విశ్వాసమున్నది కాన అందులకై కృషిసల్పవలెను.

కామన్సుసభ

సైమన్‌గారి బెర్లిను కథనము

లండన్, మార్చి 28:—

ఫిబ్రవరి 3-వ తేదీ లండను ప్రకటనములో తెలుపబడిన విషయములను యూరపు జర్మనీ సమస్యలనుగూర్చి హిట్లరుగారితో చర్చించితిమని కామన్సుసభలో సైమన్‌గారు ప్రస్తావించిరి. త్వరలో ఉత్తర ఇటాలీసభలో ముస్సోలినీ ల్యావెలుగార్లను కలిసికొననుండుటచే ఇంకను ఆలోచనలోనున్న విషయములనుగూర్చి ఇచట వివరించుటనవసరమని సైమనుగారు వచించిరి. జర్మను బ్రిటిషుప్రభుత్వములపై భిన్నాభిప్రాయములు కల్గెనని బయల్పడెను. కాని ఒంటరులు తమ తమ యభిప్రాయములను తెలిసికొనగల్గుటచే ఈ పయనము ముఖ్యవిషయముగ నెంపబడెను. సైమనుగారు లేచి మాట్లాడబోవునపుడు సభ్యులు హర్షధ్వానములను సల్పిరి. (రూటరు)

సైమన్ హిట్లరు సంభాషణలు

భిన్నాభిప్రాయము ఏర్పడెనట

లండన్, మార్చి 28:—

సైమన్ హిట్లరుగారి నేమి మాట్లాడిరో ఇంతవరకు సరిగా ఏమియు తెలియలేదు. కాని ముఖ్యమగు సిద్ధాంతములనుగూర్చి ఉభయులకును భిన్నాభిప్రాయము లేర్పడెనని రూటరు రాజ్యాంగవిలేఖరి తెలుపుచున్నాడు.

కామన్సుసభలో ఈ సంగతిని సైమన్సుగారు తెలుపునట. ప్రపంచసమష్టి నిరుపద్రవపరిస్థితుల నేర్పరచవిషయమై బెర్లిను పయనము నిష్ప్రయోజన మాయెను. బలాబలములనుగూర్చి యోచించుచున్నది కాని అందరును కలిసి శాంతిసాధనములకు ప్రయత్నించుచున్నటుల తోచదు.

యూరపియను సమస్యను గూర్చి ఇకముందు తామెట్టివైఖరిని వహించునది బ్రిటిషురాజ్యాంగ వేత్తలు నిర్ణయించవలసి యున్నది. ఈ సందర్భమున ఈడెన్‌గారు మాస్కోవారిని ప్రేసపయన మెంతయో ముఖ్యముగ తలంచబడును. బెర్లిను పయనపు ఫలితముచే ఈస్టరన్ లోకర్నో ఒడంబడికను ముఖ్యముగ చేసికొనవలెనని లిటివినోఫ్‌గారు హెచ్చరించెదరు. (రూటరు)

ఆస్ట్రియా నిర్బంధ సైనిక ప్రకటనము

(:o:)

వియన్నా, మార్చి 28:—

బుడిస్టాపులో నేడు ప్రభుత్వ న్యాయవాది ఆస్ట్రియా నిర్బంధ సైనికత్వమును అమలుజరుపనని ప్రథమ ప్రకటనమును గావించెను. ఆస్ట్రియా నులను నిర్బంధసైనికత్వమును అవలంబించునటుల చేయవలసివచ్చెను.

ఈవిషయమై ఆస్ట్రియాకును జాతిసమితికిని ఎట్టి ఉత్తరప్రత్యుత్తరములు జరిగినటుల తనకు తెలియదని సైమనుగారు కామన్సుసభలో పలికిరి.

కార్మిక నిర్బంధము

జర్మను ప్రభుత్వము

బెర్లిన్, మార్చి 21:—

నిర్బంధసైనికత్వముతోపాటు నిర్బంధకార్మిక సమస్యకూడ జర్మనీలో ఏర్పడెను. లీపుజిగులో ఈవిషయమై రీచికార్మికశాఖామాత్యుడు వెల్లడిచేసెను. దీనివలన భిన్నతరగతులు లేకుండపోవునని. ఒకకుగొప్ప ఒకరుచిన్నయనునది అంతరించునట. దేశములో పుష్కలముగ ఆహారము లభించునని. దేశము విస్తారముగ నభివృద్ధిచెందునని. క్రొత్తరకపు కార్మికు లేర్పడుదురని. (రూటరు)

గ్రీకు విప్లవకారులవిచారణ

వెనిజులాసుగారు, మరి 109 మందిపై కేసు

మరణశిక్ష విధింపవలె నని కోరుట

యేథెన్స్, మార్చి 28:—

ఇప్పుడు ఇటలీలోనున్న వెనిజులాస్ అనునాతని మీదను మరి 109 మందిమీదను కుట్రలో పాల్గొనినందులకు కేసు తేబడినదనియు ముద్దాయిలలో నొకశ్రీకూడ కలదనియు వారిపై సైనిక విచారణ జరుగునదనియు, తిరుగుబాటులో పాల్గొనినందులకై 14 మంది ఉద్యోగస్థులకు మరణశిక్ష కోరబడుచున్నదనియు, సైనికవిచారణ యేథెన్సునందు జరుగుచున్నదనియు తెలియుచున్నది. (రూ. ప్ర. తం.)

పోలండు ప్రభుత్వము రాజీనామా నొసగుట

వార్సా, మార్చి 28:—

నూతన రాజ్యాంగ విధానము ప్రెసిడెంటు మాసికీగారికి నిరంకుశాధికారము నొసగనుండుటచే ప్రభుత్వమువారు రాజీనామా నొసగిరి. దీనివలన ఈడెన్‌గారికాకడ అభ్యంతరమండదు. నూతన ప్రధానామాత్యుడు కర్నలు వాలరీ స్లాపక్. ఇతడు పూర్వముకూడ ప్రధానామాత్యుడుగ నుండెను. ఒక్క ముగ్గురు మంత్రులే మారిరి. విదేశాంగమంత్రి మారలేదు. (రూటరు)

స్టాక్ మారకము

లండన్, మార్చి 27.—

స్టాక్ మారకమున నీనాడు గోగుమలు పెరుగుదలలో నుండెను. రాగి వ్యాపారముచురుకుగా జరిగెను. డాలర్లమారకమునందు, ఫ్రాంకుల మారకమునందు స్ట్రెర్లింగు పెరుగుదలలో నుండెను. వాల్‌స్ట్రీట్ ధరలు నిలకడగా నుండెను. (రూ. ప్ర. తం.)

ఇండియాబిల్లు కామన్సుసభలో చర్చ

6 గంటలలో 48 క్లాజులు

లండను మార్చి, 28:—

నేడు కామన్సు సభయందు 6 గంటల చర్చలో 48 క్లాజులు 13 పేజీల సవరణలు చర్చపూర్తిచేయబడెను. మొబట నిర్ణయించుకొన్న ప్రకారము పదుమూడవరోజుదరికి ముగియువలసిన క్లాజులకు యింకను 14 తక్కువయినవి. హోరుగారు యింకను అప్పుడప్పుడు గనే యున్నారు. బల్లరు ఇంస్కిపు, సోమరువిల్లి జేవిన్సుగార్లు వారికి తోడ్పడుచున్నారు.

ఫెడరలు రైల్వే అధికారము గూర్చిన 8 వ భాగము సోమవారము చర్చింపబడును.

(రూటరు స్పెషలు)

116 క్లాజు

116 వ క్లాజు ప్రకారము ఇండియాలో వ్యాపారం చేయుచున్న స్వదేశీకంపెనీలకు మాత్రమే గాక, ఈ నూతన రాజ్యాంగచట్టము అమలులోనికి రాకపూర్వము ఈ దేశంలో వ్యాపారం చేయుచున్న బ్రిటిష్ కంపెనీలకును ఈ ఆక్టు అమలులోనికివచ్చినతరవాత ఈ దేశంలో వ్యాపారం చేయుచున్నట్టి బ్రిటిష్ కంపెనీలకును గూడ ఆ యాకంపెనీల తాలూకు వ్యాపారపరిశ్రమలను ప్రోత్సహించునిమిత్తము సర్కారువారు ద్రవ్య సహాయం చేయవచ్చును.

"సర్కారు ద్రవ్యములోనుండి సహాయము చేయవచ్చును" అనే మాటలకు బదులుగా "ఫెడరలు ప్రభుత్వద్రవ్యము లేదా రాష్ట్రీయప్రభుత్వద్రవ్యము సహాయార్థమై యివ్వవచ్చును" అనే మాటలను చేర్చవలయు నని ప్రభుత్వపక్షమున నొక సవరణ తీర్మానమునున్ను స్కిప్పుగారు ప్రతిపాదించిరి. స్వదేశ సంస్థానములు మాత్రము ఈ ద్రవ్యసహాయము చేయవలసిన బాధ్యతలేదు గనుక పైరీతిగా సవరించుటవల్ల నిబంధనముయొక్క అర్థము సులభముగా అర్థము కాగల దని ఇస్కిప్పుగారు చెప్పిరి.

ఈసవరణ సభలో ఆమోదింపబడెను.

ఈ క్లాజులోని 2 వ పేరాలో ఒకనిబంధన కలదు. ఏ వ్యాపార పరిశ్రమకు గ్రాంటు మొత్తము మంజూరు చేయబడునో ఆ వ్యాపారపరిశ్రమలను ఏ బ్రిటిషు కంపెనీయైనను ఈ ఆక్టు అమలులోనికి వచ్చేనాటికి ఈ దేశంలో సాగించుచుండనియెడల ఆగ్రాంటు మొత్తమును పొందుటకు ఆబ్రిటిషు కంపెనీకి అర్హతయుండజాలదు. కాని సదరు బ్రిటిషు కంపెనీ ఆవ్యాపార పరిశ్రమను ఈ దేశంలో సాగించుచు ఈ దేశపు కంపెనీల ఆక్టుక్రింద రిజిస్టరు చేయబడినయెడల, సదరు కంపెనీలోని సగమువంతు మందియైనను భారతీయులుగానుండినయెడలను భారతీయులకు ఆకంపెనీలో తర్కయతు నొసంగుటకు అవకాశములున్నయెడలను అట్టి బ్రిటిషు కంపెనీకి ఆగ్రాంటు మొత్తము పొందుటకు అర్హత యుండగలదు.

క్లాజులోని ఈ 2 వ పేరాను వదలిపెట్టవలెనని అఘోలు ప్రభ్వి సవరణ తీర్మానమును ప్రతిపాదించెను. హోరుగారు ఈ సవరణను బలపరచిరి.

సవరణతీర్మానమునుగూర్చి చర్చ జరుగుచుండగా నాటికి సభ ముగిసెను.

తిరిగి కామన్సు సభ మరునాడు 28 వ తేదీన సమావేశ మయ్యెను.

అఘోలు ప్రభ్వియొక్క సవరణ తీర్మానము ఓడిపోయెను. ప్రతికూలురు 218 అనుకూలురు 82 మాత్రమే.

ఇండియాలో వ్యాపారంచేయు ఒకకంపెనీ గ్రాంటును పొందిన పిమ్మట తనవ్యాపారమును మరొక కంపెనీకి అమ్మివేసినయెడల ఆవ్యాపారమును కొనుక్కొన్న క్రొత్తకంపెనీకూడ గ్రాంటును పొందుటకు అర్హత కలిగియుండ వలెనని మోల్సనుగారొకసవరణ తీర్మానమును ప్రతిపాదించి. కాని ఓడిపోయెను.

అఘోలు ప్రభ్వియొక్క సవరణ తీర్మానమును గూర్చి మాట్లాడుచు వార్డాము ల్నెగా రిట్లు చెప్పిరి.

బ్రిటిష్ కంపెనీ గ్రాంటును పొందే అర్హత కడిచుటకై క్లాజులోని 2వ పేరాలోకల నియమము డరాదు. భారతదేశంలో విదేశకంపెనీల పెట్టుబళ్లనుగూర్చి ఒకకమిటీ విచారణచేసి ఒక నివేదికను వ్రాసియుండెను. ఆనివేదికలోని సలహాలను గమనించినయెడల ఇట్టినియమ ముండరాదని విదితము కాగలదు.

పేజిక్రాఫ్టుగారు రిట్లు చెప్పిరి:—బ్రిటిషువారు భారతదేశమును కాపాడి రక్షించి ఇంత వృద్ధిలోనికి తెచ్చిరి. అట్టిబ్రిటిషువారి కంపెనీలకు భారతదేశంలో ఇట్టిక్రిందినియమము లుండుట అక్రమము.

ఆట్లీగారు, పేజిక్రాఫ్టుగారు కేవలము బ్రిటిషు సామ్రాజ్య స్వలాభాపేక్షపరులై యిప్పుడు మాట్లాడుచున్నారు. వీరే భారతీయులైనయెడల, కేవలము స్వదేశలాభమునే కోరి బ్రిటిషువ్యాపారములకు చోటివ్వజాలరు.

సోలీగారి జవాబు:—భారతదేశ శాసనముల వల్ల అచటి బ్రిటిషు వ్యాపారసంస్థలకు హానికలుగకుండా వ్యాపార విచక్షణను గూర్చినక్లాజులో కట్టుదిట్టము చేయబడినది. కనుక బ్రిటిషు వారును భారతీయులును సమాన భాగస్వాములనే భావమునకు లోటు కలుగ జేయలేదు. ఈ 116 క్లాజులో ఏవైనా ప్రతినిబంధనములుకలవని భారతీయులు నిష్ఠురము లాడవలెనేగాని బ్రిటిషు వ్యాపారస్థులు కాదు. ఈక్లాజువల్ల కలిగే సౌకర్యము చాలా మితముగా నుండును.

విలియమ్సుగారు:—ఇంగ్లాండు నుండి, ఇండియామీదుగా ఆస్ట్రేలియాకు భారతీయులొక కంపెనీ స్థాపించిన యెడల, అట్టిభారతీయ వ్యాపారపుకంపెనీకి గ్రాంటు మొత్తములు మంజూరుచేయబడుట తటస్థింపవచ్చును.

హోరుగారు:—అవును విమానముల రహదారీ కంపెనీలకు గూడ సర్కారు ద్రవ్యసహాయం చేయగలరు.

విలియమ్సు:—అట్లయితే విమానముల నడిపించెడి కంపెనీల వ్యాపారమున్ను నౌకావ్యాపారము వలె భావించి అట్టి కట్టుదిట్టములనే చేయవలెను.

హోరుగారు:—అవును ఇట్టి ఏర్పాటుచేయబడినది.

గ్రాంటు పొందుట కర్హత గల యొక కంపెనీ వేరొక కంపెనికి తమ వ్యాపారమును అమ్మినప్పుడు క్రొత్త కంపెనికి గ్రాంటు పొందే హక్కు ఉండవలెనను మరకు ఉండవలెనని మోల్సనుగారు వాదించిరి. అఘోలు ప్రభ్వి ఆయనను సమర్థించెను. ఈ 116 క్లాజు వల్ల ఇండియాలోని బ్రిటిషు వ్యాపారస్థులకు చాల పక్షపాతము జరుగ గలదని చెప్పెను.

117 క్లాజు

ఇండియాలోని ఆంగ్లేయులకును బ్రిటిషు వ్యాపార సంస్థలకును ఇంగ్లాండులోని, భారతీయులకును భారతీయ వ్యాపార సంస్థలకును పరస్పర సమాన సౌకర్యారకాశములు కల్గునట్లుగా ఫెడరలు ప్రభుత్వమువారును ఇంగ్లాండు ప్రభుత్వము వారును శాసనములను అమలుపరచే యెడల పై జెప్పిన క్లాజులలోని ప్రత్యేక నియమములను రద్దుచేయుచు సార్వభౌము డొక హుకుమును జారీచేయవచ్చును.

ఈవిధముగా నున్న 117-వ క్లాజుకు మరొక పేరా చేర్చవలయునని మోల్సనుగారు కోరిరి.

భారతదేశము యొక్క స్వదేశీ వ్యాపార సంరక్షణార్థము గాక బ్రిటిషు వ్యాపార నిషేధార్థమై ఫెడరలు శాసనసభ చట్టములను అమలుపరచి సుంకములను విధించే యెడల, గవర్నరు జనరలు అట్టి చట్టములను అమలులోనికి రానీయక రద్దు చేయుట కొక ప్రత్యేక బాధ్యతాధికారము వహించి యుండును. ఇంగ్లాండు దేశమున్ను భారత దేశమున్ను పరస్పరమైన వర్తకపుటాడంబడికలవల్ల బ్రిటిషు సరకులరవాణా దిగుమతుల కనుకూలంగా మరకు నియమములను ఏర్పరచుకొన్న పిమ్మట గవర్నరు జనరలంకు గల పైజెప్పిన ప్రత్యేక బాధ్యతాధికారము ఉండనవసరము లేదను వాక్యమును యీ 117 క్లాజులో చేర్చవలెనని మోల్సనుగారు చెప్పిరి.

హోరుగారు: గవర్నరుజనరలుయొక్క పైజెప్పిన ప్రత్యేక బాధ్యతాధికారమును మాత్రము రద్దుచేయుట కూడదు. అదిన్నిగాక, యీ విధంగా 117 క్లాజు చివర నొక వాక్యమును చేర్చుటము సద్దీలకు సులభ సాధ్యమైన పనికాదు. మోల్సనుగారు తమ సవరణ తీర్మానమును ఉపసంహరించుకొనిరి.

117 క్లాజు ఆమోదింపబడెను.

118 క్లాజు

ఈ నూతన రాజ్యాంగ చట్టము అమలులోనికి రాక పూర్వము ఇండియాలో ప్రభుత్వోద్యోగములు చేయుటకు అర్హతకలిగియున్న వారిని అనరువాలుగా నిషేధించునట్టి శాసనములను ఫెడరలు ప్రభుత్వంగాని, రాష్ట్రీయ ప్రభుత్వంగాని అమలు పరచుటకు వీలులేదు. ఏదైనా కొన్ని వృత్తులను కూడ ఆ రీతిగా నిషేధింప వీలులేదు.

కాని యీ రీతిగానున్న 116 క్లాజును మోల్సనుగారు పనికిరాదని వాదించుచు మరొకరీతిగా నీ క్లాజులోని విషయమును క్రోడీకరించుచు 3 సబు సెక్షనులుగా విభజించి రచించిరి.

ఇంతవరకును న్యాయబద్ధముగా వృత్తులనవలంభించుచున్న వారికి ముందుగూడ నిరాటంకముగా సాగింప నర్హులై యుండవలెను. ఇది మొదటి సబుసెక్షను.

కొన్ని ప్రత్యేక పారిశ్రామిక సాంకేతిక విద్యార్హతలు ఏ ఉద్యోగములకైనను ఏ వృత్తులకైనను ఉండవలెననే చట్టమున్నదైన, అమలుపరచదలంచినయెడల, శాసనసభవారు ముందుగా గవర్నరుజనరలయొక్క అనుమతిని లేదా గవర్నరు అనుమతిని పొందవలెను. ఇది రెండవ సబు సెక్షను.

అట్టి వృత్తివ్యాపారములకు ఉద్యోగములకు సంబంధించిన వ్యవహార నియమములను కూడ ఏదైన అమలు పరచదలంచి నప్పుడుకూడ గవర్నరు జనరలుగారి అనుమతిని పొందవలెను. ఇది మూడవ సబు సెక్షను.

ఈ విధంగా 3 సబు సెక్షనులుగా ఆ 118 క్లాజును రచింపవలెనని మోల్సనుగారు కోరిరి.

ఇప్పుడు ఈ బిల్లులోనున్న క్లాజు సరిగా లేదు. ఇప్పుడు ఇండియాలో నుద్యోగములు చేయుటకును, వృత్తులను అవలంభించుటకును అర్హులైన వారికీమాత్రమే ఇకముందును అట్టిఅర్హత యుండునని సూచింపబడుచున్నది. కాని యికముందు క్రొత్త వృత్తులను అచట అవలంభింపగోరు వారికి తగిన అభయహస్తము ఈ క్లాజువల్ల లభించుటలేదు. యూరోపియను లైనంతమాత్రమున అచటి యుద్యోగములకు అనర్హులగుదురనే శాసనమును ఇండియాప్రభుత్వము వారు శాసింపకుండ కట్టుదిట్టము చేయవలసియున్నది. అందుకొరకై ఈరీతిగా సవరు క్లాజును సవరింపగోరుచున్నాను.

ఇస్కిప్పుగారు ప్రభుత్వపక్షమున ప్రత్యుత్తర మిచ్చుచు నిట్లుచెప్పిరి:

మోల్సనుగారి సవరణ బాగుగానేయున్నది. కాని, ఏవైనవృత్తులకు ఉద్యోగీయవర్గములకు సంబంధించిన నిత్యకృత్య వ్యవహారనియమముల మార్పులనుకూడ గవర్నరుయొక్క అనుమతిగాని గవర్నరుజనరలయొక్క అనుమతిగాని పొందనుండ చేయరాదనెడి 3 వ సబు సెక్షను సరిగాలేదు.

హరిజనులకు భావి నీరు

ప్రభుత్వమువారి సహాయము

బొంబాయి, మార్చి 98:—

వీధి బావులలో వర్ణవివక్షణ లేక అందరు నీరు చేదుకొనవచ్చునని ప్రకటనలు అంటించవలసినదిగా ప్రభుత్వమువారి రిజర్వరలో స్థానిక సంస్థలను హెచ్చరిక గావించియుండిరి. తగిన భూతిమ కలిగినదని ప్రభుత్వమువారు గ్రహించి, శాశ్వతముగా అట్టి ప్రకటనలను వీధి, బావులదగ్గర దేర్పాటుచేయవలెనని స్థానిక సంస్థలకు ఉత్తరవుచేసిరి. ఇందుమూలమున హరిజనులకు బావినీటిసౌకర్యము కలుగునని ప్రభుత్వమువారు భావించుచున్నారు. (అ. ప్రె. స్పె.)

కరాచీకాల్పులు:

హోంమెంబరు విచారణ

బొంబాయి, మార్చి 29:—

బొంబాయి ప్రభుత్వహోంమెంబరు జెల్ గారు నిన్న విమానములో కరాచిజెళ్లెరి. అక్కడి అధికారులతో కరాచీ కాల్పులనుగూర్చి మాచ్చటించెదరు. త్వరగా ప్రయాణము సాగించుటకే వీరు విమానములో వెళ్లియుందురు. (అ. ప్రె.)

ఏదైన నొకవృత్తికి సంబంధించిన సంఘ మొకటి ఏర్పడవచ్చును. ఆ సంఘముయొక్క నిబంధనల ద్వారా ఆ వృత్తికి సంబంధించినపాట వ్యవహరింపవచ్చును. కాని అట్టి వృత్తివ్యాపారసంఘములను అజమాయిషీ చేయుటకు కమిటీ నొకదానిని ఏర్పాటుచేయవచ్చును. ఉదాహరణంగా న్యాయవాద వృత్తినిగూర్చి ఆలోచించండి మోల్సనుగారి 3 వ సబు సెక్షనును ఆమోదించే యెడల, వకీళ్ల సంఘమువారు తమలో తాము నిత్యకృత్య వ్యవహారార్థమై ఏర్పరచుకొను నియమనిబంధనల మార్పులన్నియు గూడ గవర్నరు లేదా గవర్నరు-జనరలు యొక్క అనుమతితో చేయవలసివచ్చును. ఇట్లే కొన్ని వ్యాపారస్థుల సంఘములుకూడ నుండగలవు. కాబట్టి యిట్టి వృత్తిసంఘములకును వ్యాపారస్థుల సంఘములకును వ్యవహార స్వాతంత్ర్యము కొంత ఉండకతప్పదు. కనుక ఈ 3 వ సబు సెక్షనును మరొకరీతిగా రచింపవలసియున్నది. కాబట్టి దీనిని ఏ విధంగా వచించిన యెడల సమంజసముగా నుండునో మేము ఆలోచించి ఆ ప్రకారంగా రచించెదము. సరియైన అర్హత గలవారే ఆయా వృత్తులకు ఉద్యోగములను చేయగల్గునట్లుగా నిబంధించెదము.

సభవారు మోల్సనుగారు సవరించిన ప్రకారమే 118 వ క్లాజును అంగీకరించిరి. మోల్సనుగారిసవరణలోని 3-వ సబు సెక్షనును గవర్నమెంటువారు యుక్తమైన రీతిని రచించెదమని హామీనం చేసే యెడల సదరు సవరణను ఆమోదించుచున్నామని సభవారు చెప్పిరి.

ఆసవరణ ప్రకారమే ఆ మరకును లోబడి సభలో అంగీకరింపబడెను.

119 వ క్లాజు

భారతదేశంలో వైద్యవృత్తి నవలంబింపదగిన వారి విషయమై ఈ క్లాజు ఉద్దేశింపబడినది. ఈ క్లాజులో 7 సబుసెక్షనులు కలవు.

ఈ క్లాజును అనేక విషయములలో సవరించుటకై హోరుగారు అనేక సవరణలను ప్రతిపాదించిరి. ఆ సవరణ లన్నియు ఆమోదింపబడినవి.

ఫ్రీమాంటిల్ గారు:—బ్రిటను దేశము లోని వైద్య బిరుదములను ఇండియా దేశంలోని వైద్య బిరుదములను పరస్పరముగా గౌరవింపబడవలెనని ఈ క్లాజు ఉద్దేశించు చున్నది. కాని స్వదేశ సంస్థానములలో కూడ కొన్ని వైద్య కళాశాలలు వారి విశ్వవిద్యాలయములనే స్థాపింపబడి వైద్య బిరుదముల నొసంగేయెడల స్వదేశ సంస్థానముల వైద్య బిరుదములకు గూడ సమాన ప్రతిపత్తి యుంటవలె నను విషయము ఈ క్లాజులో సూచింప బడలేదు. కనుక స్వదేశ సంస్థానములకు గూడ ఈ క్లాజు వర్తించునట్లు చేయగోరెదను.

హోరుగారు:- ఫెడరేషనులో సభ్యత్వమును పొందుట కంగీకరించెడి సంస్థానధీశుల తాలూకు స్వదేశ సంస్థానములు కూడ ఈ సహన ప్రతిపత్తి తనుకు కూడ వర్తింప వలెనని కోరగలవు.

119 క్లాజు ఆమోదింపబడెను.

120 క్లాజు

ఈక్లాజు విశేషించి చర్చలేకుండ ఆమోదింపబడెను. 121 క్లాజుకూడ ఆమోదింపబడెను.

122 క్లాజు

122వ క్లాజులో ఇండియాబిల్లులోని 6వభాగము ప్రారంభిమవును. ఫెడరలు ప్రభుత్వమునకును రాష్ట్రీయ ప్రభుత్వములకును ఉండవలసిన పరస్పర వ్యవహార సంబంధములను గూర్చి ఈభాగములో నిబంధింపబడెను.

ఫెడరలు శాసనములకు వైరుధ్యములేకుండ, ఆశాసనములయొక్క గౌరవానికి చెడకుండా రాష్ట్రీయప్రభుత్వములును, ఫెడరేషనులో చేరిన సంస్థానములును వ్యవహరింప వలెను.

ఇదియే ఈక్లాజులో గల విషయము.

ఫెడరల్ ప్రభుత్వములకును రాష్ట్రీయ ప్రభుత్వములకును అభిప్రాయ భేదము కలిగినప్పుడు ఫెడరలు శాసనమును రాష్ట్రీయప్రభుత్వము తృణీకరించుట కవకాశములేదా యని సోమ్యెల్లిగారు అడిగిరి.

హోరుగారు:—అవును. అట్టిసన్నివేశాన, రాష్ట్రీయప్రభుత్వమును నిర్బంధించుటకు వీలులేదు. పరస్పరసామాన్యసభ్యతలల్లనే వ్యవహారములు సాగవలెను.

122 వ క్లాజు ఆమోదింపబడెను.

రోములో ఆంధ్రుని మరణము

కీ॥ శే॥ ముత్తా సత్యప్రసన్నంగారు

కాకినాడ, మార్చి 27:—

కాకినాడలోని ధనికులు, బ్యాంకరును అగు ముత్తాసత్య ప్రసన్నంగారు, నిన్నను రోమునగరమున మోటారు ప్రమాదమున చనిపోయిరని తెలియుటకు విచారమగు చున్నది.

పైడా వెంకటనారాయణ జమీందారుగారును, వారిభార్యయు, సత్యప్రసన్నంగారు వారి భార్యయు ఈనెల 15వ తేదీన బొంబాయిలో స్టీమరెక్కి యూరోపుఖండమున పంచారము చేయుటకై రోమునగరము చేరిరి. కొయిరోసేపిల్పు నగరములు చూచి రోమునగరము చేరిరి.

మోటారు ప్రమాదమున సత్యప్రసన్నంగారు చనిపోయిన వృత్తాంతము వెంకటనారాయణగారి కేబిలువార్త, వారిసోదరులును, మునిసిపలు ఉపాధ్యక్షులును. అగు ముత్తాసర్వారాయుడుగారికి పంపినది నే దందయము చేరినది.

సత్యప్రసన్నంగారు 31 సం॥ వయస్సుగల వారు. తల్లి, సోదరుడును, యిరువురు కొడుకులు నల్గురు కుమార్తెలు గలరు. కాంగ్రెసువాదులు కొంతకాలము మునిసిపలు సంఘసభ్యులుగనుండిరి

వారిశవమును వెంకటనారాయణగారు, యితరసంచార క్రమమును విడచి యింటికి తెచ్చుచున్నారు.

కాకినాడలో పౌరులసంతాపము

నిన్న సాయంకాలము టౌనుహాలునందు శ్రీ లక్కరాజు సుబ్బారావుగారి యధ్యక్షతన కాకినాడ పురజనుల మహాసభ కాంగ్రెసు యాజమాన్యమున జరుపబడెను. మెర్వాణిగారును, చినయజ్ఞనారాయణ శేర్మగారును, కాకినాడలో ధనికులైన వర్తకులగు ముత్తా సత్యప్రసన్నంగారును చనిపోయి నందులకు విచారమును తెలుపుచు వారి కుటుంబములకు సానుభూతిని తెలుపుచు తీర్మానములు చేయబడెను. సత్యప్రసన్నంగారు ఇటలీదేశములో రోమునగరమున మోటారు ప్రమాదము వల్ల ఆకస్మిక మృత్యువాత బడినట్లు నిన్న యుదయము తంతివార్త వచ్చెను. విచారసూచకముగ పురమందిరము మూసివేయబడెను.

(స్వ. వి.)

వసంతనవరాత్రి ఉత్సవము

శ్రీశైలయాత్రికులకు సలహా

కోయిల్‌కుంట్ల, మార్చి 29:—

శ్రీ శైలంబోర్డు అధ్యక్షుడగు పి. రామయ్యగారి క్రింది తంతివార్త పంపిరి. ఏప్రియల్ 4 వ తేదీనుండి శ్రీశైలములో వసంత నవరాత్రి ఉత్సవము జరుగును. యాత్రికులు నంద్యాల స్టేషను నుండి జన్పులో ఆత్మకూరువరకు వచ్చి, అక్కడనుండి ఎద్దులబండిలో పెద్దచెరువువరకు రావచ్చును. పెద్దచెరువునుండి శ్రీశైలమునకు 10 మైళ్లు నడవగలవారు నడిచి, నడవలేనివారు డోలీలలో 10 మైళ్లు ప్రయాణము సాగించవచ్చును. శ్రీశైలములో యాత్రికులకు వివిధసౌకర్యములు గలవు. ఎండవేళలందు మాత్రము యాత్రికులు ప్రయాణము సాగించకూడదు.

విమాన ప్రమాదము

బెల్గాం, మార్చి 28:—

బెల్గాంకు 31 మైళ్ల దూరమునన్న హటర్జిలో నేటి ఉదయము విమానప్రమాదము తటస్థించినది, బెల్గాంలోని బర్మాషెల్ కంపెనికి చెందిన లైడ్లగారికి బలమైన గాయములు, బొంబాయి వైమానికుడును ఆన్‌డ్రూస్‌గారికి స్వల్పగాయములు తగిలినవి, ఇద్దరు బెల్గాం మిలిటరీ ఆసుపత్రిలో ఆరోగ్యమును పొందుచున్నారు పైకెగురునప్పుడు విమానము చెట్టునకు తగులుటవలన ప్రమాదము తటస్థించినది. (ఆ. ప్రె.)

మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయముల బోర్డు

అధ్యక్షు, కమీషనర్ల నియామకములు

దేవాదాయ ధర్మాదాయముల బోర్డు అధ్యక్షు కమీషనర్ల పదవులకు హిందూమతస్థులగువారు దరఖాస్తులు పంపుకొనవలెను. అధ్యక్షుపదవికి దేవాదాయ ధర్మాదాయముల చట్టమందలి 12 సెక్షన్‌నందలి యోగ్యతలు గలిగియుండవలెను. దరఖాస్తుదారులు 1-4-35 తేదీ నాటికి 55 సం॥ లోపలి వయస్సు గలిగియుండవలెను. జననకాల తేదీని ధరఖాస్తులో నమోదుచేయవలెను. దరఖాస్తులు ఈ దినము తెలిసిన అడ్రసులవారు 8-4-35 తేదీనగాని అంతకులోగాకాని చేరవలెను.

(సం) ఆర్. సుబ్బయ్య,
ప్రభుత్వ జాయింటు కార్యదర్శి,
స్థానిక స్వపరిపాలనశాఖ,
ఫోర్టుసెంటు జార్జి, మద్రాసు.

కీ॥ శే॥ నెట్టెం రామమూర్తి నాయుడుగారు

ఆంధ్రోద్యమమునకుపాటుపడిన నాయకుడు

ఆకస్మికమరణము

(స్వకీయవిశేషము)

బరంపురం, మార్చి 29:—

రావుసాహెబు నెట్టెం రామమూర్తి నాయుడుగారు, రిటైర్డు డిప్యూటీ కలక్టరు ఆంధ్రోద్యమమునకును ఒరిస్సా పరిషద్దుల సమస్యయందు ఆంధ్రులకు నష్టము కలుగకుండను శక్తివంచనలేక పాటుపడుచుండిన వారు సుండెజబ్బుచే నేడు 11-30 గం. పగ్భహమున చనిపోయి రని తెలుపుటకు ఎంతయు విచారమగుచున్నది.

వీరివయస్సు 67 వత్సరములు. ఎట్టి జబ్బులేక ఆకస్మికముగ మరణించిరి. వీరు గతవారము నందే రైల్వే కేసుల గౌరవ మేజస్ట్రేటుగాను ఒరిస్సా ఫ్రాంచైజు కమిటీసభ్యులుగను నియమింపబడిరి.

వాతావరణస్థితి

1935 సం॥ మార్చినెల 29-వ తేది శుక్రవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	నవంబరు 1-వ తేదినుండి వర్షపు మొత్తము	మామూలు కన్న ఎక్కువ, లేక తక్కువ
గోపాలపూర్	89	76	0	8.4	—2.8
విశాఖపట్టణము	87	75	0	4.7	—1.4
కాకినాడ	97	75	0	4.5	—2.7
మచిలీపట్టణము	92	75	0	8.0	+0.5
కర్నూలు	102	81	0	2.2	+0.2
బళ్లారి	102	79	0	1.1	—1.7
కడప	104	79	0	3.6	—1.7
నెల్లూరు	98	5	0	4.3	—12.0
కడలూరు	89	77	0	15.8	—9.2
బెజ్వాడ	97	75	0	9.0	—2.6
నీలమ	100	79	0	4.8	—1.1
కోయంబుత్తూరు	98	74	0	2.1	—4.2
తిరుచునాపల్లి	99	79	0	7.5	—2.8
నాగపట్టణము	88	80	0	16.7	—15.0
మధురై	93	80	0	8.7	—4.4
పాంబన్	89	78	0	11.6	—11.2
పాలంకోట	0	0	0	2.8	—11.8
తిరునేంద్రము	91	80	0	9.4	—2.4
కొచ్చిన్	89	78	0	4.5	—7.2
మంగళూరు	89	79	0	1.6	—2.0
మెర్కారా	85	68	0	2.8	—2.0
మద్రాసు	91	75	0	4.6	—17.3
బెంగుళూరు	95	71	0	1.8	—3.0
కూనూరు	76	55	0	11.8	—0
కొడైకెనాల్	69	52	0.5	10.2	—8.4
కాలికట్టు	91	79	0	7.2	—0.8
కొలంబో	89	72	1.7	29.2	+0
బొంబాయి	86	78	0	8.2	+2.5
కలకత్తా	94	78	0	4.0	—0.8
కాన్పూరు	96	64	0	1.4	—0.6
ఢిల్లీ	83	65	0	3.8	+0.4
కరాచి	82	68	0	2.2	+0.7
లాహోరు	75	49	0	7.3	+4.1
లాల్మో	98	66	0	1.2	—1.1
మైసూరు	96	71	0	4.2	+0.6
నాగపూర్	102	70	0	1.6	—1.1
పెషావర్	71	45	0	7.3	+1.4
రంగూన్	97	72	0	1.2	—2.7
సిమ్లా	53	43	0	10.5	—0.5
అనంతపూర్	0	0	0	0.8	—0

పూనా, మార్చి 29:—

ఆస్నాములోను, ఘోటనాగ్‌పూర్, మైసూరు, కాశ్మీరములలో కొద్దివర్షపు చినుకులుపడెను. సిబిసాగర్‌లో 1½ అంగుళము, డిబ్రూగర్, తేజ్‌పూర్ చెర్రాపుంజిలలో ½ అంగుళము చొప్పున, సోనామార్గులో ¼ అంగుళము, కొడైకెనాల్‌లో 1¾ అంగుళమువరకు వర్షించెను. ఆస్నాములోను, ఉత్తర బర్మాలోను, బెలూచిస్థానములోను కొద్ది వర్షపు చినుకులు పడవచ్చునని సూచింపబడినది.

(ఆ. ప్రె.)

నేటి ప్రత్తిధర

బొంబాయి, మార్చి 29:—

నేటి ప్రత్తిధర రు. 216-8-0 తో ప్రారంభమయి నిలకడగనుండెను.

చివరధరలు:—

బోంబే ఏప్రిల్-మే	రు	216-4-0
డిటో జూలై,		213-8-0
ఉప్రూ మే		193-4-0
డిటో జూలై		192-4-0
బెంగాలు మే		128-4-0
డిటో జూలై		183-12-0

(ఆ. ప్రె. ప్రె.)



(K. P. S.)

కృష్ణంపేటలో యిండ్లు కాలుట:—నిన్న మధ్యాహ్నము పదిండ్లు ఒక గుర్రము కాలిపోయినవి.

(P. P. B.)

మదరాసు క్రైస్తవ యువజనసంఘము (వై. ఎం. సి. ఎ) వార్షికోత్సవము గౌ॥ న్యా॥ కింగుగారి అధ్యక్షతను జరిగెను.

మదరాసు విశ్వవిద్యాలయము

సెనెటు సమావేశము

సానుభూతి తీర్మానములు

చెన్నపురి, మార్చి 28:—

మదరాసు విశ్వవిద్యాలయము సెనెటు సమావేశము నేటిఉదయము వైస్‌చాన్సలరు శ్రీ. విటల్ హెన్నగారి అధ్యక్షతను జరిగెను.

డి॥ బి॥ వి. పి. మాధవరావు ఐ. సి. యి, W. H. H. చాట్జర్జన్, డి॥ బి॥ బి. మునుస్వామినాయుడు, డి॥ బి॥ యల్. ఏ. గోవింద రాఘవయ్యరు, డాక్టర్ బి. యస్. మల్లయ్యగార్లు అకాలమరణములకై సెనెటు సభవారు తమ సంతాపమును ప్రకటించుచు, వారల కుటుంబములకు సానుభూతిని అందజేయుచు సభవారు తీర్మానములను కావించిరి.

యూనివర్సిటికి స్వంతముద్రణాలయము

మదరాసు యూనివర్సిటికి స్వంతముగా ముద్రణాలయ మొకటి సంపాదించు విషయమై పట్టణములోని ముద్రణాలయమున వారిని విచారించి, దానిని నెలకొలుపుటకు ఎంత పెట్టుబడి కావలెనో ఆ విషయము నంతను తియారుచేసితిమనియు, సిండికేటుమెహరా విషయమును విచారించుచున్నారనియు వైసు చాన్సలరుగారు సమాధాన మొసంగిరి.

కళాశాలలలో దేహపరిశ్రమ

అన్ని కళాశాలలలోను దేహపరిశ్రమను విద్యార్థులకు గరవు విషమై కళాశాల కన్నింటికిని అంపిన ప్రశ్నావళిపై వారల అభిప్రాయములు వచ్చువరకు అవినయమును నిలిపియుంచితిమనిరి.

పత్రికారచనయందు ఉన్నత విద్య

పత్రికారచనయందు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులను ప్రవేశపెట్టు విషయములో కలకత్తా విశ్వవిద్యాలయమువారిని వార్తాపత్రికల సంపాదకులను విచారించి వైసు ఛాన్సలరుగారొక నోటును తయారుచేసిరి. సిండికేటువారి విషయము నొక ప్రత్యేక సంఘమువారి విచారణకంపిరి. విషయము విచారింపబడుచున్నదని తెలుపబడెను.

హిందీలో విద్వాన్‌పరీక్ష

హిందీభాషయందు విద్వాన్ కోర్సున కిలబస్సు మొదలైనవానిని నిర్ణయించు విషయము బోర్డు ఆఫ్ స్టడీసు వారిచే విచారింపబడుచున్నదనిరి,

1934 సాంవత్సరిక నివేదిక

1934 సం॥ పు సాంవత్సరిక నివేదిక ఫౌండర్ డెట్రాంగారి ఉపపాదన సభవారిచే ఆమోదింపబడెను,

శ్రీ, పి, యస్, వైద్యనాథయ్యరుగారునివేదిక మాట్లాడుచు, సాంకేతికపారిశ్రామికవిషయములను యూనివర్సిటిలో ప్రవేశపెట్టి, అందు డిగ్రీపరీక్షలు జరుపుటకాగల సన్నాహములు లోపుగా జరుగగలదని ఆశించుచున్నామనిరి.

సిండికేటు వారలనుండిగాక, ఉపాధ్యాయులలోనుండి పరీక్ష నిర్ణాయకులను నియమింతురనియు, యూనివర్సిటి యూనియనుకు సభ్యుల నధికము చేసెదరనియు నమ్ముచున్నామనిరి.

స్టాబ్యూటులను అమలు జరుపుటలో కొన్ని సవరణలను సిండికేటు వారు విచారింపసాగిరి.

* * *

సెనేట్ వార్షిక సమావేశము

మద్రాసు, మార్చి 29:—

మద్రాసు విశ్వవిద్యాలయము యొక్క సెనేటు వార్షిక సమావేశమందు నిన్నటిదినమున 1935-36 సం॥ బడ్జెటు స్వల్ప సవరణతో ఆమోదింపబడెను. ఈ సవరణ విశ్వవిద్యాలయమున కొక స్వంత ముద్రణాలయము యొక్క యవసరమును సిండికేటు యొక్క దృష్టికి తెచ్చుటకుగాను "ప్రచురణములు" క్రింద ప్రత్యేకింపబడిన మొత్తమునకు కోత తీర్మానముగ నుపపాదింపబడెను.

ఆంచనావేయబడిన రాబడి మొత్తము రూ 26,02,094, ఖర్చు రూ 25,50,512, నిలవ రూ 51,582.

ఇతర కోత తీర్మానముల విషయమున వైసు ఛాన్సెల్లరు సమాధానము చెప్పనవిసర, అన్నియును ఉపసంహరింపబడెను.

స్టూడెంట్సు యిన్‌ఫర్మేషనబ్యూరో" కొరకు రు. 2324, "ప్రచురణము" కొరకు రు. 35,850, "తమిళనిఘంటు" కొరకు రు. 24,450, "గ్రంథాలయభవనముల" కొరకు రు. 12,11,350 మొత్తములు గ్రాంటు చేయబడెను.

ఉన్నతపట్టములను, మాస్టరు ఆఫ్ లెటర్సు, డాక్టరు ఆఫ్ లెటర్సు, 1936-36 నుండి ప్రవేశపెట్టుటకు, పరిశోధనమందు ఎం. ఎ. డిగ్రీ, సి హెచ్. డి. డిగ్రీ, లను 1936-37 సం॥ అంతయు నుండి తీసివేయుటకును తీర్మానింపబడెను.

చక్రవర్తి జుబిలీ వేడుకలు

యస్. ఐ. ఎ. ఎ. లో ఏప్రిలు 19 వ తేదీనుండి 23 వ తేదీవరకు జరుపబడును

చక్రవర్తి జుబిలీ నిధి ఉపయోగార్థము వేడుకలు రాబోవు ఏప్రిలు 19 వ తేదీనుండి 23 వ తేదీ వరకు యస్. ఐ. ఏ. ఏ. ఆవరణయందు జరుపబడును. ఈ వేడుకలకు గేట్లు వద్దను యితరప్రదర్శనములందును ప్రవేశ కట్టనములు పుచ్చుకొను అధికారమును పీపుల్సుపార్కు మూరు పెవిలియనునందు రాబోవు ఏప్రిలు 2 వ తేదీ సాయంకాలము 5 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. కంట్రాక్టు మర్యాదుల వివరములు కార్యదర్శులనుండి వారి కార్యాలయములో ఉదయము 8 గంటలకునుండి 10 గంటలవరకును, సాయంకాలము 4 గంటలనుండి 8 గంటలవరకు బడయవచ్చును.

ఎ. వెంకటసుబ్బయ్యచెట్టి,
యం. ఏ., బి. యల్.

యస్. కణ్ణబోజనాయుడు,
గౌరవ కార్యదర్శులు.

మద్రాసు బెజవాడలకు టెలిఫోను

త్వరలో ఏర్పాటు చేయబడును

మద్రాసు, మార్చి 28:—

మద్రాసు బెజవాడలకు మధ్య టెలిఫోను సర్వీసు 1935 ఏప్రిలు 1 వ తేదినుండి ఏర్పాటు చేయబడుననియు, టెలిఫోను సర్వీసు, గుంటూరు కాకినాడ ఇతరస్థలములకు గూడా తరువాత కొద్ది దినములలో విస్తరింపబడుననియు, మద్రాసు పోస్టుమాస్టరు జనరలు ప్రకటించెను.

శ్రీ బైసాని మాధవచెట్టిధర్మనిధి

పైసంఘమువారు జరిపిన పన్నిపోటీ (వేదపఠనము)లో గెలిచినవారికి ది. బ. వి భాష్యమయ్యంగారు బహుమతులు పంచిపెట్టిరి. పురుషులకొసగబడిన బహుమతియగు నొక బంగారు పతకమును శ్రీసుందరరామానుజ భాగవతులవారు పడసిరి. స్త్రీలబహుమతిని బంగారు పతకమును లేడీ విల్లింగ్డన్ ట్రెయినింగు స్కూలుకు చెందిన శ్రీమతి కళ్యాణి అమ్మగారు పడసిరి. 75 రూ. విలువ కలిగిన యితర బహుమతులు యితర పోటీదార్లకు పంచిపెట్టబడెను. ఈపోటీయందు 61 మంది పోటీ జేసిరి. అధ్యక్షుడు ఉపన్యసించుచు సంఘము చేయుచున్న ఘనకార్యములను ప్రశంసించిరి.

సినిమాచిత్రముల ఎన్నిక

మదరాసు ఫిలిం లీగు గౌరవకార్యదర్శు లిట్లు వ్రాయుచున్నారు:—

గతవారములో చెన్నపురమున వేర్వేరు సినిమా హాలులందును, తదితరసంస్థలవద్దను 1:00 ఫిలిం బాలటు నమూనాలు పంచిపెట్టబడినవి. అన్ని కేంద్రములందును చాలా చురుకుగా ఎన్నికలు జరుగుచున్నటులు తెలియుచున్నది. ఇంకను ఇట్టి నమూనాకాగితము లందనివారు, ఈ యెన్నిక యందు పాల్గొనదలచినవారును, నగరమందలి సినిమాలవద్దగాని, మౌంటురోడ్డు 14-వ నెంబరులోగాని అడిగి వానిని బడయవచ్చును. నమూనాల నీవరకే బడసినవారు అందు వ్రాయవలసినదానిని వ్రాసి దగ్గరనున్న సినిమావారికి గాని, నెం 14 రు మౌంటురోడ్డునుగాని అంపగోరెదము. ఏప్రిలు 6-వ తేదితో వోటింగు ముగియును. కావున సినిమాప్రేక్షకు లీయవకాశమును జారవిడువక వెంటనే ఫారములను పూర్తిజేసి అంపెదరని ఆశించుచున్నాము.

దౌర్జన్యమునకై జరిమానా శిక్ష

మద్రాసు, మార్చి 29:—

రాయపురం సూర్యనారాయణచెట్టివీధినివాసి, పి, యస్, చొక్కలింగగ్రామణి అను నతడు గత 1-9-34 వ తేదీని ఆతని హోటలో చాలకాలమునుండి నివసించుచుండిన యల్లమ్మ అను నామె యింటిని నాశము చేసెనను నేరమునకై ఐ, పి, సి సెక్షను 427 క్రింద యస్ కోయిలపిళ్లగారు రాష్ట్రీ రెండవ మేజిస్ట్రేటు ముద్దాయికి 200 జరిమానా విధించిరి. జరిమానా చెల్లించనియెడల 3 మాసములు కఠిన శిక్ష అనుభవించులాగున విధింపబడెను. జరిమానా వసూలైనయెడల దానినుండి 150 రూ పరిహారముగ పిర్యాది కొసగవలయునని తీర్పుగావింపబడెను. పిర్యాది పల్లమ్మఅను నామె ముద్దాయియొక్క హోటలో గడిసెయందు చాలయేండ్లకాలమునుండి నివసించుచు 4 యేండ్లక్రితము ఒక కట్టడమును కట్టి నివసించుచుండెను. పిర్యాదితోట యజమానుడగు ముద్దాయికి నెలకు 1-8-0 రూ బాడుగ చెల్లించుచుండెను. పిర్యాది కట్టడము కట్టుటను ముద్దాయి ఆక్షేపించి స్థలము వదలివెళ్లి పొమ్మని ఆమెకు చాలచెప్పుచుండెను. పిర్యాది అందులకు నిరాకరించుచుండెను. ఒకనాడు పిర్యాది లేనపుడు ముద్దాయి ఆమె గృహమును నాశనము చేసెను.

శ్రీ భద్రాద్రిరామ బ్రహ్మోత్సవము

స్వస్తి శ్రీ భావనామ సంవత్సరము పంగుణి నెల 22 వ తేది (4-4-35) గురువారము మొదలు యువనామ సంవత్సరము చైత్రినెల 3 వ తేది (15-4-35) సోమవారమువరకు శ్రీ భద్రాచల శ్రీరామ బ్రహ్మోత్సవము జరిగెడికాలమున సెప్టెంబరు యట్లు భద్రాద్రి క్షేత్రమున ఏమగవారి పీఠమందు బొజ్జా రామస్వామిగారి యిటిక్కడ నుండు ఖాళీమైదానమున గోదావరీ నదీతీరవలి వేంద్ర కైంకర్యమును, శ్రీ భద్రాచల శ్రీ సీతాలక్ష్మణ భరతశత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రులవారికి పట్టుపీతాంబరములును, వెండిజల తారుని తయారుచేయబడిన వంకిమాలయును సమర్పింపనుద్దేశించియున్నాము కాన భగవద్భక్తులందరు పైని తెలుపబడిన కైంకర్యమునకు తోడ్పడి శ్రీరామచంద్రుని కృపకు పాత్రులగుదురని అంజలిబద్ధులయి ప్రార్థించుచున్నాడను.

మొగిలి రంగయ్యశెట్టి,
నెం. 32, సరస్వతీవీధి, పాతిచాకలపేట,
మదరాసు.

నగలవర్తకుని దుర్మరణము

అలహాబాదు, మార్చి 29:—

బరేలీలో నగలవర్తకుడొకడు బంగారము, నగలు మూటకట్టుకొని ఇంటికి వెళుచుండగా, దారిలో క్రొత్తవాడొకడు వీపుకి ఎదురుగా వచ్చి పిస్తోలుతో కాల్చెను. నగలవర్తకుడు స్పృహతప్పి క్రిందపడెను. అంతట వీరి స్వాధీనమునందున్న నగల మూట అపహరించి యువకుడు వారికి బుద్ధిచెప్పెను. వర్తకుడుఆసుపత్రిలో చనిపోయెను. పోలీసు విచారణ జరుగుచున్నది. (ఆ. ప్రె)

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 30 వ తేదీ సాయం. 6-51 గం
31 వ తేదీ సాయం. 6-51 గం.

మద్రాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 30 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు శ్రీకివాలూరు యస్. మీనాక్షిసుందరం పిళ్లగారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము)

మైలాపూరు రసికరంజని సభ :—

పై సభ యాజమాన్యమున రేపు 30 వ తేదీ శనివారము సాయం. 5 గం. మైలాపూరు యండలి సుందరేశ్వరుడు హాలులో బ్రహ్మశ్రీ మాంపడి చిదంబర భాగవతులవారు "కుచేలోపాఖ్యానం" కాలక్షేపమును జరిపెదరు.

చెన్నపురి ఆంధ్రమహాసభ పింగ్‌పాంగ్ పందెములు

చెన్నపురి ఆంధ్రమహాసభయందు పింగ్‌పాంగు పందెముల కడపటిపోటీ రాబోవు ఆదివారమున (17 గిడ్డింగివీధి) జరుగగలదు. పోటీ ముగిసిన పిమ్మట శ్రీ యం. సుదర్శనమయ్యంగారు బహుమతులు పంచి పెట్టెదరు. పోటీదార్లు సభ్యులు హాజరు కా ప్రార్థితులు.

నూతన భీమాపత్రిక

జయ విజయ యిన్‌షూరెన్సు కంపెనీ డైరెక్టరుగారగు శ్రీయుత జమిలి సమ్మాళ్వారు శ్రీయుత గండవరపు రామకృష్ణ రావుగార్ల సంపాదకత్వమున నూతన భీమాపత్రిక యొకటి త్వరలోనే వెలువడును. మొదటి పంచిక సంవత్సరాదినాడు ప్రకటింపబడుచున్నది. దీనియందు వివిధ ఆర్థిక, భీమావిషయములు చర్చింపబడును. ఈ పత్రిక ఆంధ్ర తమిళ భాషలలో ప్రకటింపబడును.

వై. యం. ఐ. ఏ. వార్షికోత్సవము

వై. యం. ఐ ఏ యొక్క 21 వ వార్షికోత్సవము రేపు 30 వ తేదీ శనివారము సాయం 5-15 గం గోకలేహాలులో జరుపబడును. భారత మహిళా సంఘ కార్యదర్శి హెచ్. యం. దాదాభాయిసతిగారు "సంఘములో యువకులస్థానము" "అను విషయముపూర్వి ఉపన్యసింతురు. శ్రీ వి. వి. భగీరతి అను చిత్రకారుని యొక్క చిత్రముల ప్రదర్శనములు జరుగును. డా॥ జి. యస్. అరుండేలుగారు అధ్యక్షత వహించెదరు.

రాకపోకలు

మద్రాసు, మార్చి 29:—

రి. బ. యస్. గోపాలస్వామి అయ్యంగారు కరవుకమిషనరు నిన్న రాత్రి సంతకల్లుకు వెళ్లిరి.

సర్ సి. వి. రామన్‌గారు నిన్న బెంగ్లూరు నుండి చెన్నపురికి వచ్చి అదే రాత్రి వాల్తేరుకు వెళ్లిరి.

రా॥ బి॥ పి. తాడ్‌లింగంగారు నిన్న రాత్రి వాల్తేరుకు వెళ్లిరి.

శ్రీ వి. యస్. సుందరంగారు నేడుదయమున ఢిల్లీకి వెళ్లిరి.

గౌ॥ బి. రామచంద్రారెడ్డిగారు నేడుదయమున వాల్తేరుకు వెళ్లిరి.

కార్పొరేషను ఆరోగ్యప్రచారము:—

ఈ క్రింది కార్యక్రమము ననుసరించి మాజికు లాంతరు సహాయముతో ఆరోగ్యవిషయిగ ఉపన్యాసము లొసగబడును.

ఉత్తరరేంజి:— రేపు 30 వ తేదీ సాయంకాలము 6-30 గంటలకు చెల్లముత్తుసందు ముత్యాలపేట డినిజను. "మలేరియా" వరతియార్‌వీధి, పెదునాయకన్‌పేట.

దక్షిణరేంజి:— "కుయరోగము" జగన్నాథపురం మాడలుస్కూలు చెట్‌పట్ "కుష్ఠరోగము" కార్పొరేషను బాలుర పాఠశాల మీర్ బక్షీఆలీవీధి పురుప్పాక్కం.

మద్రాసు కార్పొరేషను పనివాండ్రసభ

కార్పొరేషను పనివాండ్రందరిని సంఘముగా జేర్చు నుద్దేశ్యముతో యీ వారమున ఎగ్మోరు ఫెంటుగేటు, కొరుకుపేట, రాయపురం డిపోలందు సభలు జరుపబడెను. పనివాండ్రు అధిక సంఖ్యాకులగ సభలందు హాజరైరి. వేతనములు, బోనసు, పనిచేయవలసిన గంటలు, పరిహారములు, మొదలగు విషయములగూర్చి వారి కున్న కష్టనిష్ఠురములు తెలుపబడెను. పి. ఆర్. కే. శర్మా, యస్. శ్రీరాములునాయుడు, సంగు సుబ్రహ్మణ్యం, ఆర్. సభాపతిమొదల్యారుగార్లు పనివాండ్ర పరిస్థితుల గూర్చి మాట్లాడుచూ ఒక బండివాడు ఎద్దుతో పొడుచబడి చనిపోయినను పరిహారము నొసగబడలేదని తెలిపిరి. పనివాండ్రు తమ పరిస్థితులను బాగుపరుచు కొనుటకు అందరు సంఘ సభ్యులుగా చేరి అన్ని విషయములందు ఐకమత్యముతో హక్కులకు గాను పోరాడవలెనని నుడివిరి.

వార్తాపత్రికలు

గ్రాండు నేషనలు గుఱ్ఱపు పందెములు

నేడు జరుగనుండుట

లండన్, మార్చి 28:—

ఎయిస్ట్రీలో నేటిరోజు జరుగనుండు గ్రాండు నేషనలు గుఱ్ఱపుపందెములకు ఎన్నడునూరని జన సంఖ్య వచ్చునని ఊహింపబడుచున్నది. ఏలననగా వెనుకటి వత్సరము యీపందెములలో గెలిచిన గోల్డన్ మిల్లరు అను గుఱ్ఱము యీవత్సరముకూడ గెలువ ప్రయత్నించగలదు.

ఒకే గుఱ్ఱము గ్రాండు నేషనలు పందెమును వరుసగ రెండేండ్లు గెలుచుట అగుదు. వెనుక 1850-51 సంవత్సరములలో ఏబెర్డ్‌కవర్ అను గుఱ్ఱమును, కలదు. మను గుఱ్ఱము 1869-70 సంవత్సరములలోను గెలిచియుండెను. పై గుఱ్ఱములతోపాటు యీ గుఱ్ఱమును గోల్డన్ మిల్లరు కూడ నెరవేర్ప యత్నించుచుండెను. 12-7 స్టోనుల బరువుతో వెనుక 4 గుఱ్ఱములు మాత్రమే యీపందెములందు గెలిచియుండెను. గోల్డన్ మిల్లరు గెలుచునని గుఱ్ఱపు పందెముల అభిమానులందరు ఆశించుచున్నారు. ఈ గుఱ్ఱము గెలిచిన యెడల బుక్కీలు ఎక్కువ నష్టపడుదురు యందును గాని వారందరు సిద్ధముగా గెలువకూడదని ఆశించుచున్నారు. ఖాయిదు టాషినాయిస్ గుఱ్ఱము గెలిచినను వారికి నష్టమే యగును. వేల కొలది జనులు పందెములకు రాగలరని ఊహింపబడుచున్నది. 30000 మంది ప్రేక్షకులు కూర్చొనుటకు వీలుండునట్లు 60 స్టాండులు ప్రెయినులు బ్రిటిషుదేశమం దంతటనుండి పందెముల స్థానమునకు రాగలవు. ఈ బండ్లేగాక వీటితో లోకలు బండ్లు కూడా చేరి మధ్యాహ్న 11 గం॥ నుండి 1-30 గంటల లోపుగ ప్రతి రెండు నిమిషములకు ఒక బండి పందెముల స్థానమునకు వచ్చుచుండును. చర్చర్గ్లు నుండి 40 ఆటోరిక్షాలు విమానములు రేస్ కోర్సునకు యీ ప్రజలను గొంపోవును.

(రూటర్)

జర్మన్ యువతికి 12 యేండ్ల కఠిన శిక్ష

బెర్లిన్, మార్చి 27:—

సైనికశాఖ రహస్యములను వెలిబుచ్చినందులకై 25 యేండ్ల ప్రాయము గల జర్మన్ యువతికి 12 యేండ్లు కఠినశిక్ష విధి పబడినట్లు తెలియుచున్నది. (యూ. ప్ర. లం)

నర్సరావుపేట డి॥ము॥ కోర్టు

O. S. 64²/27. A S. 81/30.

పిటిషనర్లు:—భోగి వెంకటనారాయణ, వగైరాలు.

రెస్పాండెంట్లు:—భోగి నీలకంఠశాస్త్రి వరఫ్ నీలకంఠం వగైరా.

ఈ నెంబరులు 1-2 రెస్పాండెంట్లు O. S. 649/27, A. S. 81/30 డిక్రి అమలులో స్వాధీనము చేసుకొనిన ఆస్తిలోనుంచి 1 వ పిటిషనరుకు ¾ వంతున్నూ, 2-3 పిటిషనర్లకూ ¼ వంతున్నూ 4-5 పిటిషనర్లకు ¼ వంతున్నూ, 1-2 రెస్పాండెంట్ల నుంచి తిరిగి స్వాధీనం చేయించవలసిన్నిధి పిటిషనర్లు పిటిషను దాఖలుచేయగా 1 వ రెస్పాండెంటు నోటీసునిమిత్తం 5 4-25 తేదీకి వాయిదా వేసినారు. గనుక వాయిదా నాటికి 1 వ రెస్పాండెంటుకు గల ఆక్షేపణలు కోర్టువారితో మనవిచేసుకొనవలయును.

యనమండ్ర సాంబశివశాస్త్రి,
పిటిషనర్ల తరపు వకీలు.

మానసోల్లాసినీ మాత్రలు

30 మాత్రలకు 0-10-0

(పది జాలాలు)

వెల జులభము! గుణము సుధికము!!

(పోషకఖర్చులు ప్రత్యేకము)

శరీరములో ఉజ్జీవిస్తూనుండే కలిగిన వైద్యశాస్త్రములకు తమాత్రలు వివాహోత్సవము, ఆకర్షణము, ఆరుచి, జీవుపంగలం, అగ్నిమాంద్యము, అతిదాహము, బద్ధకము, సర్వాంగములయందు జలదరింపు, పిక్కలు, పొర్లు మొదలగు జానిలయందు కలిగెడి నొప్పులకు ఔషధాలై పేరుమీద తుంచి ఆరోగ్యవంతులు చేయును.

మాత్రలు కేవలం తమ కొరకు మాత్రమే పెంచి మాస్తున్నాము. ఇందు వారికి ఉపయోగములు చేరినవి. ఆనందభరితులై మాకు వ్రాయుచుండిరి. ఇకపోతే బాధితులు యదార్థ వివరములు తెలుసుకొనగలరు.

వివరజాబు:— (150-2)

ఆయుర్వేద వైద్యనిలయము

ఎలమర్రు పోస్టు, నిడుమోలు, (కృష్ణాజిల్లా)

ఉదయశంకరునకు సన్మానము

గానమందిరమున సభ జరుగుట

చెన్నపురి, మార్చి 28:—

ప్రాచ్యనాట్యకళాపారంగతులకు విమ్కా, ఉదయశంకరులకు చెన్నపురి పౌరులు నిన్నటి సాయంత్రము గానమందిరమునందు ఘనమగు స్వాగత మొసంగి, వారల కళాప్రావీణ్యమును కొనియాడిరి. శ్రీయుతులు సి. రాజగోపాలాచారి, కె. భాష్యం, కె. గోవిందరాజాచారి, కె. రామకోటీశ్వరరావు, దర్శి చెంచయ్య, సుభద్రమ్మగార్లు, టి. కేశవరావు, వి. ఆర్. చిత్రగార్లు తదితరు లనేకులు సభ నిండియుండిరి.

శ్రీ ఇ. కృష్ణయ్యగారు సింక్, ఉదయశంకరులకు స్వాగతి ముదంగుచు, భారతవర్షమునకు ప్రపంచములో చేరు, ప్రతిష్ఠలేని కాలములో భారతీయుల కాతడు విశ్వాసము కలించి, నలుపురితోపాటు తిరుగజాలనిస్థితిలో ఉదయశంకరుడు ప్రాచ్య నాట్యకళావిజ్ఞానదీధితులను ప్రాగ్దేశములకు ప్రాకించి, భారతదేశ ఖ్యాతిని దిగంతములకు వ్యాపింపజేయజాలె ననిరి. శాస్త్రగ్రంథముల నంటిపెట్టుకొని, అనవద్య మిదనిషేధ మనుచు ఆంక్షలు బెట్టెడి పవాతనవాదులు కొందరు కళావిషయములందును కలరనియు, అట్టివారికి కొందరకు ఉదయశంకరుని నృత్యములు రచింపకపోవచ్చు నేమో గాని, మనదేశపు పౌరులు వీరి నృత్యముల నధికముగా నాదరించి, ప్రశంసించి రనియు, ఏనాడో శతాబ్దములక్రిత మేర్పడిన శాస్త్రమునందు గాని, కళయందుగాని మార్పులను చేయరాదనెడి నిషేధము అర్థములేని దనియు, ఏ కళయందుగాని నూతనసృష్టి వాంఛింపదగినదే యనియు, అట్టి సృష్టి చేయుగలవారు ఉదయశంకరుని బోలినవారే యనియు నుడివిరి.

శ్రీ ఉదయశంకర్ లేచినిలచి సభ్యులకు ప్రణమిల్లెను. సభ్యులనుక్షుమున నిలచి తాను నాట్యశాస్త్రమునుగురించి మాటాడజాల ననెను. దక్షిణదేశమందలి దేవాలయములు, దిగ్గజములను సందర్శించుచు దేశపర్యటనము కావించితి ననెను. శిల్పము, చిత్రరచనలనుండి తాను నాట్యమును నేర్చినని పలువురు తలంచుచున్నారనియు పుస్తకముల నుండికూడ కొంత నాట్యమును గ్రహింపవీలున్నను అంతమాత్రమున నేకళ అబ్బదనియు భారతదేశమందలి ప్రాచీన మహోన్నతవిషయము లనేకములు తమ కుత్సాహము నొసంగి తమలో నుండిన కళాభిరతిని పైకి ఉబికించెననియు, తమ జీవితమంతయూ తాము విద్యను గ్రహించుటకే పరిశ్రమ చేయుచున్నామనియు, ఇకముందును జ్ఞానము పార్జనమే తన కర్తవ్యమనియు తాను ప్రదర్శించెడి కళ ప్రజకు నచ్చినచో తాను ధన్యుడనే ననియు, ప్రజలు మెచ్చకున్నను వారి యాశీస్సుచే తాను మున్ముందు దభివృద్ధి గాంచగల ననియు అతి వినమ్రులై పల్కిరి.

శ్రీ సి. రాజగోపాలాచారిగారును, ఉదయశంకరుని కొనియాడుచు, టాగోరు, గాంధి మొదలైనవారితరి ఉదయశంకరుడును భారతవర్షమున కమూల్యమును సొత్తనియు, భారతదేశమందలి నాట్యము కేవలము భౌతికము గాక, ఆధ్యాత్మికముకూడ ననియు పల్కిరి.

ఉదయశంకరుడును, వారిబృందమును నిన్నటిరాత్రి సింహళమునకు ప్రయాణమై వెళ్లిరి.

"రైతులనుద్ధరింపుడు"

అయోధ్య తాలూక్దారులకు గవర్నరు సర్ హారీహైగుగారి హితవు

లక్నో, మార్చి 27:—

అయోధ్య తాలూక్దారుల సన్మానపత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు గవర్నరు సర్ హారీ హైగుగా రీక్రింది హితవొసంగిరి:—

"గ్రామస్థుల జీవితము దుర్భర మగుచున్నది. వీరికి సహాయ మవసరము. మీరు వీరికి పలువిధముల తోడ్పడగలరు. రైతుల నుద్ధరించినచో, వారు తమఋణ ముంచుకొనక మీ శ్రేయ సౌభాగ్యమునకు కృషి సల్పుదురు.

మీరు కోరు రక్షణలు ఇండియాబిల్లులో చేర్చబడియున్నవి. భూస్వాములవలన ఉపయోగములేదని భావించుట పొరపాటు. విప్లవమును ప్రేరేపించు నట్టి మార్పులవలన సంఘమునకు అంతగా ప్రయోజనముండదు." (అ. ప్రె.)

దోపిడిగాండ్ర నెదిరించుట

అహమదాబాదు, మార్చి 29:—

బరోడా సంస్థానములోని మేడా గ్రామమున 20 మంది దోపిడిగాండ్లు ప్రవేశించి తుపాకులను కాల్చిరి. గ్రామస్థులు ఎదరిచేతికి దొరికినది వారు తీసుకొని దోపిడిగాండ్ర నెదిరించిరి. పలువురు స్త్రీలు గూడ తమ సాహసమును చెల్లించిరి. రెండు వైపులనుండి తుపాకులు కాల్చబడినవి. గంట సేపటికి నలుగురు గ్రామస్థులు, దుర్గురు దోపిడిగాండ్రు గాయపడిరి. సంస్థాన పోలీసువారు ఆగ్రామమునకు వెళ్లిరి. (అ. ప్రె.)

ఇండియను కామర్సు యిండస్ట్రీసు ఛేంబర్సు ఫెడరేషను వార్షికసభ

ఈనెల 30-31 తేదీలను ఎనిమిదవ వార్షికసభ జరుగును

అహమదాబాదు, మార్చి 27:—

ఈనెల 30-31 తేదీలలో అహమదాబాదు మిల్లు ఏజెంటుకు కస్తూరిబాయి లాలుబాయిగారి అధ్యక్షతక్రింద యిండియను ఛేంబర్సు ఆఫ్ కామర్సు అండ్ యిండస్ట్రీసు ఫెడరేషను ఎనిమిదవ వార్షికసభ జరుగును. "శ్వేతపత్రములో కంటెను యిండియా బిల్లులో బ్రిటిషు వాణిజ్య పరిశ్రమలకు రక్షణలు చాల హెచ్చుగానున్నది. అందువలన ఆర్థిక స్వాతంత్ర్య మంతరించును. భారత వాణిజ్య పరిశ్రమల అభివృద్ధికి నిరోధము కలుగును గాన యీ సభవారు క్రొత్త యిండియా బిల్లును నిరసించుచున్నారు. (2) ఫెడరలు రైల్వేబోర్డు నేర్పరుచుట వలన భారత వాణిజ్య పరిశ్రమలకు నష్టము కలుగును." (3) "స్టీమరులకు సంబంధించిన సూచనలకలన భారత వాణిజ్య నౌకల అభివృద్ధి యెన్నటికిని గూడ కలుగదు." (4) "అధినివేశములలో నివసించు చున్న భారతీయుల విషయమున కలోనియలు ఆఫీసువారు గాంధిమహాత్ముని పద్ధతికి ప్రతికూలురుగా నున్నారు. వీరి పోకడలను సరోధింపకపోయినచో అధినివేశములలో నివసించుచున్న భారతీయుల కధికముగ నష్టము కలుగును. (5) "బంగారును యిండియానుండి ఎగుమతి చేయకూడదని దొరతనమువారు ఉత్తరువు చేయవలెను. (6) ఇండియా బ్రిటిషువాణిజ్య ఒడంబడిక విషయమున అసెంబ్లీవారు చేసిన నిర్ణయము ప్రకారము యిండియా దొరతనమువారు పని చేయకపోవుట అనుచితము. భారత వర్తకులతో నాలోచించకుండ బ్రిటిషు వర్తకులను పారిశ్రామికులను యిండియా దొరతనముతో ఒడంబడిక చెసికొనగూడదు". అను తీర్మానములు ఆ సభలో చర్చింపబడును. (అ. ప్రె.)

ఫోర్టుసెంటుజార్జి గెజెట్టు

(26—3—35)

పోలీసు

శ్రీ కరుణాకర నాయరుగారు డిప్యుటీపోలీసు సూపరింటెండెంటు సెలవునుండి రాగానే బళ్లారి జిల్లాసూపరింటెండెంటుగ, జే. యం. గ్రీనుగారికి బదులుగనియమింపబడిరి.

యం. వెంకటస్వామినాయుడుగారు పోలీసు ఇన్‌స్పెక్టరు బళ్లారిజిల్లా పోలీసు డిప్యుటీ సూపరింటెండెంటుగ విశాఖపట్టణంజిల్లా నరసపట్టణము సబ్‌డివిజనుకు మార్చబడిరి.

స్పెషలు

గౌ॥ సర్ కే. వి. రెడ్డిగారు ప్రభుత్వకార్య నిర్వాహకవర్గము ఉపాధ్యక్షులుగా గవర్నరుగారి చే నియమింప బడిరి.

శిలా శాఖ

ఆర్. యస్. అయ్యంగారు ఇండియనులా రిపోర్టర్సు సంపాదకుడుగ మరి 5 ఏండ్లకాలముండుటకు నియమింపబడిరి.

యం. రంగనాథాచార్యాగారు అస్కాయందు జిల్లామునసబు, అమలాపురం సబ్‌కోర్టునందు సబార్డినేటు జడ్జిగ, చక్రపాణి నాయుడిగారి స్థానే నియమింపబడిరి.

ఈ క్రిందివారు ఆయాస్థలములందు బెంచి మేజిస్ట్రేటులుగ నియమింపబడిరి.

పి. లక్ష్మీనరసింహంగారు అమలాపురం, తూర్పుగోదావరిజిల్లా.

పి. రామచంద్రయ్యగారు బళ్లారి జనాబ్ పటాన్ రసూల్ ఖానుసాహెబుగారు కావలి, నెల్లూరుజిల్లా.

(రెవిన్యూశాఖ)

జి. ఇ. ముతురులాండిగారు తూర్పుగోదావరి ట్రెజరీ డిప్యూటీ కలెక్టరు తూర్పుగోదావరి ఏజెన్సీ జిల్లాబోర్డుపభ్యుడుగను ఉపాధ్యక్షుడుగను నియమింపబడిరి.

(అభివృద్ధిశాఖ)

యం. నికలరావుగారు సామర్లకోట ఫారం మేనేజరు వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరుగ గుంటూరు రెండవ సర్కిలుకు నియమింపబడిరి.

(పబ్లికు వర్క్సుశాఖ)

జే. యల్. థామ్సన్‌గారు తన బాయిలర్సు చీఫ్ ఇనస్పెక్టరు ఉద్యోగము తో పాటు బళ్లారిసర్కిలు పూర్తి చార్జి వహింప నియమింపబడిరి.

(స్థానిక స్వపరిపాలనశాఖ)

బి. యం. సుందరవదనంగారు రాయపేట ఆసుపత్రి లో గౌరవ పర్జను జనరలు ఆసుపత్రి నూతన శస్త్ర చికిత్సశాఖకు మార్చబడిరి.

బి. పరోత్తమ మల్లయ్యగారు మద్రాసు కార్పొరేషను సభ్యుడుగ ఎన్నుకోబడిరి.

జి. పి. అలెగ్జాండరుగారు కార్పొరేషనువారిచే మద్రాసు పోర్టుట్రస్టీగ ఎన్నుకోబడిరి.

మెడికల్

కే. గోపాలమీనన్‌గారు సివిలు అసిస్టెంటు సర్జను సెలవునుండి రాగానే పర్లాకిమిడి ఆసుపత్రియందు పర్జనుగా సి. సీతారామరాజుగారికి బదులుగా నియమింపబడిరి.

బెంగాల్ నాగపూర్ రైల్వేకంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లండులో యింకార్పొరేటుకాబడినది.)

నోటీసు

1935 సం॥రము ఏప్రిల్ 1-వ తేదీనుండి టైంటేబిలు మార్పు.

1935 సం॥రము ఏప్రిల్ 1-వ తేదీ లగాయతు పైరైల్వే టైంటేబిలునందు దిగువ తెలియబరచిన ముఖ్యమైనమార్పులు చేయబడును.

2 వ నెంబరు అప్ బాంబే మెయిలు హౌరా నుండి సాయంత్రము 6-45 నిమిషములకు బయలుదేరి నాగపూరు మరునాడు సాయంత్రము 4-10 నిమిషములకును, బొంబయి ఉదయం 7-30 నిమిషములకును చేరును.

1 వ నెంబరు డౌన్ బాంబే మెయిలు బొంబయినుండి సాయంత్రము 5-50 నిమిషములకు బయలుదేరి నాగపూరుకు ఉదయము 8-30 నిమిషములకును హౌరాకు 6 గంటలకును చేరును.

11 వ నెంబరు డౌన్ నాగపూరు - హౌరా ప్యాసెంజరు నాగపూరునుండి యిప్పటివలెనే బయలుదేరి హౌరాకు సాయంత్రము 5-36 నిమిషములకు చేరును. ఇది బగ్‌నాస్, అందూల్ స్టేషనులలో ఆగదు.

13 వ నెంబరు డౌన్ నాగపూర్ - హౌరా ప్యాసెంజరు నాగపూరునుండి రాత్రి 9-20 నిమిషములకు బయలుదేరి హౌరాకు ఉదయము 5 గంటలకు చేరును.

76 నెంబరు అప్ గోండియా - నాగపూర్ లోకల్ గోండియానుండి ఉదయము 7-12 నిమిషములకు బయలుదేరును.

68 వ నెంబరు అప్ బిలాస్‌పూర్ - కాట్ని ప్యాసెంజరు బిలాస్‌పూరునుండి ఉదయము 8-7 నిమిషములకు బయలుదేరి కాట్ని సాయంత్రము 4-29 నిమిషములకు చేరును.

67 వ నెంబరు డౌన్ తిరుగు ట్రెయిను కాట్ని నుండి ఉదయము 5-20 నిమిషములకు బయలుదేరి బిలాస్‌పూరుకు మధ్యాహ్నము 1-50 నిమిషములకు చేరును.

70 వ నెంబరు అప్ బిలాస్‌పూరు - కాట్ని ప్యాసెంజరు బిలాస్‌పూరునుండి రాత్రి 9-49 నిమిషములకు బయలుదేరి కాట్ని ఉదయము 6-46 నిమిషములకు చేరును.

179 డౌన్ అనుపూర్ - చిర్మిరి ప్యాసెంజరు అనుపూర్‌నుండి మధ్యాహ్నము 1 గంటకు బయలుదేరును.

180 అప్, తిరుగురైలు చిర్మిరినుండి వుదయము 6-5 నిమిషములకు బయలుదేరి అనుపూర్ వుదయము 9-28 నిమిషములకు చేరును.

282 అప్ తుంసార్ - టికోడి మిక్స్‌డ్ బండి తుంసార్‌నుండి వుదయము 11-15 నిమిషములకు బయలుదేరి టికోడి మధ్యాహ్నము 1-49 నిమిషములకు చేరును. 281 డౌన్ తిరుగురైలు టికోడి నుండి మధ్యాహ్నము 2-45 నిమిషములకు బయలుదేరి టుంసార్‌రోడు సాయంత్రము 5 గంటలకు చేరును.

140 నెంబరు అప్ రాయిచూరు - ధంతారి మిక్స్‌డ్ రాయిపూరునుండి వుదయము 7-40 నిమిషములకు బయలుదేరి ధంతారి పగలు 11-54 నిమిషములకు చేరును.

189 డౌన్ తిరుగురైలు ధంతారినుండి సాయంత్రము 4 40 నిమిషములకు బయలుదేరి రాయిపూరుకు రాత్రి 8-35 నిమిషములకు చేరును.

142 అప్ రాయిపూర్ - రాజం మిక్స్‌డ్, రాయిపూర్‌నుండి సాయంత్రము 5-26 నిమిషములకు బయలుదేరి రాజం రాత్రి 8-15 నిమిషములకు చేరును.

141 డౌన్ రాజంనుండి వుదయము 8-4 నిమిషములకు బయలుదేరి రాయిపూరుకు వుదయము 10-38 నిమిషములకు చేరును.

126 అప్ లైట్ ట్రెయిను చక్రధర్‌పూర్ నుండి ఉదయము 6-26 నిమిషములకు బయలుదేరి చైబాసా ఉదయము 8-4 నిమిషములకు చేరును.

122 నెంబరు అప్‌లైట్ ట్రెయిను రాజకార్వర్ ఉదయము 10-20 నిమిషములకు బయలుదేరును. 121 డౌన్‌తిరుగుబండి చైబాసానుండి ఉదయము 8-4 నిమిషములకు బయలుదేరును.

22 అప్‌పూరీ-విశాఖపట్టణము టౌన్ ప్యాసెంజరు పూరీనుండి మధ్యాహ్నము 2-1 నిమిషములకు బయలుదేరి విశాఖపట్టణము టౌన్ ఉదయం 6.15 నిమిషములకు చేరును. 21 డౌన్ తిరుగుబండి కొద్దిగా మార్పుచేయబడును.

25 డౌన్ పూరీ - టాల్చార్ మిక్స్‌డ్‌బండి పూరీనుండి ఉదయము 2-40 నిమిషములకు బయలుదేరి టాల్చారు యిప్పటివలెనే చేరును.

45 నెంబరు డౌన్ విశాఖపట్టణము టౌన్ రాయిచూరు ప్యాసెంజరు విశాఖపట్నమునుండి మధ్యాహ్నము 3 గంటలకు బయలుదేరి రాయిపూరు ఉదయము 8-47 నిమిషములకు చేరి 2 వ నెంబరు అప్ మెయిలు పెట్టెలను అందించును.

ప్రస్తుతము రాయిపూరు రాయగడలమధ్య పోవుచున్న 105 నెంబరుడౌన్, 106 అప్ ట్రెయినులు 275డౌన్, 276 అప్ ట్రెయినులుగా మార్చబడును.

ఈ క్రొత్త సర్వీసు రాయిపూరు కేశింగ స్టేషనులమధ్య నడచును. 275 నెంబరు డౌన్ కేసింగనుండి మధ్యాహ్నము 1-5 నిమిషములకు బయలుదేరి రాయిపూరు రాత్రి 8-12 నిమిషములకు చేరును. 276 నెంబరు అప్ రాయపూరునుండి ఉదయము 6-20 నిమిషములకు బయలుదేరి కేసింగ పగలు 12-35 నిమిషములకు చేరును.

105 నెంబరు డౌన్ విశాఖపట్టణము టౌన్ నుండి సాయంత్రము 5-20 నిమిషములకు బయలుదేరి విజయనగరము రాత్రి 7-20 నిమిషములకు చేరును. మరునాటి యుదయము 105-ఎ నెంబరుగా మారి విజయనగరమునుండి ఉదయము 8-20 నిమిషములకు బయలుదేరి రాయగడ మధ్యాహ్నము 12-19 నిమిషములకు చేరును.

276 అప్ 106 అప్ ట్రెయినుగా మారును. ఇది రాయగడనుండి మధ్యాహ్నము 2-20 నిమిషములకు బయలుదేరి విశాఖపట్టణము టౌను రాత్రి 9-5 నిమిషములకు చేరును.

క్రొత్తగా ఒక లైటు ట్రెయిను చీపురుపల్లి-రాయగడ స్టేషనులమధ్య నడచును. అప్ డైరెక్షనులో యీబండి చీపురుపల్లినుండి సాయంత్రము 6-20 నిమిషములకు బయలుదేరి రాయగడ రాత్రి 12-19 నిమిషములకు చేరును. తిరుగుడైరెక్షనులో యీబండి రాయగడనుండి ఉదయము 6 గంటలకు బయలుదేరి చీపురుపల్లి ఉదయము 11-12 నిమిషములకు చేరును.

53 డౌన్ భద్రక్—ఖరగపూరు లోకల్ బండి భద్రక్‌నుండి ఉదయము 8-15 నిమిషములకు బయలుదేరి ఖరగపూరు మధ్యాహ్నము 2-16 నిమిషములకు చేరును.

175 నెంబరు డౌన్ బారిపాడ రుప్సామిక్స్‌డ్ బండి బారిపాడనుండి మధ్యాహ్నము 2-25 నిమిషములకు బయలుదేరి రూప్సాసాయంత్రము 5-47 నిమిషములకు చేరును.

84 నెంబరు అప్ హౌరాబర్కాకానా ప్యాసెంజరు హౌరానుండి యిప్పటివలెనే బయలుదేరును. ఇది ఉలుబారియాస్టేషనువద్ద ఆగదు.

83 నెంబరు డౌన్‌తిరుగుబండి బర్కాకానానుండి యిప్పటివలెనే బయలుదేరి హౌరా ఉదయము 5-46 నిమిషములకు చేరును.

15 నెంబరు డౌన్ గోమో-హౌరా ప్యాసెంజరు గోమోనుండి యిప్పటివలెనే బయలుదేరి హౌరాకు రాత్రి 7-51 నిమిషములకు చేరును.

18 వ నెంబరు అప్ హౌరా చక్రధర్‌పూరు ప్యాసెంజరు పురిలియా మీదుగా బయలుదేరిపోవును. ఇది అందుల్ స్టేషనులో ఆగక ఉలుబారియా దుల్తి స్టేషనులలో ఆగును.

హౌరా సబర్బన్ సర్వీసు

క్రొత్తగా డౌన్ లోకల్ బండి ఒకటి నడచును. ఇది ఉలుబారియానుండి రాత్రి 8 గంటలకు బయలుదేరి హౌరా రాత్రి 9-30 నిమిషములకు చేరును. ఇది అన్నిస్టేషనులవద్ద ఆగును

35 వ నెంబరు డౌన్ మచాడ లోకలుబండి మచాడనుండి ఉదయము 4-45 నిమిషములకు బయలుదేరి హౌరాకు ఉదయము 7 గంటలకు చేరును.

30 నెంబరు అప్ దౌల్తి లోకలుబండి హౌరానుండి సాయంత్రము 4-22 నిమిషములకు బయలుదేరి బగ్‌నాస్ స్టేషనులో ఆగిపోవును.

28 నెంబరు అప్ ఉలుబారియా లోకలుబండి హౌరానుండి సాయంత్రము 5-40 నిమిషములకు బయలుదేరి ఉలుబారియాకు రాత్రి 7-14 నిమిషములకు చేరును.

32 వ నెంబరు అప్ మచాడ లోకలుబండి హౌరానుండి యిప్పటివలెనే బయలుదేరి అందూల్ స్టేషనువద్దను, ఉలుబారియానుండి అదనపు స్టేషనులవద్దను ఆగును.

34. నెంబరు అప్ మచాడ లోకలుబండి హౌరానుండి సాయంత్రము 6-28 నిమిషములకు బయలుదేరును

38 వ నెంబరు మిన్నపూరు లోకల్ బండి ఆదివారము మాత్రము హౌరానుండి సాయంత్రము 5-18 నిమిషములకు బయలుదేరును. ఆదివారము నాడ తప్ప తతిమ్మారోజులలో హౌరామార్ సంత్రగాచి స్టేషనులమధ్య నడచుచున్న 1.8 నెంబరు డౌన్, 114 అప్ లోకలుబండ్లు రద్దు చేయబడును.

సాత్‌పురా జిల్లా

188-వ నెంబరు అప్ గోండియానుండి ఉదయము 1-15 నిమిషములకు బయలుదేరును. ఇది హట్టారోడు శాంన్నపూరు స్టేషనులలో ఆగదు.

137 నెంబరు డౌన్ జబల్‌పూరునుండి రాత్రి 9-25 నిమిషములకు బయలుదేరును. ఈ బండి బినాయికి, నగర్వారా, శాంనపూరు, హట్టారోడు బిర్సోలా, ప్రతాప్ బాగ్ స్టేషనులలో ఆగదు.

144.వ నెంబరు అప్ గోండియానుండి మధ్యాహ్నము 1-40 నిమిషములకు బయలుదేరును. ఈ బండి, ప్రతాప్ బాగ్, బిర్సోలా, నగర్వారా, బినాయికి, సుక్రేమంగాలా స్టేషనులలో ఆగదు 143 నెంబరు డౌన్ తిరుగుబండి, జబల్‌పూరునుండి పగలు 12-8 నిమిషములకు బయలుదేరి గోండియా రాత్రి 9-56 నిమిషములకు చేరును.

150 నెంబరు అప్ సైవపూరు మందాలాపోర్టు మిక్స్‌డ్‌బండి సైవపూరునుండి ఉదయము 7 గంటలకు బయలుదేరును. తిరుగుబండి 151 నెంబరు డౌన్ మందాలపోర్టునుండి రాత్రి 8 గంటలకు బయలుదేరును.

403 నెంబరు డౌన్ సైవపూర్, చిందాలా మిక్స్‌డ్‌బండి సైవపూరునుండి ఉదయము 5-35 నిమిషములకు బయలుదేరును. 404 నెంబరు అప్ తిరుగుబండి చిందాలానుండి మధ్యాహ్నము 2-35 నిమిషములకు బయలుదేరును.

145 నెంబరు డౌన్ వార్సా చందా ఫోర్టు మిక్స్‌డ్‌బండి వార్సానుండి ఉదయము 2-31 నిమిషములకు బయలుదేరి చందాఫోర్టు పగలు 10-2 నిమిషములకు చేరును.

146 నెంబరు అప్ తిరుగుబండి చందా ఫోర్టు నుండి సాయంత్రము 5-30 నిమిషములకుబయలుదేరి వార్సాకు ఉదయము 1.19 నిమిషములకు చేరును.

137 నెంబరు డౌన్ గోండియాచందాఫోర్టు ప్యాసెంజరుబండి గోండియానుండి ఉదయము 8.20 నిమిషములకు బయలుదేరి చందాఫోర్టు రాత్రి 7-48 నిమిషములకుచేరును. 138 నెంబరు అప్ తిరుగుబండి చందాఫోర్టునుండి ఉదయము 7-35 నిమిషములకు బయలుదేరి గోండియా రాత్రి 7.5 నిమిషములకు చేరును.

158 నెంబరు అప్ నాగపూరు - నాగభీర్ మిక్స్‌డ్ బండి నాగపూరునుండి ఉదయము 7-30 నిమిషములకు బయలుదేరి నాగభీరు పగలు 11-45 నిమిషములకు చేరును.

157 నెంబరు డౌన్ తిరుగుబండి, నాగభీరునుండి మధ్యాహ్నము 3-30నిమిషములకు బయలుదేరి నాగపూరు రాత్రి 7-48 నిమిషములకు చేరును.

159 నెంబరు డౌన్, చిందాలానుండి ఉదయము 7 గంటలకు బయలుదేరి నాగపూరు మధ్యాహ్నము 1-42 నిమిషములకు చేరును.

ఇవి ముఖ్యమైన మార్పులు. ఇంకను ఇతర మార్పులు కొద్దికొద్దిగా వచ్చుటచ్చట చేయబడియున్నవి. ఈమార్పుల పూర్తి వివరములు స్టేషను మాస్టరులు నడిగి తెలిసికొనవచ్చును. లేదా బి. యన్. రైల్వే పబ్లిక్ గైడ్ పుస్తకములలో చూచుకొనవచ్చును. ఈ పుస్తకములు రైల్వే బుక్ స్టాలులలో అమ్మబడును.

క్రొత్తగా మార్పుచేయబడిన ఈ టైమింగులు 1935 సం॥రము ఏప్రిల్ 1 వ తేదీనుండి అమలులోనికి వచ్చును.

అయితే 11 వ నెంబరు డౌన్, నాగపూరు హౌరా ప్యాసెంజరుమాత్రము 1935 సం॥రము మార్చి 31 వ తేదీనుండియే క్రొత్త మార్పుప్రకారము నడచును. 1 వ నెంబరు డౌన్ బాంబే మెయిలు 1935 సం॥రము ఏప్రిల్ 2 వ తేదీ నుండి యీ క్రొత్తమార్పు ననుసరించి నాగపూరునుండి బయలుదేరును.

ఏ. డంకన్,
ట్రాన్స్‌పోర్టేషన్, మేనేజరు.

బి. యన్. రైల్వే హౌస్,
కిద్దర్‌పూర్, కలకత్తా.
ది 22-3-1935.

పోలీసు సబ్-యిన్‌స్పెక్టరుగారి హఠాన్మరణము

నిడదవోలు మార్చి 27:—

ఇక్కడ సుమారు రెండు సంవత్సరముల నుండి పోలీసు సబ్‌ఇన్స్పెక్టరుగా నుండి, ప్రజలకు, అధికారులకు, తాలేదారులకుకూడ ఎక్కువ ఆనందజనకముగా తమ ధర్మమును నిర్వర్తించుచున్నారను కీర్తిని బడయుచున్న శ్రీయుత వాడ్రేవు జనార్దనరావు పంతులుగారు నిన్న సాయంకాలము గం. 5 లకు పోలీసు స్టేషనులో కుర్చీలో కూర్చొని యూనిఫారములో ఆఫీసు పని చేసుకొనుచు మందుకు పడి నెత్తురు కక్కుకొని హఠాన్మరణము కొందిరి. వీరు కొలదికాలము నుండి హృద్రోగముతో అప్పుడప్పుడు బాధపడుచుండిరని వినికిడి. వీరి మరణమునకు బంధుమిత్రులే గాక పురవాసులెల్లరు దుఃఖించుచున్నారు. (స్వ. వి.)

యువకులయిండ్లు సోదాలు

న్యూ ఢిల్లీ, మార్చి 27:—

ఢిల్లీ మీరటుమధ్య ఈ మధ్య దోపిడి జరిగినది. ఈ సందర్భమున పోలీసువారు ఢిల్లీలోను, మీరటులోను యువకుల ఇండ్లను సోదాచేసిరి. సాంఘికవాదమున చేరి కార్యక్రమమును సాగించుచుండిన యువతిగృహమును గూడ సోదా చేసిరి. పోలీసువారు కొన్ని పుస్తకములను స్వాధీనపఱచుకొనిరి. వీటిలో సామ్యవాదము నకు సంబంధించిన గ్రంథములుగూడ గలవు.

(అ. ప్రె.)

మెస్మరిజం ఉంగరము

అద్భుతమైన యీ మెస్మరిజం ఉంగరమువలన ఒక నిమిషములో భూత భవిష్యద్వర్తమానములను తెలిసికొనవచ్చును. చనిపోయిన వారితోను దూరస్థులుగా నున్నవారితోను కలిసి మాట్లాడవచ్చును. దాచిన ధనము, పోయినవస్తువులు లాటరీ నెంబరును, రహస్యమైన ప్రశ్నలకు తగిన జవాబును మొదలగు అనేక రకములయిన రహస్యములను గుర్తింపవచ్చును. వాడువిధము ప్రతి ఉంగరములోను పంపబడును. ఖరీదు రెండు రూపాయలు. పోస్టేజి 8 అణాలు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయవలెను

SHARMA TRADING CO.,
No. 5. ALIGARH, U.P.

బొంబాయి శాసనసభ

—:o:—

సం॥ నకు హీనపక్షము
మూడుసమావేశములు అపేక్షించుట

బొంబాయి, మార్చి 27:—

బొంబాయి శాసనసభ నేటి సమావేశమున అనధికార తీర్మానములు చర్చింపబడినవి. సంవత్సరమునకు హీనపక్షము మూడు సమావేశములైన యుండవలెననియు, సమావేశమున కనీసము నాలుగువంతు లైన అనధికార తీర్మానములకు ప్రత్యేకావకాశమైననియు గవర్నరుకు విన్నవింపవలెనని కోటాలు జి. యస్. గంగూలీగారు తీర్మానమును ప్రతిపాదించిరి. తీర్మానము ఆమోదింపబడెను.

సార్వభౌమునిపరిపాలన రజతోత్సవ సందర్భమున బొంబాయి శాసనసభవారికి సార్వభౌమునిపట్ల గల రాజనీతిని విశ్వాసమును ఇండియా మంత్రిద్వారా తెలియచేయవలెనని కోరుచు గవర్నరుకు విన్నవింపవలెనను తీర్మానమును బి. పి. పట్వర్ధనారు ప్రతిపాదించిరి. తీర్మానము ఆమోదింపబడెను. (అ. ప్రె.)

బీహారు శాసనసభ

సమావేశము సమాప్త మగుట

పాట్న, మార్చి 27:—

బీహారు శాసనసభ నేటిసమావేశమున బీహారు టెనెన్సీ ఆమెండుమెంటుబిల్లు, బీహారు బరిస్సా స్థానిక స్వపరిపాలన పరరణచిత్తుచట్టము ఆమోదించెను. మాంఘీరు, భగల్పూరు జిల్లాలలోని అధ్యాపకులకు బీహారు టెనెన్సీ పరరణ చిత్తుచట్టము రక్షణకేకూర్చుచున్నది. స్థానికస్వపరిపాలనసవరణ చిత్తుచట్టము జిల్లాబోర్డుల యొక్కయు మునిసిపాలిటీలయొక్కయు కాలపరిమితిని 3 సం॥ నుండి 5 సం॥ వరకు హెచ్చింపుటకు ఉద్దేశింపబడినది.

శాసనసభ సమావేశము నేటితో సమాప్తమైనది. (అ. ప్రె.)

సరిహద్దురాష్ట్ర శాసనసభ

రెగ్యులేషన్ నిర్బంధితులను గూర్చి ప్రశ్నించుట

పెషావరు, మార్చి 27:—

సరిహద్దురాష్ట్ర శాసనసభ నేటి సమావేశమున రెగ్యులేషను నిర్బంధితులను గూర్చిన ప్రశ్నకు ప్రధానశాసనసభ్యుడు క్రింది ప్రత్యుత్తర మొసంగెను:—

"కాంగ్రెస్‌చట్టము ననుసరించి ఒకనిని పెషావరు జిల్లానుండి వెడల గొట్టితిమి. రెగ్యులేషను ననుసరించి 4 మందిని నిర్బంధించితిమి. వీరు తమ్ము మామూలు కోర్టులో విచారింపమని కోరిరి. కాని ప్రభుత్వమువారు అటులచేయదలచుకొనలేదు."

సభవారు రిజిస్ట్రేషన్ వ్యవసాయము పబ్లిక్ డిపాస్టు మొదలగు గ్రాంటులను మంజూరుచేసిరి. టోకెన్‌కట్ తీర్మానములు ఓడిపోయినవి.

సర్వసామాన్యపరిపాలన గ్రాంటుపై చర్చ జరుగునపుడు గ్రామ్యభివృద్ధి పూర్తియైనదని ఆధ్యక్షుడు తెలిపెను. 83 డిమాండ్లులలో 8 మాత్రము సభవారు చర్చించిరి. మిగిలిన వట్టి 10 నిమిషములలో ఆమోదింపబడెను. స్వతంత్రపార్టీ ఉపప్రతిపాదింపనిశ్చయించిన 50 కోతలీర్మానములు చర్చకు రాలేదు. (అ. ప్రె.)

సం॥ రా॥ శాసనసభ

హైకోర్టు, చీఫ్‌కోర్టులను ఒకటిగా చేర్చుసమస్య

లక్నో, మార్చి 27:—

హైకోర్టు చీఫ్‌కోర్టు గ్రాంటులలో కొంత తగ్గించుటకు తీర్మానమునుఉపపాదించి పయ్యకు ఆలి జస్టిస్‌గారు అలహాబాదులోని హైకోర్టును, లక్నోలోని చీఫ్‌కోర్టును ఒకటిగా చేర్చుట సమంజసమగునట్టిదని పేర్కొనిరి. అలహాబాదులో హైకోర్టు లక్నోలో జీవిజనల్ బెంచి యేర్పాటుచేసిన బాగుండునని వీరు సూచించిరి. అటులచేసినచో అలహాబాదు హైకోర్టులో నిల్వయున్న కేసులన్నియు త్వరలో పరిష్కారము కాగలవని వీరు స్పష్టపరచిరి.

ఇండియాబిల్లు చట్టమైన తర్వాత లక్నోలోని చీఫ్‌కోర్టు హైకోర్టుగా మారుననియు, అప్పుడు రెండిని ఒకటిగా చేర్చవలెనని గవర్నరుకు విన్నపము సమర్పింపబడునని యయ్యు హోంమెంబరుగారు తెలిపిరి. ప్రభుత్వము చేయవలసిన విషయమై సభవారు తీర్మానమును ఆమోదించుటకు వీలులేదని వీరు స్పష్టపరచిరి. తీర్మానము ఉపసంహరింపబడెను.

ఆరోగ్యము సరిగా లేనందున ఉద్యోగము మంత్రీశ్వరులలో విరమించు సర్ ఎడ్వర్డు బ్లన్‌టుగారికి శుభవాక్యములు తెలియజేసిరి. చింతామణిగారు కార్యదర్శిగానున్న వీరి తెలివితేటలకు మెచ్చుకొనిరి. మిత్రులు తమ్ము విడిచివెళ్లుచున్నందులకు విచారము ప్రెసిడెంటు నిచారమును వెల్లడించిరి. రాష్ట్రమునకు సేవచేసినందున సర్ ఎడ్వర్డుగారి ఆరోగ్యము చెడినదనియు, తన సేవను సభ్యులు మెచ్చుకొనరని విని ఎడ్వర్డు సంతసించుననియు హోంమెంబరు నుడివిరి. పేరు "బ్లన్‌ట" అయినను (మొద్దైన) ఆర్థికసభ్యుడు సమర్థుడని అధ్యక్షుడు అభిప్రాయమును వెల్లడించిరి. (అ. ప్రె.)

ఆర్థికచట్టము విమర్శ

పన్నుల విధానమునుగూర్చి
సత్యమూర్తిగారి సూచనలు

దేశాభివృద్ధికి ఎక్కువ వెచ్చింపగోరుట

ఢిల్లీ అసెంబ్లీ సభయందు ఎస్. సత్యమూర్తిగారు, ఆర్థికచట్టమును విమర్శించుచు, చాలదీర్ఘముగ యీ దినవరీతిని ఉపన్యసించిరి :—

ఇండియా ప్రభుత్వమువారి ఆర్థికస్థితిని గూర్చి విమర్శించుచు సత్యమూర్తిగారు కొన్ని ప్రధానాంశములను సూచించిరి. మొత్తము రాబడి 77 కోట్ల 28 లక్షలుగ అంచనా వేయబడినది. అది యీ దినవరీతిని ఖర్చు జేయబడుచున్నది.

"ఋణములపై వడ్డీలకు 10 కోట్ల 39 లక్షలు. ఋణము తగ్గించుటకు 3 కోట్లు. దేశసంరక్షణకై సైనికవ్యయము 44 98 లేక 45 కోట్లు.

ఈరీతిగా 58 కోట్ల 37 లక్షలను, యితర ఖర్చులకు 16 కోట్ల 82 లక్షలును వ్యయమగుచున్నది. "కాని యీ లెక్క మనల మోసగించుచున్నది. ఇందు మతప్రచార శాఖకు 31 లక్ష, రాజకీయశాఖకు 1 కో 41 ల, వాచి అండు వార్డు (కాపలా) 2 కో 6 ల, చేర్చబడినవి. అనగా యిది 3 కోట్ల 78 లక్షలు. మొత్తము 77 కో 28 లక్షలరాబడిలో 62 కోట్లు, జాతీయోద్ధరణకార్యములకు గాక, ఆర్థికసభ్యుడు గౌరవముగ పేర్కొనునట్లు ఆత్మసంతుష్టికార్యములకు వినియోగింపబడుచున్నవి. ఇంక దేశముకొరకు ప్రభుత్వమువారికి మిగులునది 10 లేక 12 కోట్లు మాత్రమే.

"ఆర్థికసభ్యుడు తన ఉపన్యాసమునందు మేము చెప్పినదికాదని, కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వముల వ్యయమును కలిపి చూచినచో, ఇండియా ప్రభుత్వమువారు సైన్యమునకు వెచ్చించునంత దేశాభివృద్ధికి వెచ్చించుచున్నారని చెప్పవచ్చునని. ఈమాట నిజమేయని అంగీకరించినను, మొత్తము 22 కోట్ల జనమునకు విద్య, ఆరోగ్య, నగరపరిశుభ్రత, వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధులకై 45 కోట్ల వ్యయము సరిపోవునని గౌరవనీయులగు ఆర్థికసభ్యుడు తలచునా? ఈవిషయమున సర్ వాల్టరు లేటనుగారి వాక్యములనే ప్రయాణముగ నెంతును. ఆర్థికసభ్యునకు ఆక్షేపణ యుండవనియే యెంచెదను. ఏమన బ్రిటిషు సామ్రాజ్యమున యింకను ముగ్గురే స్వేచ్ఛా వాణిజ్యవాదులు మిగిలియున్నారని చదివితిని. వారు సర్ వాల్టరు లేటనుగారు, స్వీడను ప్రభువుగారు, సర్ జేమ్స్‌గ్రిగ్గారు స్వీడను ప్రభువుగారు అధికారమునుండి విరమించిరి. సర్ లేటనుగారు యిపుడు అధికారమునలేరు, కాని మన దురదృష్టము. కొద్ది సర్ జేమ్స్‌గ్రిగ్గారు ఉద్యోగాధికారము గలిగియున్నారు.

దేశాభివృద్ధికగు ఖర్చు తక్కువ

ఖర్చులలో ఋణములకై 15 కోట్లు, సైన్యమునకు 55 కోట్లు, పోవును. ఆయ్యుగాది 1930 సం. న. ఇపుడు 44 కోట్లు; లా అర్డరులకు న్యాయశాఖకు 21 కోట్లు, సివిలు జనరలు పరిపాలన 27 కోట్లు, పింఛనులు 7 కోట్లు దీనికిబదులుగ ఇండియా అంతటను విద్యాశాఖకు 13 కోట్లు ఆరోగ్య వైద్యశాఖలకు 6½ కోట్లు వ్యవసాయ పరిశ్రమలకు 8½ కోట్లు సివిలు వర్కున వ్యయము 14 కోట్లు గలదు. దేశమందంతటను అభివృద్ధికరమగు పనులకు చేయు ఖర్చు ఈ మాత్రము.

దీనితో విదేశములందలి ఖర్చులు పోల్చిచూచినచో, సెంతతక్కువగ నున్నదో తెలియగలదు. గ్రేటుబ్రిటనులో పించనులపోను ప్రజాసేవా కార్యములకు 1891లో 22,600,000 పౌనులుండగా 1925 లో 338,500,000 పౌనులకు హెచ్చింపబడెను. ఆవత్సరము రాబడిలో నిది 1/11వంతు. జర్మనీలో జాతీయాభివృద్ధికగు ప్రభుత్వవ్యయము రాబడిలో 10%నుండి 25% వంతునకు 1928-29లో పెంచబడినది. ఫ్రాంసులో 23%నుకు హెచ్చింపబడెను. ఈ లెక్కలను జూచి ఆర్థికసభ్యుడు తన సంఖ్యలు నారికక దేశములన్నింటితో పోల్చి చూచినతోను చేయు ఖర్చులు సహేతుకముగ లేవనియు తెలిసికొనవచ్చును.

రాబడిమార్గములు

"ఇక రాబడి మార్గములను గూర్చి ఆలోచింతము. సుంకముల వసూళ్లవలన 51 కో 84 ల, రాబడిపన్ను 18 కో, 40 లక్షలు, ఉప్పుపన్నువలన 8 కో 73 లక్షలు వచ్చును. ఈ మూడు పన్నులే కేంద్ర ప్రభుత్వమువారి మొత్తము రాబడి. 76 కో 97 లక్ష లొసంగుచున్నవి. ఇందు ఉప్పుపన్నునకు కాంగ్రెసువారు పూర్తిగ ప్రతికూలురు. అధికారము వచ్చినచో దానిని పూర్తిగ తొలగింతురు. ఈ పన్నులు వసూలుచేయుటకు 1921 సం॥న 3 కోట్లు ఖర్చుకాగా 1935-36 సం॥ 3 కో 66 లక్షలు అంచనావేయబడినది. వసూలు చేయుటకు ఏల ఖర్చు లధికమగును? ఆర్థిక సభ్యుడు భావి సూచనలను నిరశించును గాని వారు యింకను మూడు న్నరవత్సరములు మన దేశమున ఉండవలసి యున్నది. ఈ లోగా గ్రొత్త చట్టము ప్రకారము గ్రొత్త వారిని నియమించినను, మూడు రు ఆర్థిక సభ్యుడుగ నుండుటకు అవకాశము గలదు.

స్వరూపరాణి నెహ్రూగారి ఆరోగ్యస్థితి

నెత్తురుతో విరోచనములవలన నీరసము

అలహాబాదు, మార్చి 27:—

స్వరూప రాణి నెహ్రూగారికి మధ్య నెత్తురు విరోచనములవలన ఎక్కువ నీరసమేర్పడినది, రాత్రి 12 గంటలకు నీళ్లగదిలో పడినది. నొసలు వైగాయము తగిలినది, వీరికి ఆరోగ్యాభివృద్ధి కలుగుచున్నదికాని ఇంకనుమంచముపట్టియుండిరి. (అ. ప్రె.)

కాగితమును నమలివేయు ప్రయత్నము

సోదాసమయమున
బెంగాలీయువకుని ఉపాయము

అలహాబాదు, మార్చి 27:—

బెంగాలు సి. ఇ. డి. పోలీసువారి హెచ్చరికననుసరించి అలహాబాదు పోలీసు వారొక ఇంటి మీదికిదాడివెడలి నేటి ఉదయము మాస్టరు బెంగాలీ యువకులను అరెస్టుచేసిరి. పోలీసువారు పెక్కు పుస్తకములను కాగితములను స్వాధీనపరచుకొనిరి. సోదాసందర్భమున యువకుడు కాగితమొకటి నమలి మ్రింగివేయుటకు ప్రయత్నించెను. పోలీసు వారిది కనిపెట్టి పీనినోటినుండి కాగితమును బైటికి తీసిరి. (అ. ప్రె.)

మధ్యరాష్ట్రమున హైకోర్టుసమస్య

నాగపూరు, మార్చి 27:—

సెక్రటేరియటులో నేటిసాయంకాలము సర్ హరిసింగుగౌరుగారి నాయకత్వమున 9 మంది న్యాయవాదులు హోంమెంబరు రాఘవేంద్రరావుగారితో సంప్రదించిరి. సంభాషణవివరములను బహిరంగపరచలేదు. మధ్యరాష్ట్రమున హైకోర్టు నిర్మాణమునుగూర్చియే వీరు సంప్రదించినటుల తెలియుచున్నది. హోంమెంబరు న్యాయవాదులు చెప్పినసంగతులను శ్రద్ధతో వినిరి. (అ. ప్రె.)

సర్ సప్రూగారి ఇంగ్లాండుప్రయాణము

అలహాబాదు, మార్చి 27:—

రైటు ఆనరబుల్ సర్ తేజబహదూరు సప్రూగారు ఢిల్లీనుండి నిన్నటిరాత్రి అలహాబాదుచేరిరి. ఏప్రియల్ 23 తేది బయలుదేరి బొంబాయి వెళ్లి అక్కడనుండి 23 తేది ఇటలీస్టీమరులో ఇంగ్లాండు ప్రయాణమై వెళ్లెదరు. వీరు ఇంగ్లాండులో మూడునెల లుందురు. సార్వభౌమునిపరిపాలన రజత్సవములకు వీరు హాజరగుదురు. (అ. ప్రె.)

సర్ గ్రిగ్గ:— విలయినచో అస్పించుకొందును.

సత్య:— ఆమాట వినుటకు సంతసమే. రేపు సుంకము లెట్టివో అ లో చిం త ము. ఇందు కొంత భాగము ప్రజలదురలవాటుల నుండి వసూలుచేయబడుచున్నవి. స్పిరిట్సు, సారాయి, విదేశపులిక్కరు వీటిపై పన్ను 2 కోట్లు వచ్చుచున్నది. పొగాకు 1 కోటి 20 లక్ష లిచ్చుచున్నది.

సర్ గ్రిగ్గ:— పొగాకుదురలవాటుకాదు.

సత్య:— చిన్నదురలవాటే.

ఒకరు:—సురభ్యాసములకు తల్లి.

సత్య:—అవును.దురలవాటులకు జననిపొగాకు. మత్తుపదార్థము లన్నింటిని నిషేధించుటకు కాంగ్రెసువారు నిశ్చయించియున్నారు. పొగాకుపరిశ్రమకు ఈదేశములో నవకాశముండును. దేశీయులు పొగత్రాగుటయే తప్పనప్పుడో దేశీయపొగాకు చుట్టలనే త్రాగుదురు, కాని ఇతర దేశముల సిగరెట్లు త్రాగకొల్లరని నేను నమ్మెదను.

ఫెడరేషనులో ప్రమాదము

సత్యమూర్తిగారు ఈదేశమున ఫిల్మ్‌పరిశ్రమకు గల ప్రతిబంధకములను నిరశించుచు, చక్కర పై దిగుమతిపన్ను తొలగించవలెననియును కోరిరి.

తరువాత ఇట్లుపన్యసించిరి:— "నేడీస్థితిలో ఆర్థికవిధాన మండగా నిపుడు చర్చింపబడు యిండియాచట్టము ప్రకారము యింకను అన్యాయమగు స్థితిచేకూరును చట్టములో 135 136, 137, 138, చట్టములు చూడనగును. పన్నెమను పన్నులు, స్టాంపుపన్ను, సరిహద్దు పన్నులు, రాకపోకల పన్నులు ఫెడరలు ప్రభుత్వము వసూలుచేయును గాని, ఆరాబడి సంస్థానములకు రాష్ట్రములకు ఒసంగబడును. ఉప్పుపన్ను,ఎక్సైజుపన్ను, ఎగుమతి పన్నులు, ఫెడరలు శాసనసభ తీర్మానించినచో నందు కొంతభాగము రాష్ట్రప్రభుత్వమునకు ఒసంగబడును. పరోక్షపు ఎన్నికలతో రాష్ట్రసభల ప్రతినిధులతోనే నిండియుండు ఫెడరలు శాసనసభ ఆప్రకారము తీర్మానించి యీపన్నుల రాబడియంతయు రాష్ట్రప్రభుత్వములకే చెందునట్లు చేయును కావున యిప్పటికన్న ఆధ్వాన్నపుస్థితి యికముందు ఏర్పడును.

ఉద్యోగుల జీతములకోతతగ్గింపరాదు. ఉప్పు మానవునికి దైవమొసంగు ఆధారము. కనుక దానిపై పన్నువిధింపరాదు. ఉద్యోగులలో రూ 150 లేక 200 లోపు జీతగాండ్రకు జీతముకోత లేకుండ పై జీతములవారికి 5, 10, నుండి 25 వరకు క్రమభంగిని జీతపుకోత లేర్పరచి, అవసరమయిన రాబడిపన్ను మూపరుటాన్సు హెచ్చించియైనను ఉప్పుపన్ను తీసివేయవలెను. పచ్చితోళ్ల ఎగుమతిపన్ను విధించి ఇండియా తోళ్ల పరిశ్రమకు ప్రోత్సాహము ఒసంగవలెను. పోస్టుకార్డు కాని, కవరు అణాకు తగ్గించవలెను. కవరు కనీసపు బరువు ½ తులమునుండి 1 తులం చేయవలెను." (అ. ప్రె)

రిజర్వుబ్యాంకు

షేర్లకు లాటరీ వేయుట

కలకత్తా, మార్చి 27:—

1935 సం॥ ఏప్రియల్ 3వ తేది రిజర్వుబ్యాంకు షెడ్యూల్డు బ్యాంకులనుండి 10 లక్షల పౌనులకు టెండర్లను కోరెను.

బొంబాయికి రు 1,40,00,000; కలకత్తా రు 1,45,00,000; ఢిల్లీ రు 1,15,00,000; మదరాసు రు 70,00,000; రంగూన్ రు80,00,000. షేర్ల మొత్తము పంచిపెట్టబడెను. 5 షేర్లు, అంతకంటె ఎక్కువ షేర్లు కోరుచు అవసరమైన దానికంటె 1/5 ఎక్కువ ధరఖాస్తులు ఢిల్లీ, బొంబాయి,మద్రాసునుండివేరినవి. 5 షేర్ల కంటె తక్కువకోరుచు కలకత్తా, బర్మా, రంగూన్ ప్రాంతములనుండి పంపబడిన ధరఖాస్తులకు కోరినరీతిగా షేర్లుపంచిపెట్టబడును. 5 షేర్లు, అంతకంటె ఎక్కువ కోరినవారికిగూడ 5 షేర్లు యొసగబడును. 10 షేర్లు అంతకంటె ఎక్కువకోరువారికి లాటరీవేసి దానిప్రకారము షేర్లుపంచిపెట్టబడును. ధరఖాస్తులన్ని ప్రధానకార్యాలయము చేరినతర్వాత లాటరీ మొదలుపెట్టబడును. (అ. ప్రె.)

ఇంపీరియల్ బ్యాంకు 1 కోటి 15 లక్షల విలువగల షేర్లుకోరుట

న్యూఢిల్లి, మార్చి 27:—

ఢిల్లీ సర్కిలులో అవసరమైన వాటికంటె ఎక్కువ దరఖాస్తులు చేరినందున 5 షేర్లకంటె తక్కువకోరినవారికిమ్మబ్బువాపసు చేయుచుండిరి. 5 షేర్లకంటె ఎక్కువకోరినవారికి 5షేర్లుమాత్రమే పంచిపెట్టి మిగతా మొత్తము వాపసుచేయుదురు. ఇంపీరియల్ బ్యాంకు 1 కోటికి 15 లక్షల విలువగల షేర్లు కొనినటుల తెలియుచున్నది. (అ. ప్రె.)

కీ॥ శే॥ వైల్డ్ రూసుగారు

కెపుటవున్, మార్చి 28:—

65 సంవత్సరముల వయసుగల వైల్డ్‌రూస్ గారు చనిపోయిరి. ఇతడు జాతీయవాది. పూర్వము న్యాయశాఖామాత్యుడుగనుండెను. అపీలుకోర్టు న్యాయమూర్తిగ పనిచేసెను. (రూటరు)

రాయలసీమ సెంట్రలు ఫామిను రిలీఫు కమిటీ

1935 ఫిబ్రవరి 10-వ తేదివరకు వసూళ్లు

అనంతపురం, మార్చి 27:—

గుత్తితాలూకాసంఘము	1200-0-0
ఉరవకొండఫిర్కా	80-0-0
తాడిపత్రితాలూకా (దీనిలో కొంత వసూలుకావలెను.)	745-0-0
అనంతపురంతాలూకా—	
సింగనమల	457 9 0
(1388 సేర్ల ధాన్యములఖరీదు రు 112)	
పెనుకొండ	75-0-0
(చందా చేయబడెను)	
దొడ్డం ఫిర్కా	400-0-0
హిందుపూరుతాలూకా	1000-0-0
కదిరితాలూకా	400-0 0
(వాగ్దానములు)	
కళ్యాణదుర్గం—	
రామసాగరం (25) సెంట్రలు కమిటీ కియ్యబడెను	
బళ్లారిజిల్లా రేకట్ల	32-8-0
(821 సేర్ల ధాన్యంఖరీదు రు 70 లు)	
	4390-1-0
10-3-35 న సెంట్రలుకమిటీ నిలువ	8713-5-0
	13103-6-0
10-3-35 వరకు సెంట్రలుకమిటీ వ్యయము	3706-7-0
తాలూకా ఫిర్కాసంఘములవారు ప్రత్యేకముగా లెక్కలను వ్రాయుచున్నారు.	
ధాన్యముకూలు	
అనంతపురం	1388 సేర్లు
బళ్లారి	821 ,,
	2209

ఇదంతయును వ్యయమైనది.

ధాన్యపుదుకాణముల నిమిత్త మిచ్చిన సొమ్ము

తాడిపత్రి	400-0-0
గుత్తి	400-0-0
నలకచేరువు	400-0-0
సింగనమలలో రెండుస్థలములకు	800-0-0
గజరాజుపల్లి	600-0-0
అనంతపురం సెంట్రలు డిపో	600-0-0
బిడ్డలకు పాలు, అనుదాన నిమిత్తం సెంటరుకు రు 30 లచొ॥ అన్ని సెంటరులకు యియ్యబడెను.	
అనాథలసహాయము	480 0-0
కడపజిల్లాలోను, రాళ్లపల్లిలోను మూలువడుకట, బట్టలు నేయుట	400-0-0
బట్టలను కొని బీదల కిచ్చుట	1500-0-0
మొత్తం	5380-0-0

వి. రామచంద్రరావు,
కార్యదర్శి.

రాయలసీమ క్షామనివారణనిధి

ఈ నిధికి ధన మొసంగగోరువారు మదరాసులో ఆంధ్రపత్రికకుగాని అనంతపురములో కె. ఎస్. రాఘవాచార్లు బి. ఏ., బి. ఎల్. గారికిగాని పంప ప్రార్థితులు.

ఇదివరలో చేరినమొత్తం 6379-9-0

ఆంధ్రపత్రికకు నేడు మని-ఆర్డరుద్వారా పంపబడిన మొత్తములు

మచిలీపట్టణములో ప్రధానకార్యాలయముగల ఆంధ్రా యిన్సూరెన్సు కంపెనీ మదరాసు శాఖా (13, తంబుచెట్టివీధి, జార్జిటవును) ధికారు బి. వి. ఎస్. సత్యనారాయణగారు మదరాసుశాఖమున మదరాసు సహకారబాంకుపైకి పంపినది. 91007 నంబరుచెక్కు మొత్తము.	100-0-0
పశ్చిమగోదావరిజిల్లా ఉంగుటూరు బోర్డుహయ్యరు ఎలిమెంటరీపాఠశాల రెండవఫారము విద్యార్థులు 7 గురు యిచ్చిన చందా 12 అణాలలోను కమీషను పోను వారి పక్షమున విద్యార్థి గంగరాజు సుబ్బారావుగారు పంపినది. జి. సుబ్బారావు 0-3-6, బి. పుల్లయ్య 0-2-6, ఎస్. సత్యనర్మాళ్ళారు 0-2-0, వి. వి. భాస్కరశాస్త్రి 0-1-6, చ. రాజారావు, జి. కనంగార్లు చెరి ఒకఅణా వంతున 0-2-0, పి. అమ్మిరాజు 0-0-6, మొత్తము 0-12-0, కమీషను 0-2-0, పోను మిగతా	0-10-0
6010-1-0 రాఘవాచారిగారికి పంపబడినది.	
వసూలైన మొత్తము రు.	6480-3-0

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా అలగానిపాడునుండి పంపబడిన రు 25 లకు వివరములు

పుచ్చలపల్లి పోలారెడ్డి రు 5, పాల్వూరు వెంచురామిరెడ్డి రు 1, కాకాణి వెంకటసుబ్బరావు అ 8, కారెంపూడి కోటారెడ్డి అ 8, చింతా కోటారెడ్డి అ 8, మెంటా నారాయణశెట్టి అ 8, పాలిచర్ల వెంకటరమణారెడ్డి అ 2, పాలిచర్ల రామిరెడ్డి అ 4, పాలిచర్ల శంకరారెడ్డి అ 8, పాలిచర్ల పోలిరెడ్డి అ 2, పువ్వాడ వెంకటరత్నము అ 4, కొండా సుందరరామిరెడ్డి అ 8, పెట్టుగాని సుబ్బరాయుడు అ 2, పుచ్చలపల్లి వెంకటరమణారెడ్డి రు 1, నలమోలు ఆదిశేషయ్య అ 4, యెర్రమరెడ్డి సుబ్బరామిరెడ్డి అ 8, పోలూరు నర్సిమ్మ పై 8, చేబోలు సుబ్బరాయయ్య అ 4, ఆకు వెంకయ్య అ 4, కొండా ఆదిశేషయ్య అ 4, కోటంరెడ్డి రామకృష్ణారెడ్డి అ 8, ఇందుపూరు కృష్ణారెడ్డి అ 8.

మొత్తము 13-6-8

స్త్రీలు వసూలుచేసినది

కోటంరెడ్డి కోటయ్య రు 1, కోటంరెడ్డి రమణయ్య అ 8, పుచ్చలపల్లి కామేశ్వరమ్మ రు 1, అడపాల వెంకటసుబ్బమ్మ రు 1, నాటకం ఎల్లమందయ్య అ 8, పుచ్చలపల్లి శేషమ్మ అ 4, చింతాటి కోటమ్మ అ 1, చింతాటి సుబ్బమ్మ అ 1, చానంపూడి రమణమ్మ అ 1, వంగొల్లు ఆదెమ్మ అ 1, వంగొల్లు కోటయ్య అ 1, పాలిచర్ల రమణమ్మ అ 2, పాలిచర్ల వెంకటసుబ్బమ్మ అ 1, గడుసు వెంకయ్య పై 6, కొత్త అంకమ్మ అ 2, పెనమాల సుందరమ్మ అ 2, పంబల ఆదెమ్మ అ 1, పోతురాజు పెద్దఅంకమ్మ అ 2, మొలత్రాటి నారమ్మ అ 1, నారు రామయ్య అ 1, చానంపూడి లక్ష్మమ్మ అ 2, చెన్నారెడ్డి మీనమ్మ అ 2, నాపూరు కోటమ్మ అ 1, శిరివెళ్ళి వెంకమ్మ అ 2, మునగపాటి చినతాయారమ్మ అ 1, మునగపాటి రంగయ్య అ 1, కోటంరెడ్డి శంకరమ్మ అ 2, కోటంరెడ్డి పిచ్చమ్మ అ 2, కారెంపూడి కమలమ్మ అ 2, కాకాణి శేషమ్మ అ 1, కాకాణి అన్నమ్మ అ 1, చేబోలు అన్నమ్మ అ 2, చేబోలు వెంకమ్మ పై 3, సుంకర వెంకటసుబ్బమ్మ అ 1, పిగిలం వీరాస్వామి అ 2, వాకాటి శంకరరారెడ్డి అ 4, వాకాటి సీతమ్మ అ 3, పుచ్చలపల్లి వెంకటసుబ్బమ్మ అ 8, పాలిచర్ల రాజమ్మ అ 2, పాలిచర్ల వెంకటసుబ్బమ్మ అ 2, పుచ్చలపల్లి చిన్నతిమ్మరమ్మ రు 1, ఆమలూరు శేషమ్మ రు 1, మునగపాటి పెద్దతాయారమ్మ అ 1, గండికోట వెంకమ్మ అ 1, గండికోట వెంకటసుబ్బమ్మ అ 1.

10-1-9

రాయలసీమ క్షామనివారణనిధికి డి. బి. రామయ్యశెట్టిగారు వసూల్ చేసినది

ఆర్లగడ్డగ్రామం, మార్చినెల 25:—

గెలివి వెంకటసుబ్బయ్యశెట్టి రు 1, వైసాని రామదాసుశెట్టి అ 8, చాటకొండు జోబయ్యశెట్టి అ 8, వైసాని వాసుదేవయ్యశెట్టి అ 8, కరణం సుబ్బయ్య అ 8, యాడిగె కొండయ్య అ 8, కొంకల శేషిరెడ్డి అ 8, మాబూసాహెబు అ 8, చిల్లరవసూల్ అ 12.

వెరసి	5-4-0
బార్జి	0-2 0
కవరు ఖర్చు	0-1-0
నాదగ్గర నిలువయున్నది	0-1-0
పోను మిగతా	5 0-0

మంతెన

రాయలసీమ క్షామనివారణకు కె. యస్. రాఘవాచార్లుగారికి కృష్ణాజిల్లా మంతెనగ్రామ కాపురస్థులు, చెరుకూరు గోపాలకృష్ణయ్యగారి ద్వారా పంపిన చందాధనమునకు వివరములు:—

ఉప్పలూరి బాలప్రసాదరావుపంతులు	4-0-0
అట్లూరి సర్వనారాయణచౌదరి	4-0 0
నెక్కలపూడి రాజా వెంకటకృష్ణారావుచౌదరి	4-0-0
చెరుకూరు గోపాలకృష్ణయ్య	4-4-0
శ్రీ కాకాళోపు లక్ష్మీపెరుమాళ్లుపంతులుగార్లు	2-0-0
	18-4-0
పోస్టు ఖర్చులు	0-4-0

రాఘవాచార్లుగారికి చేరిన నికరపుసొమ్ము 18-0-0.

క్షామనివారణనిధి నిమిత్తము నాటకము

ఉరవకొండ, మార్చి 18:—

రాయలసీమలో ముఖ్యముగా అనంతపురము కఱవునకు గురియైయున్న విషయము ఎల్లరకు విదితము. ఫామిన్ రిలీఫ్ ఫండునకు శక్త్యనుసారము సాయ మొనర్చ ఉరవకొండయందలి ఉద్యోగులు "సీతాపహరము" అను నాటకమును ప్రదర్శింపజేసిరి. ఈ నాటకమును ప్రకృతము ఉరవకొండ డాక్టరుగానున్న శ్రీయుత కే. వి. సుబ్బారావుగారు రచించిరి. కథ, పౌరాణికమైనను కథాసంవిధానము గ్రంథకర్తగారి నైపుణిని జాటుచున్నది. పద్యములు గద్దెట్టములై, గంగాప్రవాహమువలె జాలువారుచున్నవి. అంగలూరువాస్తవ్యులగు శ్రీయుత కొడాలి కేశవరావుగారు రావణపాత్రను ధరించిరి. వారి గాన కళాకుశలత వర్ణనాతీతము. పరమానందము.

నూ. పేరరాజు.



మద్రాసు స్టీమరు వార్తలు

29—3—1935

హార్బరులో నున్న స్టీమరులు

స్టీమరు పేరు	వెళ్లనున్న స్థలము	బయలుదేరు తేది
		మార్చి
గైరిసోపా (బొంబాయి, కరాచి)		—
కార్టెల్లాజు (కలకత్తా, రంగూన్)		—
ఆర్మారా (కొలంబో-టూటికొరిన్ కాలికట్టు, కన్ననూరు)		—

హార్బరుకు రానున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	రానున్న తేది
		మార్చి
ఫ్రాంకోనియా (కొలంబో,న్యూయార్కు)		30
దుమానా (కలకత్తా)		31
		ఏప్రిల్
స్ట్రీఫ్‌కెర్క్ (కలకత్తా)		1
క్లాన్ మెక్కింజి (లండను, డన్‌కర్కు)		1
క్లాన్‌స్టూయర్టు (కలకత్తా, చిటగాంగ్)		1
ఇంచంగ (కలకత్తా, రంగూను, దక్షిణ ఆఫ్రికా)		1
క్లాన్ స్టుయర్టు (కలకత్తా, చిట్టగాంగ్)		5
మాయిడన్ (విశాఖపట్నం, కలకత్తా)		6
మెయిడన్ (విశాఖపట్నం, కలకత్తా)		6
టలాబ (రంగూన్)		8
జపాన్ (కలకత్తా, రంగూన్)		8
లిండెన్ ఫెల్సు (కలకత్తా)		14
లక్ష్మి (రంగూన్, (కలకత్తా, సౌత్ ఆఫ్రికా)		15
స్వదేశమను (మొజిబోబో, ఒసాకా, యోకహామా)		15
క్లాన్ ముర్రే (లండను)		15
అంబోయిస్ (సింగపూర్, సైగాన్)		16
సింలా (కలకత్తా, రంగూన్)		17
క్లాన్‌బుర్డోవ్ (కలకత్తా, చిటగాంగ్)		19
మూసిరా (కలకత్తా)		20
సిటి ఆఫ్ రావిల్లి (కలకత్తా)		20
రాజులా (పినాంగ్, సింగపూర్)		20
మహారాజ (పోర్టు బ్లెయిర్)		22
దుమానా (ఏడెన్, మార్సెల్స్, లండను, ఆంట్వెర్పు హాంబర్గు)		21
లికాంటి-డి-లిస్టి (మార్సెల్స్)		24
ఫ్రాన్సెల్స్ (కలక

ఆర్థిక, వ్యాపార విషయములు

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 29:—

1 వరను 1-కి (టోకుధర)	22-15-6
1 వరను 1-కి (చిల్లరధర)	23-0 0
వెండి తులము 100-కి	68-4-0
వెండి మార్చి వాయిదా (డ్యూటీతో)	74-10-0
వెండి తులము 1-కి	6-11-6
మంటుబార్ గోల్డు తులము 1-కి	85-12-0
,, (ఏప్రిల్ వాయిదా)	87-14-6
మూసా గోల్డు	85-7-0

(ఆసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 28 —

వెండి 100 తులములకు తయారు	67.9.0
మొదటి వాయిదా	74-13-0
రెండవ వాయిదా	68-8-0
బంగారాల బంగారు తయారు తు 1-కి	85-14-6
మొదటివాయిదా	85.15.8
రెండవవాయిదా	86-0-8
నగరము ఒకటికి	22-12-0

మార్కెటు నిలుకడగా నుండెను.

(తూటరు) లండను, మార్చి 28 —

	కడపటిధర	నేటిధర
వెండి బోజరు	28-7/16	28-3/8
బాయిదా	28-9/16	28-7/16
బోన్సుబార్ బంగారు	పౌ. 7-5-3	7-4-10½

వేరుసెనగలు

చెన్నపురి, మార్చి 29:—

కోరమాండల్ మెషిన్ తప్పు ప్రెంచి క్రొత్త పేనుబంట	36-0-0 36-8-0
పాత, వేరుసెనగపప్పు చేతితో తయారు కాబడినది	రు 35-8-0
వేరుసెనగగూని (ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 1-కి) ఎక్సుపెల్లర్ స్టాకులేదు	
రేచూరు	75-0-0
నానుగరకము	స్టాకులేదు
నిరుదునగరు రకము	77-0-0
పాల్లాచిరకం	77-0-0
పెంకాయనూనె కొచ్చిరకము కారండి 500 పౌనులు గలది	వెల 61-0-0
నువ్వులనూనె (89½ పౌనులు తూకము గల డబ్బా) బరంగల్ రకము	7-8-0
,, ఏలూరు ,,	స్టాకులేదు
,, బానిసంబాది	6-3-0
,, ఈరోడు	రు. 6-3-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లర్ ఫర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది	63-0-0

సేలం ఆముదపుగింజలు 184 పౌ॥ బరి 18 11-0-0

(తూటరు) లండన్, మార్చి 28.—

కొరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	కడపటిధర	నేటిధర
,, మార్చి	13-15-0 విక్రేతలు	14-3-9 విక్రేతలు
,, ఏప్రిల్	13-16-3 విక్రేతలు	14-5-0 విక్రేతలు

చక్కెరధరలు

చెన్నపురి, మార్చి 29:—

బారాడీ (2) హండ్రడ్ పైట్లబస్తా 1-కి	
పెంట్రం ధర	రు స్టాకులేదు
చిల్లర ధర ,, ,,	రు ,,
రీటేల్ పంచదార	,,
స్వదేశకృష్ణబల్ పంచదార	25-0-9 25-6-9

(తూటరు) లండను, మార్చి 28:—

	కడపటిధర	నేటిధర
హండ్రడ్ పెయిట్ బెల		
జావా చక్కెర, మంచి తెలుపు, డచ్ స్టాండర్డు ఒక 25 రు కలకత్తా చేర్పుదల.	×	×
మార్చి-ఏప్రిల్	6/1½	6/2½
బొంబాయి చేర్పుదల మార్చి-ఏప్రిల్	5/10½	5/10½
కరాచీ చేర్పుదల మార్చి-ఏప్రిల్	5/10½	5/10½

× జావారకము

విదేశధరలు

(తూటరు ప్రత్యేకవర్తమాన)

లండను స్టాకుమార్కెటు

లండన్, మార్చి 28:—

	కడపటిధర	నేటిధర
కూపాయితపత్రములు	3½% పౌ 69/-	69/-
కాన్సోల్సు	2½% పౌ 86/-	85¼
కన్వర్షను లోను	4½% పౌ 105⅞	105¼
యుద్ధపత్రములు	4½% పౌ 105⅞	105¼
ఇండియను లోన్	4% పౌ 116¾	116/-
ఫర్వరీపత్రములు	4% పౌ 115¼	115/-
కార్పొరేషన్ బ్యాంకి	ఎ. ఎ. ఆండ్ సి. 14¾	14¾
ఈస్టరన్ బ్యాంకు	పౌ 6-3/4	6/7/8
హాంకాంగ్ షాంఘేబ్యాంకులు	పౌ 125½	126½
సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	48⅛	43/-

లండను మారకము

	లండను, మార్చి 28:— కడపటిధర	నేటిధర
తంతెపూట		
లండను-న్యూయార్కు	4.79-3/8	4 80-5/8
లండను-బ్యూనసుఏరీసు	72.75	72.94
లండను-చెర్బెనుసు	11.95	11.98
లండను-మాంట్రియాలు	85 06	85.18
లండను-మాంట్రియాలు	4.82½	4.82¾
లండను-అమ్స్టర్డమ్సు	7.10¼	7.11¾
లండను-బ్రుస్సెల్సు	21.87½	22.87½
లండను-మిలానుపు	56.00	57.87
లండను-బర్లిను	14.83	14.83
లండను-బొంబాయి	1/6-1/8	1/6-1/8
లండను-హాంగాయి (కా)	1/7-1/8	1/6-7/8
లండను-హాంగాయి (అ)	1/7-5/8	1/7-3/8

ఇండియా దూది

లివర్‌పూల్, మార్చి 28:—

	నిన్నటిధర	నేటిధర
బ్రోచ్ శ్రేష్ఠము (మంచిరకం)	5.53	5.50
,, అతిశ్రేష్ఠము ,,	5.68	5.65
,, మేలు రకము ,,	5.83	5.80
ఉప్రా శ్రేష్ఠము (నం. 1 మధ్యరకి)	5.52	5.49
,, అతి శ్రేష్ఠము	5.67	5.64
,, మేలు రకము	5.82	5.79
బెంగాలు శ్రేష్ఠము	3.58	3.55
,, అతి శ్రేష్ఠము	3.68	3.65
,, మేలు రకము	3.78	3.75
సింధు అతి శ్రేష్ఠము	3.68	3.65
,, మేలు	3.78	3.75
,, అతి మేలు	3.88	3.85

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, మార్చి 28:—

	నిన్నటిధర	నేడు
మార్చి 1935	6.22	6.21
ఏప్రిల్ ,,	6.19	6.17
మే ,,	6.18	6.16
జూన్ ,,	6.15	6 13
జూలై ,,	6.18	6.10
ఆగస్టు ,,	6.06	6.08
సెప్టెం ,,	5.99	5.95
అక్టోబరు ,,	5.92	5 88
నవంబరు ,,	5.90	5.85
డిసెంబరు ,,	5.90	5.85
జనవరి 1936	5.90	5.85
ఫిబ్రవరి ,,	5.90	5.85
మార్చి ,,	5.90	5.86
మే ,,	5.89	5.84
జూలై ,,	5.87	5.83
అక్టోబరు	5.84	5.80
మధ్యరకము హాజరు	6.43	6.41

ఈజిప్టు దూది

లివర్‌పూల్, మార్చి 28.—

	నిన్నటిధర	నేటిధర
సాకెల్లారిడిస్		
మార్చి 1935	8.07	8.02
మే ,,	8 04	7.99
జూలై ,,	8.00	7.95
అక్టోబరు ,,	7.97	7 93
నవంబరు ,,	7.94	7.90
జనవరి 1936	7.91	7.87
మార్చి ,,	7.93	7.89
ఎఫ్. జి. ఎఫ్. హాజరు	8.89	8.86

ఎగుమతిదేశం రకము

మార్చి 1935	7.35	7.31
మే ,,	7.26	7.20
జూలై ,,	7.08	7.02
అక్టోబరు ,,	6.97	6.89
నవంబరు ,,	6.95	6.87
జనవరి 1936	6.95	6 87
మార్చి ,,	6.93	6.88
యస్. జి. యస్. హాజరు	7.53	7.49

మార్కెటు నిలుకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 28:—

	కడపటిధర	నేటిధర
మే 1935	11.07	10.96
జూలై	11.13	11.01
అక్టోబరు	10.72	10.52
మధ్య రకము హాజరు	11.35	11.25

అవిసినూనె

లండన్, మార్చి 28.—

	కడపటిధర	నేటిధర
తొట్టు తీసినది లండన్-హండ్రడ్ పైటు		
,, ఏప్రిల్	20/-	19/10½
	విక్రేతలు	విక్రేతలు
,, మే-ఆగస్టు	20/6	20/3
	విక్రేతలు	చెల్లించినవి

(అందు విక్రేతలు)

మార్కెటు నిలుకడగ నున్నది.

లండను ధాన్యాదులు

(తూటరు) లండను, మార్చి 28.—

	కడపటిధర	నేటిధర
లకసీడ్, టోరియా		
టన్ను, మార్చి-ఏప్రిల్ పౌ	11-15-0	11-16-3
	విక్రేతలు	విక్రేతలు
అమదపుగింజలు బొంబాయి టన్ను		
మార్చి-ఏప్రిల్	11-10-0	11-11-3
	విక్రేతలు	చెల్లించినవి

బొంబాయి మార్కెటు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మార్చి 27:—

బెల్జియమ్‌వారి బంగారు ప్రమాణవిషయమై పరిస్థితులు ఏమియూ తెలియకపోవుటచే షేరు మార్కెటునరలు పెరుగుదలలో నుండెను. మార్కెటు వ్యాపారము నిన్నటికంటె కొంచెము మెరుగుగా యున్నది. 3½% గవర్నమెంటు పత్రములు నిలుకడగా నుండెను.

మారకము

తంతివార్తా (తయారు)	షి 1-6-7/64

ఎస్టేటి కట్టడము పోజరు వడ్డీ 2½%

బ్యాంకుల వాటాలు

సెంట్రల్ బ్యాంకి	85-8-0
ఇంపీరియల్ బ్యాంకి (పూర్తిగా చెల్లించినది)	1532-8-0
,, కొంతవరకు చెల్లించినది	383-12-0
ఇండియా బ్యాంకి	121-0-0
అజ్మీర్	10-12-0
బొంబాయి సుబర్బన్	177-8-0

గవర్నమెంటు సెక్యూరిటీలు

3% ఋణము 1941	100-7-0
3½% పేపర్	92-7 8
3½% ఋణము 1947/50	101-10 0
4% ఋణము 1948	105 5 0
4% ఋణము 1960/70	105-2-0
4½% ఋణము 1955/60	112-0 0
5% ఋణము 1935	100-12-0
5% ఋణము 1940/43	109.0-0
5% ఋణము 1939/44	107-14-0
5½% ఋణము 1938/40	108-0-0
5% ఋణము 1945/55	116-2-0
6½% బొంబాయి అభివృద్ధి ఋణము 1935	101-11-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	307-8-0
బొంబాయి కలంజారి	930-0-0
సెంట్రల్ ఇండియా	351-4-0
సెంచరీ	305-0-0
కొలాబ	141-4-0
గోకాక్	208-12-0
ఇండియన్ స్లీచింగ్	150-10-0
ఇండోర్ మాల్వా	84-6-0
కోహినూర్	2 0.0-0
లక్ష్మి	715-0-0
మైసూరు	110-0-0
మోరార్జి	1250-0-0
ఫోనిక్స్	332-8-0
సోలాపూరు	3600-0-0
సింప్లిక్స్	89-6-0
స్వదేశి	208-12-0
విష్ణు	1475-0-0

మిశ్రమములు

అల్‌కాక్	165-0-0
షోలాపూర్ షుగర్	306-4-0
బొంబాయి, బర్మా, పొరకి	895-0-0
,, క్రొత్తది	121-14-0
బొంబాయి స్టీం	293-12-0
బొంబాయి టెలిఫోన్	116.9-0
బంబాయి ట్రామ్	160-6-0
ఇండియన్ రేడియో (కె)	540.0-0
డిటో (అర్డినరి)	502-8-0
సిక్కిండియా	10-11-0
న్యూ ఇండియా	43-8-0
ఆంధ్రవల్లి	1656-4-0
టాటా స్టీల్ బిల్సు (డిఫర్డు)	671-4 0
టాటా (అర్డినరి)	146-4-0
టాటాస్టీల్ 6% 1 వ ఋణము	175-0-0
డిటో 4½% 2 వ ఋణము	169-8 0
టాటా కన్‌స్ట్రక్షన్	77-8 0
టాటా హైడ్రో	167-8-0
టాటా పవర్	1571-4-0

సిమెంటు

బాండి సిమెంటు	45-8-0
ఇండియా సిమెంటు	415-0-0
శాల్కి (డిఫర్డ్)	1470-0-0
శాల్కి (అర్డినరి)	405-0-0
పంజాబు ,,	27-14-0
షాహాబాదు	427-8-0

బొంబాయి ప్రత్తిగింజలు	తేరంతదు	తెరంతలు
తొలకపుట్లవి	6-8-9 మార్చి	6-8-9
	విక్రేతలు	విక్రేతలు
,, సాకెల్లారిడిస్		
,,	6-8-9 మార్చి	6-8-9
	విక్రేతలు	విక్రేతలు
కార్తి కరాచి, లండను	22/9½	నిర్ణయములేదు
	విక్రేతలు	

షి జనవరి-సెప్టెంబరి

కలకత్తా మార్కెటు

(ఆసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, మార్చి 28:—

నారమరలవాటాలు నిలుకడగా నున్నవి. బొగ్గుగనులవాటాలలో మార్పులేదు. తేయాకువాటాలలో కొలదిగా వర్తకము జరిగినది. ఇండియన్ జనరల్ నావిగేషన్ వాటాలధరలు కొలదిగా హెచ్చెను. పంచదార ధరలు కొలదిగా హెచ్చెను. గవర్నమెంటు సెక్యూరిటీలలో మార్పులేదు.

గవర్నమెంటు సెక్యూరిటీలు

3% గవర్నమెంటు పేపర్	79-0-0
2½% పత్రములు	92-5-0
5½% పత్రములు 1958/40	107-6-0

బ్యాంకులు

ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినవి	1530-0-0
కొంతవరకు చెల్లించినవి	385-0-0
రిజర్వుబ్యాంకు	115-0-0

బొగ్గుగనుల వాటాలు

బారబోని	0-2-0
బుర్రాకూర్ అ	12-12-0
లేహా బోత్ ఫీల్డ్సు	14-14-0

నారమరల వాటాలు

అగర్వారా (అ)	26-8-0
ఆర్లండు	264-0-0
ఆదంజీ అ	16-10-0
బాలీ అ	245-0-0
బెల్విడీర్ ప్రె	146-0-0
బిర్లా అ	16-9-0
చాంపడాని	207-8-0
చిట్టవలస అ	81-8-0
క్లైవ్ అ	85-7-0
ఫోర్టు విల్లియం	876-0-0
డిటో ప్రి	143-0-0
హనారా	61-13-0
డిటో ప్రి	137-0-0
హుకుంచంద్	14-10-0
కమర్హాటి	612-0-0
కకినారా	526-0-0
లారెన్సు ప్రి	146-8-0
ప్రెసిడెన్సీ	5-12-0
రెలియన్సు అ	80-8-0

మిశ్రమములు

8లియన్సు ఫైర్ బ్రిక్సు	11-8-0
బెంగాల్ టెలిఫోన్ ప్రి	15-0-0
రావల్ పిండి యెలెక్ట్రిక్	22-4-0
యు. పి. ,,	161-8-0
బి. ఐ. కార్పొరేషన్ అ	2-12-0
ఇండియారబ్బర్ మ్యానుఫాక్చరింగ్	13-6-0
ఇండియా జనరల్ నావిగేషన్ అ	116-8-0
బులాండుసుగర్	13-8-0
కాన్పూర్ సుగర్ అ	34-0-0
ముర్రి బ్రేవరి	199-0-0
నవాబ్‌గంజ్ సుగర్	143-8-0
సమస్తిపూరు	10-12-0
బాస్‌మాటియాటీ	15-12-0

రైళ్ల రాకపోకలు

మద్రాసు సెంట్రలు స్టేషనునందు

ఇండ్లపేరు	బయలు దేరువేళ	వచ్చు వేళ
కలకత్తా మెయిలు	రా. 9 30	ఉ. 8 0
బాల్టేరు పాసింజరు	—	ఉ. 10 35
బాల్టేరుఫాస్టుపాసింజరు	రా. 7 30	— 30
బొంబాయిమెయిలు	రా. 8 40	ఉ. 5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 9 50	సా. 5 5
రాయచూరు పాసింజరు	ఉ. 9 20	సా. 3 45
మోటార్బోటు లోకల్	మ. 2 35	మ. 1 40
రేణిగుంట లోకలు	—	ఉ. 9 40
,, పాసింజరు	—	రా. 9 22
బెంగుళూరు మెయిలు	రా. 9 30	ఉ. 6 15
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ 1 0	ఉ. 3 10
బెంగుళూరు పాసింజరు	రా. 9 40	ఉ. 5 30
బెంగుళూరు పాసింజరు	ఉ. 6 15	రా. 7 40
బోలార్పేట పాసింజరు	మ. 12 45	ఉ. 2 0
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 3 5	ఉ. 7 15
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 15	ఉ. 6 35
గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్	ఉ. 8 40	సా. 4 35
కొచువాడ పాసింజరు	ఉ. 3 50	సా. 6 10
ఆరోకోణం పాసింజరు	సా. 5 30	—
ఆరోకోణం పాసింజరు	సా. 6 30	—

మదరాసు ఎగ్మూరు స్టేషనునందు

ఇండోసిలోన్ ఎక్స్‌ప్రె	రా. 9 0	ఉ. 6 45
ధనుష్కోటి ఫాస్టు	ఉ. 11 15	మ. 2 55
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 7 30	ఉ. 7 15
మెయిల్ పాసింజరు	ఉ. 6 55	రా. 7 20
తిరువేంద్రం ఫాస్ట్ పాస్టు	రా. 9 30	మ. 6 0
కడలూరు పాసింజరు	సా. 4 0	మ. 11 57
తిరుచునాపల్లి ఫాస్టుపాస్టు	రా. 10 20	ఉ. 5 35

చెన్నపురిధరలు

మదరాసు, మార్చి 29:—

మారకము

టి. సి. రేటు తంతి	పె 18 1/32
టి. సి. రేటు దర్శనము	18 1/32
బ్యాంకు తంతిమారకము	18 3/32
అమ్మకము (లండనుపు)	18 3/32
బ్యాంకు దర్శనము, కొనుగోలు	18 3/16
బ్యాంకు (కొనుగోలు) 6 నెలల వాయిదా	పె. 18-7/32
,, 6 నెలల వాయిదా	పె. 18.9/32
(ఫ్రాన్సు) బ్యాంకుల (అమ్మకము) దర్శనము 525 ఫ్రాంకులు రు 100 కు	
జర్మనీ బ్యాంకులు (అమ్మకము) దర్శనము 84 మార్కులు రు 100 లకు	
అమెరికా చాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 285 లంపు 100 డాలరులకు	
అమెరికా చాలర్సు బ్యాంకు (కొనుగోలు) దర్శనము రు 275 లంపు 100 డాలరులకు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు 157-4-0 లం 100 డాలరులకు	
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము రు 150 లం 100 డాలరులకు	
హాంకాంగ్ బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 148 లం 100 డాలరులకు	
షాంఘాయ్ బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 115-0-0 లం 100 వెండికు	
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 100 యెన్ 81-0-0	
జపాను బ్యాంకులు (కొనుగోలు) తినుములకు చూపువద్దతి నామకము	
జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి రు 100 లకు 48 గిల్డర్	
జావా బ్యాంకు (కొనుగోలు) తంతి నామకము	
పోర్టరిస్ లండన్ క్రాస్ 72.94 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు	
లండన్ - న్యూయార్కుకు లండన్ 4.80⅞ పౌను స్టర్లింగులకు	

వడ్డీ రేటు

ఇంపీరియల్ బ్యాంక్ వడ్డీరేటు	3½%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	1½% (1-2-1934 నుండి)
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు	2½% (31-5-1934 నుండి)

గవర్నమెంటు పత్రములు

3% ఇండియా గవర్నమెంటు 1941 పత్రములు	రు 100-4-0 నుండి 100-12-0
3½% ఇండియా గవర్నమెంటు రూపాయి బాకి తమ	రు 92-2-0 నుండి 92-10-0
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణములు	రు 101-3-0 నుండి 101-11-0
4% ఋణము 1948	105-1-0 నుండి 105-9-0
4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 104-13-0 నుండి 105-5-0
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణపత్రములు	రు 111-8-0 నుండి 112-0-0
5% ఇండియా గవర్నమెంటు 1935 బాండ్లు	రు 100-8-0 నుండి 101-0-0
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 107-6-0 నుండి 107-14-0
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణములు	రు 108.11-0 నుండి 109-3-0
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 115-12-0 నుండి 116-4-0
5½% ఇండియా గవర్నమెంటు 1936-40 బాండ్లు	రు 107-11-0 నుండి 108-3-0
6½% గవర్నమెంటు ట్రెజరీ బాండ్లు 1935	రు 101-7-0 నుండి 101-15-0
3½% మైసూరు స్టేటు ఋణములు 1931-53	రు 103-0-0 నుండి 104-0-0
5% మైసూరు స్టేటు 1953-63 ఋణములు	రు 108-0-0 నుండి 109-0-0
5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 117-0-0 నుండి 118-0-0
5½% మైసూరు ప్రభుత్వ 1935 ఋణము	రు 109-0-0 నుండి 110-0-0
3½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 118-0-0 నుండి 119-0-0
3½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	120-0-0 నుండి 121-0-0

మద్రాసు మార్కెటు రిపోర్టు

(29-3-1935)

స్వదేశీ మిల్లునూలు ధరలు

40 కౌంటు నూలు (5 పౌనుండలు కట్టు)		రు. అ. పై
	మధుర మిల్సు	2-8-0
,,	కోయంబుత్తూరు మిల్సు	2-6-0
,,	లాయల్ మిల్సు	2-8-0
20 కౌంటు నూలు (5 పౌనుల కట్టు)		
,,	మధుర మిల్సు	2-15-0
,,	లాయల్ మిల్సు	2-14-0
20 కౌంటు నూలు (10 పౌనులకట్టు)		
,,	మధుర మిల్సు	5-0-0
,,	కోయంబుత్తూరు మిల్సు	4-12-0
,,	లాయల్ మిల్సు	4-11-0
,,	గోకాక్ మిల్సు	4-15-0

అత్తడి రాగిరేకుల ధరలు

అత్తడిరేకులు (బారుకు 1-కి)	
,, వి. సి. సి.	రు 183-0-0
,, "డిబ్‌మాక్"	రు 188-0-0
,, "క్రాసార్"	రు
రాగిరేకులు (బారుకు 1-కి)	రు 156-0-0

సిమెంటు ధరలు

గిల్బర్సాన్ ("వెయ్యి" బ్రాండు)	
సిమెంటు 1-కి	2-12-0
,, 100 పౌను బస్తా 1-కి	2-4-0
జార్-మెసార్ బ్రాండ్ పోర్టులాండ్	
సిమెంటు 112 పౌను బస్తా 1-కి	రు 2-4-0
సిమెంటు (జపాను "ఒకబాబా" బ్రాండు)	
పర్ బాస్కెట్	6-0-0
,, పంచి 1-కి 112 పౌను	2-8-0
"నీలగిరి" బ్రాండ్ కోయంబత్తూరు	
సిమెంటు మూట 112 పౌనులు	2-8-0

పదునుచేసిన తోళ్ల ధరలు

అవుతోలు (8-6½) అక్ కంబ్రేజ్	రు 0-6-9 టు 0-7-0
,, (తేలిక) ,,	రు 0-7-9 టు 0-8-0
,, (8-6½) బెంగుళూరు	రు 0-7-0 టు 0-7-8
,, (7-7½) ,,	రు 0-7-3 టు 0-7-6
,, (తేలిక) ,,	రు 0-8-3 టు 0-8-6
(7-7½) కొచువాడ	రు 0-7-0 టు 0-7-3
,, (7-7½) విజయనగరం	రు 0-7-0 టు 0-7-3
,, (7-7½) ఏలూరు	0-7-0 టు 0-7-0
గేదతోలు (12 పౌ)	రు 0-5-9 టు 0-6-1
(తేలికరకం)	0-7-0 టు 0-7-3
గేదమూడతోలు	రు 0-7-0 టు 0-7-8
అవుమూడతోలు	రు 0-14-0 టు 0-15-0

పదునుచేసిన మేకతోళ్లు

మధ్యరకం	రు 1-4-0 నుంచి 1-6-0 వరకు
పిజా మేకచర్మము తోళ్లుపదునుచేసినవి	రు 0-12-6 టు 0-13-6
పిజా పాట్నా	రు 0-14-0 మొదలు 1-0-0 వరకు
పట్నా రకం మేక చర్మము	0-14-0 టు 1-0-0
పైరిమ రకం గొర్రె	1-9-0 టు 1-12-0
పదునుచేసిన గొర్రె తోళ్లు మధ్యరకం	రు 1-4-0 నుంచి 1-7-6 వరకు
పదునుచేసిన గొర్రెతోళ్లు చౌకరకం	మధ్యరకం రు 1-0-0 నుంచి 1-3-0 వరకు
పదునుచేసిన గొర్రెచర్మము తోళ్లుపదునుచేసినవి	రు 0-15-0 టు 1-0-0
పదునుచేయనివి ఆంగ్లాడు	
మేకతోళ్లు	రు. 100-0-0 నుంచి రు.115 వరకు
పదునుచేయనివి కొచువాడ	
మేకతోళ్లు	రు. 95 నుంచి రు. 96-0-0 వరకు
పదునుచేయనివి ఆంగ్లాడు	
గొర్రెతోళ్లు	రు 90 నుంచి రు. 95 వరకు
పదునుచేయనివి కొచువాడ	
గొర్రెతోళ్లు	రు. 88-0-0 నుంచి రు. 90-0-0 వరకు

పదునుచేయనివి కావలిసిన పరిమాణం లేదు గనుక పట్టి (రేటు రతులు కతిసిన

బారుకు 1-కి)	వెల 15-0-0 మొదలు	20-0-0
బారుకు 1-కి	వెల	25-0-0

శ్రీకృష్ణ మిల్సు యేజెన్సి నూలుధరలు

మదరాసు, మార్చి 29:—

నెం 12½	రు కృష్ణ	10 రతులు	రు. 4-0-0
20	,,	10 రతులు	4-14-0
30	,,	5 రతులు	3-1-0
40	,,	10 రతులు	7-2-0
50	,,	5 రతులు	4-0-0

మదరాసు శాసన సభ ఉపయెన్నిక

ఓటరులకు స్త్రీల విజ్ఞప్తి

శ్రీమతి రుక్మిణమ్మగారి నెన్నుకొని స్త్రీల అభ్యున్నతికి తోడ్పడుడు

శ్రీ రుక్మిణమ్మగారికే మీ ఓటు యివ్వవలెను. ఆమెగారికి మీరు ఇచ్చే ఓటు పూజ్య మహాత్మాజీ ఆశీర్వాదఫలము, దేశారాధకుల భక్తి ప్రేమలనిదర్శనము. కాంగ్రెసు శక్తి చిహ్నము కాగలదు. అసెంబ్లీ ఎలక్షనులోను, ఈవల జరిగిన లోకలు కౌన్సిలు బై ఎలెక్షనులోను కాంగ్రెసు అభ్యర్థియెడల మీరు చూపిన అపూర్వ అభిమానం మిక్కిలి ప్రశంసనీయము. కాంగ్రెసు యొక్కటే ఏకైక ప్రజా ప్రతినిధి సంస్థ. కాంగ్రెసు యొక్కటే ధిక్కారానికి సహకారానికి సంపూర్ణ వాకు గలిగినది. కాంగ్రెసు మినహా మరే ఇతర సంస్థగాని, పక్షంగాని దేశాని కేమాత్రం అర్హ సేవచేయ లేవు అనేసంగతి విప్పటం గావించారు ప్రజలు. జస్టీసు పక్షానికి పట్టుకొమ్మ అయిన మద్రాసు రాజధానికూడా కాంగ్రెసు కికీటానికి సింహాసనంవేసి విజయచక్రాన్ని పట్టడంలో ఇతోధిక శౌర్యసాహసాలు, అపార భక్తి ప్రేమలు వెల్లడించి, తనకున్న అపవాదును సంపూర్ణంగా రూపుమాపుతోంది. సత్యాగ్రహ సందర్భంలోగాని ఎన్నికల సందర్భంలోగాని ఏమాత్రం వెనుకాడ లేదు.

మద్రాసు నగరవాసులు ఆనాడు శ్రీ రామస్వామి మొదలియారుగారిని అయిదువేల ఓట్లు తక్కువతో పరాస్తునిజేసి, శ్రీ సత్యమూర్తిగారిని అఖండ విజయోపేతుని జేశారు. ఇప్పుడు అంత కంటే ద్విగుణీకృతోత్సాహంతోను అభిమానంతోను మీ ఓట్లను రుక్మిణమ్మగారి కొసగి ఆమెకు దిగ్విజయాన్ని గూర్చ కోరుతున్నాము.

కాంగ్రెసు పక్షాన ఇంతవరకు స్త్రీలెవరు అభ్యర్థులగా నిలబడి ఉండలేదు. ఇట్టి గౌరవం తొలదొలుత రుక్మిణమ్మగారు బడయకలిగి నందుకు మేము అపరిమితసంతోషంతో ఆమె నభినందిస్తున్నాము. ఆగౌరవాని కామె అన్నివిధముల అర్హురాలు. మొట్టమొదట శాసన సభా బహిరంగ ఎన్నికల్లో నిల్వడానికి సాహసించిన ఆమె ధైర్యాన్ని మేమెకొనియాడుతున్నాము. ఆమె యోగ్యతను మేము వేరుగ చెప్పనవసరం లేదు. ఆమె చలింపని దేశసేవా ధురంధరత్వమే చెప్పక చెప్పుచున్నది. ఆమె తన ధర్మాన్ని పాలించడంలో అసమానురాలు. ఉప్పు సత్యాగ్రహోద్యమసమరంలో యావద్భారతదేశాని కంతటికి ప్రథమమున కారాగారానికి పంపబడిన వీరాంగనామే మరల రెండవ తూరి కూడా చెరసాలకేగి అపారత్యాగంచేసి శాశ్వత గౌరవస్థానాన్ని సంతరించుకొనిన సాధ్వీమణి. ఒక్కరాచకీయంగానే గాకుండ జాతీయాభివృద్ధికి స్త్రీలు తీయవీయుద్యమంలోను ఆమెకు జోక్యం లేకపోలేదు. ఆమెసేవాధురీణ, సుగుణశీల, ఉత్తమ విదుషి. ఆమె సద్గుణాన్ని, సేవానిరతిని నాయకులందరు సభలద్వారా, పత్రికలద్వారా వ్యక్తపరచే ఉన్నారు. కాన సామాన్యులు కాంగ్రెసు అభ్యర్థులగా నిలిస్తే వేలకువేలు వోట్లతో, అఖండ విజయాన్ని గూర్చిన మీరు ఈనాడు మా సోదరి రుక్మిణమ్మగారి విజయానికి వెనుకాడుదురా? కాంగ్రెసునందు నిర్మలమైన భక్తి, ప్రేమ గౌరవం, సహకారం మనస్సులోనున్న యావన్మంది కాంగ్రెసు అభ్యర్థికిగాక మరెవ్వరికియిస్తారు. కేవలం కాంగ్రెసు అన్న గౌరవమే గాకుండ స్త్రీల యెడ మీకున్న గౌరవాన్ని చూపి, మీ అభిమానాన్ని స్థిరపర్చాలని ప్రార్థిస్తున్నాము.

నాగరత్నా సభ్యత్వంకోరు పురుషులు ఏపక్షానికి చెందినను స్త్రీల అభ్యున్నతిని కోరవలసిన వారయ్యా, జస్టీసు పక్షంతరఫునరుక్మిణమ్మగారికి ప్రత్యర్థిగానిల్చిన రంగరామానుజంగారి భిన్నదృష్టి క్షమనుకోవాలి! అయితే పాపం ఆయనను అని యేమిలాభం. జస్టీసుపక్షం యొక్క స్వార్థమంత్రం వశీభూతుని చేసుకొంటున్నపుడు ఇదిటుంచండి చిత్తూరు జిల్లాలో శ్రీ కట్టమంచి రామలింగా రెడ్డిగారికి చినరామయ్యను ప్రత్యర్థిగా నిలబెట్టారంటే ఎంతఅనాచిత్యం. ఏమైతే నేమి? అదృష్టవంతుడతడు, లేకపోతే సి. ఆర్. రెడ్డిగారివంటి ప్రతిభాశాలికి ప్రత్యర్థిగా నిల్పడం (ఆ అంజూరి చినరామయ్య) ఏజన్మాన చేసుకొన్న పుణ్యభోగదా? ధీరోదాత్తుడైన యోధునితో పోరి పరాజితుడైనను ప్రతిష్టేగా. అట్టి పుణ్యజాతకంలేందే చినరామయ్యను నిల్పేవిషయంలో శ్రీ బొబ్బిలిదొరగారు ఔచిత్యాన్ని గమనించకుండ ఉంటారా! ఇది ఎందుకుచేశారో యీ చితంబర రహస్యాన్ని మీరిందరు ఎరుగుదురు. కాన ఇట్టి పన్నుగడలను రూపుమాపాలంటే కాంగ్రెసు అభ్యర్థిని గెల్పించి దేశానికి శుభాన్ని గూర్చండి. ధర్మాన్ని నుర్తించి తోడ్పడుతున్న మీపు రెక్కుడ చెప్పవలసిన అవసరం లేదు. కాన మీరు ఓటు చేయవలసినదినంగరంలో ఓటు తీసుకొనే అన్నిస్థానములకు తండోపతండములగా వెళ్లి సోదరి రుక్మిణమ్మగారికి ఓటుచేయ ప్రార్థిస్తున్నాము.

ఇట్లు:

పాణకా కనకమ్మ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ, కలగర పిచ్చమ్మ, గోగినేని భారతీదేవి, ములూరు చుక్కమ్మ, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, దేసుమర్తి జానికీబాయమ్మ, అమర్తి లక్ష్మీబాయమ్మ, మనపాకం కమలమ్మ.

జస్టిసుపక్ష పెద్దలకు ప్రత్యుత్తరము

బొబ్బిలిరాజాగారి కార్యక్రమము వట్టి బూటకము

ముగింపునకు పోరవలసినసమయము ఆసన్నమైనది

మద్రాసు, మార్చి 28:—

శ్రీ రుక్మిణి లక్ష్మీపతిగారి యభ్యర్థిత్వమును బలపరచుటకై కాంగ్రెసునాయకులు మైలాపూరులో నిన్నరాత్రియొక బహిరంగ సమావేశమును చేసిరి. నగరమందలి బై ఎలెక్షనులో పోటీచేయుచున్నానను మిషతో జస్టిసుపక్ష పెద్దలు సాంఘిక పెనుభూతమును లేవదీయుటకు యత్నించినందున కాంగ్రెసునాయకులు అభూతమును నాత మెరుపగల ప్రత్యుత్తరము నిచ్చిరి.

ఇండియన్ నేషనల్ కాంగ్రెసు భారత దేశ స్వాతంత్ర్యమును సంపాదించుటకై నిలిచియున్నదనియు, దేశ స్వాతంత్ర్యము అనగా అందుండు ఏ ఒక్క సంఘాభ్యుదయమాత్రముగాదనియు కాంగ్రెసు అభ్యర్థియే ఎన్నుకొనబడిన యెడలజాతీయ పెంపునకు రాష్ట్రమం దడ్డు దగు లు చున్న ప్రయత్నములు విఫల మనోరథులు గాగలరనియు, బొబ్బిలిరాజాగారి బూటకపు గ్రామపునర్నిర్మాణము, ప్రజాప్రాథమిక విద్యా విధానములు కన్నీరు తుడుచుట కేర్పడినవి మాత్రమే ననియు, గ్రామ పునర్నిర్మాణమునకై భారత ప్రభుత్వము యివ్వనున్న భిక్షపు యీకలచే బొబ్బిలి రాజాగారు ప్రకాశించవలెనని తలచుచున్నా రనియు నాయకులు తెలిపిరి.

ఉపన్యసించినవారిలో ప్రధానులు సి. రాజగోపాలాచారియార్ గారు, టి. ప్రకాశం పంతులుగారు, బులను సాంబమూర్తిగారు.

నిజమైన దేశభక్తులకు అగ్నిపరీక్ష

అధ్యక్షత వహించిన యం. భక్తవత్సలంగారు, గడచిన సోమవారమునాడు విక్టోరియా పబ్లిక్ హాలులో జస్టిస్ ప్రముఖులు ఏర్పాటుచేసిన ఎన్నిక ఉపన్యాసములను విమర్శించిరి. జస్టిసు పక్షనాయకులు ధైర్యము దెచ్చుకొని ఎన్నిక ప్రచారమునకు దిగినందులకు తాము సంతోషించుచున్నా మనిరి. కాంగ్రెసువారు అధికారమునకు వస్తునేని పాంథిక జి. ఓ. ను చింపపారవేయుదురని తెలుపబడియుండెను. ఆ జి. ఓ. వల్లనే యీ రాష్ట్రముతోని అనేక సంఘములభ్యగొప్పఅభ్యుదయము లేర్పడినవి. ఇందు మూలమున ఎచ్చటజూచినను అసంతృప్తి, ఆందోళన హెచ్చినది. కాంగ్రెసువారు పదవులను గడించుటకై కాన్సిస్టేపు పెట్టుటలేదు. స్వరాజ్యసమరమును జరుపుటకు పెట్లుమన్నారు. ఈ విషయము అందరికిని దెలిసినదే. ముందొకసారి స్థానికశాసనసభయందు కాంగ్రెసువారు అధిక సంఖ్యాకులైయుండెగా మంత్రిపదవులను స్వీకరించవలసినదని గవర్నరుగారు కోరియుండిరి. కాని వారందరుల కొడబడరైరి. ఈ బయి ఎలెక్షనుకు బ్రాహ్మణేతరులను కాంగ్రెసువారేల నిలువబెట్టలేదని జస్టిసుపక్షమువారు ప్రశ్నించుచున్నారు. తానుగాని లేక గద్దె రంగయ్యనాయుడుగారు గాని యీ ఎన్నికకు నిలువ నిచ్ఛగించలేదని భక్తవత్సల మొదలియార్ గారు నుడివిరి. శాసనోల్లంఘన సమయమున బ్రాహ్మణ, బ్రాహ్మణేతర విభేదములు లేక అందరును జయోత్సుకులై వెళ్లియుండిరి. జయోత్సుకులు మీరేల పోలేదని బ్రాహ్మణేతరులను ఆసమయమున యీ జస్టిసు పక్షనాయకు లేల అడిగియుండరాదు? ఇట్టి పిచ్చి ప్రశ్నలనడుగుట వ్యర్థము. తమ పక్షములోనికి బ్రాహ్మణులను చేర్చుకొందు మని తప్పెట తాళములతో గూడ నిండ్లపై కప్పులనుండి ఆ పక్షనాయకులు ఘోషించిరి. ఇప్పటివరకు ఒక బ్రాహ్మణుడైనను వారి పక్షమున చేరెనా? కష్టములు నిష్కపటములై నప్పుడే తమ పక్షమును బలముతో గూడినవిగ నుండుటకు ప్రయత్నించెదరు.

బొబ్బిలిరాజాగారి గ్రామపునర్నిర్మాణ కార్యక్రమము మహాత్తర మైనది కాబోలు! ఇది ఎన్నికల సందర్భమున జేయబడినకుయుక్తి. భావికాలమునందు తాము జేయుదుమనుదానిని నమ్ముటకు ముందు, జస్టిసుపక్షము ఇంతవరకును యెమిజేసియుండెనో దానినిగూర్చి ప్రజలు యోజించవలెను అని యు. భక్తవత్సల మొదలియారు గారు పలికిరి.

పిదప సంగ సుబ్రహ్మణ్యంగారు మాట్లాడిరి. మంత్రిత్వయ మొసగిన ఉపన్యాసములు రాజకార్య ధురంధరత్వశూన్యమును, నిర్వీర్యమైన కార్యక్రమమును బయలు పరచుచున్నవి. జస్టిసుపక్షము నిప్పు వృహ జెందుచున్న పరిస్థితులలో దనుల్కొనియున్నది. అతి బలముతో కూడుకొనిన అధికారగర్వముతో జయప్రదముగ పోరాడిన కాంగ్రెసు జస్టిసు పక్షమునకు ఓడరదు. జస్టిసు పక్షమునకు ప్రజల తోడ్పాటులేదు. అని సుబ్రహ్మణ్యంగారు నుడివిరి.

వారిరత్నమునకు ఎదురొడ్డుటయు గలదాయని శ్రీమతి పాపాయి అమ్మాళ్ గారనుట

శ్రీమతి పాపాయి అమ్మాళ్ గారుపన్యసించుచు, మానవసమానత్వమునకు న్యాయభర్మములకు ను నిలిచియున్నామని ప్రగల్భములను పల్కుజస్టిసు పక్షమునకు శౌర్యౌదార్య గుణములు గాని మర్యాదలుగాని లేకయుండుటజూడ నాశ్చర్యము గలుగుచున్నది. ఆ గుణములను కలిగియే యున్నయెడలత్యాగమూర్తియైనట్టియు, వారిరత్నమైనట్టియు రుక్మిణీలక్ష్మీపతిగారికి జస్టిసు పక్షమువారెదురొడ్డియుందురా? మద్రాసు మహాజనులు జస్టిసుపక్షమునకు తగు విధముగ జవాబు ఇవ్వవలసియుందురు. కాంగ్రెసు అభ్యర్థిని అధిక సంఖ్యాగల సీట్లతో గెలుపొందచేయుటయే గాక ప్రత్యర్థిభర్తీ తిన డిపాజిట్టును కోల్పోవునట్లు చేయవలెను అని పాపాయి అమ్మాళ్ గారు పౌరులను కోరిరి.

ఏప్రిల్ నెల 9వ తారీఖున అగ్నిపరీక్ష

మద్రాసు జనులకు ఏప్రిల్ నెల 9వ తేదీ పరీక్షాదినమనియు కడచిన అసెంబ్లీ ఎన్నికల సమయములో సత్యమూర్తికి ఓటుచేయుటకయి మైలాపూరులోని అధిక సంఖ్యాకులు ఇల్లియుండి లేదని తెలిసినదనియు, యీసారి అయినను అందరును సమ్ముతులు నోసగవలసిన స్థలములకేగి కాంగ్రెసు అభ్యర్థికి తమ సమ్ముతుల నివ్వవలెననియు ఎస్, ఏ ఫాక్షిమహమ్మదుగారు కోరిరి.

ఒక్కటే ప్రత్యుత్తరము

ప్రకాశంపంతులుగారు తమ ఉపన్యాసమున యిట్లు చెప్పిరి.

జస్టిసుపక్షము అంతరించినది. జనశ్రేయోభ్యుదయము కయి అపక్షమున ఏకార్యక్రమములేదు. వారి స్వాతంత్ర్యపత్రిమ సాంఘిక జి. ఓ. మాత్రమే? కాంగ్రెసు అధికారమునకు వచ్చిన సాంఘిక జి. ఓ. నాశనము చేయబడునని ప్రకటింపబడెను. కాని ఆ పక్షమువారు ఎందరికి యుద్యోగములను యిప్పించిరో, ఎందరికి అన్నవస్త్రాదులకేర్పాటు చేసిరో, ప్రజలకు తెలుపగలరా? గడచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భమున మద్రాసు నగరవాసులు వారివోట్ల ఫలితముగ సాంఘికత్వమును తునుమాడి, దానిని వేయినిలువుల లోతులో పాతి పెట్టిరి. ప్రస్తుతపు బయి ఎలక్షనులో నిజమైనపక్షము రుక్మిణీ లక్ష్మీపతి గారుకారు. ఆమె కాంగ్రెసుయొక్క చిహ్నముగ మాత్రమున్నది. ఈ పోటి నిజముగ ప్రజాసామాన్యమునకును అధికార వర్గమునకును మధ్యజరుగుచున్నది. దేశముయొక్క మేలును నిజముగ మరచినట్టి యీ జస్టిసు పక్షమువారకంటే ఆ వ్యక్తియే సహస్రవిధముల మేలుగనున్నారు. కాంగ్రెసు గొప్పత్యాగములను చేసినది. సాంఘిక జి. ఓ. ను రక్షించుటకుగాదు, కాని భారతదేశ స్వాతంత్ర్య సంపాదనముకొరకే వోట్లకొరకయి రహస్యముగ జరుగుచున్న ఎదిరిపార్టీవారి పనులు నాకు దెలియును. జస్టిసుపార్టీవారి కట్టి ప్రత్యుత్తరమీయ దనునో వోటర్లకే దెలియును. ఎన్నికరోజున వోట్లజాబితాలోనుండు వోటర్లందరిని సమ్ముతులివ్వ ప్రార్థింపవలెను,

జస్టిసుపక్ష "రాజకీయకూనల"కు కాంగ్రెసు బుద్ధి నేర్పవలెను

ప్రకాశంపంతులుగారి ఉపన్యాసానంతరము బులను సాంబమూర్తిగారు ఈ క్రిందివిధముగ గంభీరోపన్యాసము నిచ్చిరి:—

పర్లాలో ఎన్నిక సమావేశమును జరిపినందులకై నేను జస్టిసు పక్షమును అభినందించుచున్నాను. కాంగ్రెసు వారి పోరపడజాలక జస్టిసు ప్రముఖులు బయటికి వచ్చుచున్నందులకై నేను సంతసించుచున్నాను. రంగరామానుజంగారికి వోటుచేయుటకు బొబ్బిలిరాజాగారి ఉపన్యాసములో నేభాగమునను అందులకు గల హక్కు జూపబడనట్లు నాకు గోచరించుచున్నది. తమ పక్షమునకు డొమినియన్ స్టేటుకు చాలునని బొబ్బిలిరాజాగారు చెప్పిరి. కాంగ్రెసు పూర్ణ స్వరాజ్యము గొఱకై నిలిచియున్నది. తమ దేశమునకు స్వాతంత్ర్యము గావలయుననుటకు ఎదిటి పార్టీవారికి సాహసము లేకున్నది. ఇండియా యం దిప్పుడు ఏర్పడియున్న పరిస్థితులలో బ్రిటిష్ సామ్రాజ్యమున ఒక భాగమైయుండి డొమినియన్ స్టేటుతో సంతృప్తి పడుచుమనుటకు వాంకి విస్తరు లేదాయె. ఈ "రాజకీయ పసిపాపల"కు బుద్ధిగరపుట కాంగ్రెసుకు విధ్యుక్త ధర్మమైయున్నది దేశభక్తులు శాసన సభలకు అంకుబెట్టినపుడే యీ జస్టిసు పక్ష పెద్దలు ఆ స్థానములను అలంకరింప జేయుగలిగిరి. దేశములోని ప్రతివ్యక్తియును వోటియివ్వుట అగ్రత గలిగియుండవలెనని కాంగ్రెసువారు కోరుచున్నారు. జస్టిసు పక్షమువారు ఇందులకు వ్యతిరేకించియున్నారు. గవర్నరుయొక్కయు, మంత్రులయొక్కయు వేతనములను తగ్గించుటకు కాంగ్రెసువారు ప్రయత్నింపదలచిరి. గొప్ప వేతనములను తీయుచున్నందున బలిసితిమని బయటికి వచ్చి చెప్పుకొనుటకు జస్టిసు మంత్రులు అంత సాహసించిరిగా? జనసామాన్యమునకై కాంగ్రెసు యేసత్కార్యము లొనర్చునని బొబ్బిలి రాజాగారు అడిగిరి. బానిసలుగ నుండిన వారని నాయకులుగను నాయికామణులుగను కాంగ్రెసు దీసినది. భారతీయుల మనుమాలను స్వరణకు దెచ్చినది. దేశమునకు సేవచేయనిదే దేవునికి సేవ చేయశాలమని నేనును.

జాతిమత భేదములు లేనియామె

ప్రత్యర్థిని ఓడించి, అధిక సంఖ్యాకులచే శాసన సభకు రుక్మిణీ లక్ష్మీపతిగారెన్ను కొనబడుదురనుటలో నాకేలాటి సంశయము లేదని లక్ష్మీశంకరం పతిలకము నుడివిరి.

ఎన్నిక ఫలితము వెటుండునా యని జస్టిసు పక్ష పెద్దలు తబ్బిబ్బు పడుచున్నారు. వారిపోటి తీక్షణించుచున్నది. రుక్మిణమ్మ బ్రాహ్మణ స్త్రీ గాపున వోట్లు నియ్యరాదని తెలుపుచున్నారు. రుక్మిణమ్మగారికి సర్వమతి సమత్వియగల బుద్ధి గలదు. ఇంటియందు హరిజనసేవకుని నియమించుకొని యుండెను. అని గోపాలరత్నంగారు చెప్పిరి.

లేని దెట్లు కల్పింపబడును

జా. పా. కమిటిరిపోర్టులో డొమినియన్ స్టేటునుగూర్చి ముచ్చటయే లేనప్పుడు తమపక్షమువారు, డొమినియనుస్టేటను రాబోవుచున్నది అందుఘనకార్యములను జేసెదరని బొబ్బిలిరాజాగా రెట్లు బడాయికొట్టగలరని ఏ.ఆర్. వి. ఆచారిగారు ప్రశ్నించిరి.

అకాలశంఖారావము

చెంగల్వరాయన్ గారు రుక్మిణమ్మగారి అభ్యర్థిత్వమును బలపరచుచు ఇట్లు పలికిరి:—

జాతీయకరటములు మిన్నుముట్టుచుండ నింత అలస్యముగ రంగభూమికి జస్టిసువారేల వచ్చిరో విదితగనున్నది. వారి శంఖారావము అకాలమున చేయబడుచున్నది. రాజకీయవంచకులకు చెవియిచ్చునట్టి స్థితిలో భారతదేశ మిప్పుడు లేదు. మాతృదేశముకొరకై పెక్కుయిడుములను గడిచిన వారికి భారతిమాతతనఆలననిచ్చుచున్నది. జస్టిసు పక్షమువారు ఉద్యోగములకై వేటాడు పక్షమని తలియుచున్నది. కట్టకడపటినిదర్శనమునకై చాలదూరముకూడ పోనక్కరలేదు. శాసనసభా ఉపాధ్యక్షు పదవికి డా॥ నజేశ మొదలియార్ గారిని లేవదీసిన సంగతి యింకను మఱపునకు వచ్చియుండదు. ఏ. రామస్వామి మొదలియార్ గారు అసెంబ్లీ ఎన్నికలకు నిలిచినపుడు నజేశ మొదలియార్ గారు ఓట్లసంపాదనకై యొడికట్టియుండలేదు. ఇపుడు రంగరామానుజయంగారికి ఓట్లనివ్వవలెనని ప్రార్థించుచున్నాడు. ఇదంతయు జూడ ఆపాయింట్ మెంట్లు అటాచ్ మెంట్లును కలగజేయు సనియు, డిజపాయింట్ మెంట్లు డటాచ్ మెంట్లను కలగజేయుననియు, ఉద్యోగములు దక్కనివారికి చేర్చుననియు, ఆశాభంగములు దూరస్థులు గావించుననియు అపక్షపు మూలసూత్రములు బయలుపడుచున్నవి.

ముగింపునకు పోరుడు

తరువాత సభవారికి ఉపన్యసించుచు సి. రాజగోపాలాచారిగారిట్లు చెప్పిరి —

నాకు ముందుగ నుపన్యసించినవా రెల్లరును కాంగ్రెసు అభ్యర్థినియే జయమొందుదునని ఘంటాపథముగ వాకొనిరి. అట్లే జరుగుగాక యని "కథాస్థు" అనెదను. కాని అతిలాగరూకతతో మెలంగుడని మిమ్ము హెచ్చరించుటకు వచ్చుచున్నాడ. మెలకువతో నుండవలసిన సమయమిది. శత్రువు యిపుడు నిరాశ జెందియున్నాడు. నిలుతుమా లేక ప్రవాహ వేగమున కొట్టుకొని పోయెదమా యను సమస్య ప్రతిపక్షుల నెదుర్కొనుచున్నది. ఈ బై ఎలెక్షనులో తమపక్షము అభ్యర్థి అపజయము నొందినయెడల తమపక్షము ఊరు పేరు లేకపోవునని ప్రతిపక్షులిపుడు నుర్తించిరి. ఎవరైనను మానవసహజసుగుణములు పోవుమార్గమునకు ఎదురీదగలరా? అందుచేత వారిపుడు నిశ్వప్రయత్నములను జేయుదురు. వారి శక్తిసామర్థ్యములను, బలసిపుణసంపత్తులను యీఎన్నికసమయమున ప్రదర్శింతురు. వారికి లేని ఆయుధము లేమున్నవి? సాంఘిక జి. ఓ. అట్టివానిలో నొకటి. జయలక్ష్మి వరించినందున కాంగ్రెసువారు పొంగిపోయి ఒడలెరుంగక యున్నారని వా రనుచున్నారు. అపుడు కాదనేలే? కాంగ్రెసువారు ఎన్నికలలో విజయహారములను బడయుచున్నారు. కాని వారికార్యములందు వా రెంత విధేయులై యున్నారో చూడుడు.

జస్టిసువారితో కాంగ్రెసువా రేల పోరవలెనని యడుగబడెను. వాస్తవములో యీ పోరాటము ప్రభుత్వమునకును కాంగ్రెసునకును మాత్రము సంబంధించినది. జస్టిసుపక్షము ప్రభుత్వముతో చేరినందున దానిని తుడుచుటకై యీ పోరాటమును జస్టిసు పక్షముతో చేయవలసి వచ్చినది. రామస్వాము మొదల్యారుగారు తెలిపినట్లుగా కాంగ్రెసుకును జస్టిసు పక్షమునకును చాలా తేడా గలదు. సంస్థానాధిపతులను ఫెడరేషనులో చేరవద్దని హితవొసగినందుచేత కాంగ్రెసు ఫెడరేషనును నాశన మొనర్చెనని రామస్వామి మొదలియార్ గారు నుడివిరి.

బ్రిటిషు ఇండియాను, సంస్థానములను ఎల్లకాలము బ్రిటిషు ప్రభుత్వము తమక్రింద నుంచుకొనుటకు ప్రయత్నించుటచేత ఫెడరేషను పద్ధతి కాంగ్రెసు తెలుపుచున్నది.

ఈఎన్నికలో జస్టిసుపక్ష అభ్యర్థి ఓడిరియెడల శాసనసభ రద్దుచేయబడు నని నాకు గట్టి నమ్మకము గలదు.

రుక్మిణమ్మగారుకూడ కిడస ఉపన్యసించిరి.

చిత్తూరుజిల్లా బై-ఎలెక్షను

శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారి ఎన్నికల ప్రచారము

తిరుత్తని మార్చి 27:—

రాగల సోమవారము నెల 2 వతేదీన జరుగనుండు చిత్తూరుజిల్లా బైయెలక్షనులో కాంగ్రెసు అభ్యర్థులను శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారును, చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘకార్యదర్శులను శ్రీమాన్ నగరికె. వరదాచారిగారును ఎన్నికల ప్రచారమునకుగాను నిన్నటిదిన మీయూరికి వచ్చియుండిరి. ఈవిషయమై ప్రత్యేకముగా పిలువనంపబడిన నుబూరుయులాక రాజపద్మాపురం గ్రామవాసియగు శ్రీయుత పి. రాఘవులు నాయుడుగారి యాజమాన్యమున సాయంత్రము 4 గంటలకు ఈయూరిమందిలి స్లోరీధియేటరులో పురప్రజల బహిరంగసభ యొకటి తాలూకా కాంగ్రెస్ సంఘమువారి యాజమాన్యమున సమావేశమైనది. ఆసభలో శ్రీయుతులు రామలింగారెడ్డిగారును, వరదాచారిగారును కాంగ్రెసు లక్ష్యమును గూర్చియు, రాగల బైయెలక్షనులో కాంగ్రెసు అభ్యర్థికి ఓట్లనివ్వవలసిన అవసరమును గూర్చియు, జస్టిసుపక్ష ప్రవర్తనమును గూర్చియు, రామలింగారెడ్డిగారితో పోటీయొనర్చుచుండు అంజూరు చిన్నరామయ్య అభ్యర్థిత్వమును గూర్చియు సహేతుకముగ నుపన్యసించిరి. ఈసభ సాంతముగా ముగింపుగా బడినవెంటనే నాడు సాయంత్ర మారుగంటలకు శ్రీ రెడ్డిగారు తమపరివారముతో ఎన్నికల ప్రచారార్థము రామకృష్ణరాజుపేట, పెద్దనాగపూడి, వెడియంగాడు గ్రామాదులమీదుగా చిత్తూరు వెళ్లిరి. (స్వ. వి.)

ముస్లింలీగు వార్షిక సమావేశము

న్యూఢిల్లీ, మార్చి 26:—

అఖిలభారత ముస్లింలీగు 24 గత వార్షికసమావేశము ఎప్రియల్ 20, 21 తేదులందు లాహోరులో యం. ఎ. జిన్నాగారి అధ్యక్షతను జరుగును. (ఆ. ప్రె.)

అమెరికావారి వెండి నిధానము

థామస్‌గారి వెండిపట్టసవరణ

ఫైనాన్షియల్ న్యూస్‌పత్రిక యిట్లు వ్రాయుచున్నది

లండన్, మార్చి 27:—

అమెరికా ప్రభుత్వమువారిచే ఖరీదు చేయబడిన వెండికి బదులుగా వెండి సర్టిఫికెట్లు జారీ చేయబడినచో వెండికి గిరాకి కలుగ వచ్చునని, థామస్‌గారు సూచించినట్లు ఫైనాన్షియల్ న్యూస్ పత్రిక వ్రాయుచున్నది. థామస్‌గారి సవరణ ఆమోదింపబడినచో ప్రభుత్వమువారు యింకను వెండిని ఖరీదు చేయుటకు అవకాశ మేర్పడునని తలంపబడుచున్నది. ఇంత వరకు జరుగునని యిప్పుడే ఊహింప వీలులేదు. థామస్‌గారి సవరణ కాంగ్రెసు వారిచే ఆమోదింపబడుటయే సందేహాస్పదము. మరియు సవరణ ఆమోదింపబడినచో వెండి గిరాకి కలుగునను నమ్మకము అధ్యక్షునకు లేదు. ఒకవేళ థామస్‌గారి సవరణను రూజ్‌వెల్టుగారు ఆమోదింపవలసి వచ్చినయెడల, ఆయనగారు వెండి విశేషముగా ఖరీదుచేయబడకుండ తగుచర్య తీసికొనెదరని ఫైనాన్షియల్ న్యూస్‌పత్రిక వ్రాయుచున్నది. (యూ. ప్ర. తం.)

అమెరికా దేశపు ప్రత్తి నేత పరిశ్రమ

మిల్లులు పనిచేయు గంటల పరిమితి తగ్గింప బడుట

వాషింగ్టన్, మార్చి 27:—

అమెరికాలో ప్రత్తినేత పరిశ్రమ పరిస్థితులు అనుకూలముగా లేకపోవుటచేతనున్నా పట్టణములలోని మిల్లులచే పనిచేయు గంటల పరిమితి తగ్గింపబడునని దెలియుచున్నది. మామూలు కంటె వారమునకు నాల్గవ వంతు వరకు గంటల పరిమితి తగ్గింపబడును. మిల్లులో పని చేయువారు ఇప్పుడు వారమునకు 40 గంటలసేపు పని చేయుచున్నారు. వారు ఇకముందు వారమునకు 30 గంటల సేపు మాత్రమే పని చేయుదురనియు, వారమునకు 80 గంటల సేపు పని చేయుచున్న యంత్రములు 60 గంటల వరకే పని చేయుననియు దెలియుచున్నది. మిల్లుబలు కేవలము మూసి వేయబడుటకు బదులుగా నిట్టి యేర్పాట్లు గావింపబడిన పని జార్జిస్టోన్‌గారు నుడివిరి. (యూ. ప్ర. తం.)

సిలోన్‌లో మలేరియా జ్వరము ప్రబలముగా నుండుట

కామన్సుసభలో చర్చజరుగుట

లండన్, మార్చి 27:—

సింహళద్వీపమున మలేరియా జ్వరము ప్రబలముగా నుండుట చే దాని విషయమై కామన్సుసభలో చర్చ జరిగెను. సింహళద్వీపమున ప్రబలముగా నున్న మలేరియా జ్వరమును యెదుర్కొన గలుగుటకై ప్రభుత్వమువా రిట్టి చర్యను తీసికొనుచున్నారని ఈ నాడు కామన్సుసభలో సర్ ఆల్ఫ్రెడు టీబుగారు ప్రశ్నించిరి. మరియు ఆహార పదార్థములు కావలసినంత వరకు అచ్చట ఉత్పత్తి కానందున ప్రభుత్వమువారు తగిన చర్యను తీసికొనుచున్నారా యని కూడ ఆల్ఫ్రెడ్ టీబుగారు ప్రశ్నించిరి. వైద్యశాఖవారు మలేరియా జ్వరము వ్యాపింపకుండుటకై కృషి సలుపుచున్నారని గవర్నరు తెలియజేసెననియు, జనవరినుండి మలేరియా కొంతవరకు తగ్గినదనియే విన వచ్చుచున్నదని యు మిస్ లిఫ్ లిస్టర్ గారు ప్రత్యుత్తర మిచ్చిరి. మలేరియా జ్వరము విషయమై పరిశోధన గావించిన వైద్యుడొకడు ప్రత్యేకముగా నియమింపబడునని కూడ మిస్ లిఫ్ లిస్టర్ గారు దెలిపిరి. మరియు క్వైనాను వాడుటవలన ప్రజలకు ఇబ్బంది చేయబడుచున్నదని మిస్ లిఫ్ లిస్టరు గారు నుడివిరి సిలోన్‌లో ప్రభుత్వమువారిచే గావింపబడుచున్న యేర్పాట్లు ప్రశంసింపదగిన పనియే అచ్చటికి వచ్చిన సుప్రసిద్ధ వైద్యుడొకడు బ్రిటిషు వైద్య పత్రికలో వ్రాసియుండెనని మిస్ లిఫ్ లిస్టర్ గారు దెలిపిరి. (యూ. ప్ర. తం.)

చీనా వరదలు

10 వేలమందికిపైగా చనిపోయిరట

ప్యాంగ్‌పేంగ్, మార్చి 27:—

ఎల్లోనది పొంగి బరదలై పొరుటచే కొన్ని వారములనుండి 10 వేలమందికి పైగా చనిపోయిరట. వందలకొలది మైళ్లు భరదలు పారుచున్నవి. పట్టణములు గ్రామములు మునిగిపోవుచున్నవి. లెక్కింపవీలులేని ఆస్తి నాశనమగుచున్నది. చెంగియుషు పట్టణము భయంకరముగనున్నది. ఇసుక సంచులతో నగరమును గాపాడలన్నిటిని నిష్ప్రయోజనమైంది బలపరుచుచున్నారు. నీరు ప్రవహించకుండ ప్రయత్నించుచున్నారు. (యూటరు)

Printed and Published by K. Nageswara Rao, at Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, G.T. Madras:—Editor K. Nageswara Rao